శ్రీశివాయనమః

వల్లీపరిణయము.

(స్కాందపురాణాంతర్గతము)

శ్రీమదాంధ్రలింగపురాణాద్యనేకగ్రంథకర్తయు
తెనాలితాలూకా హైస్కూలునం దాంధ్రోపాధ్యాయుడునగు
విద్వాన్, ములుగు చంద్రమౌళిశాస్త్రిచే వ్రాయబడి

యాబలూరు ఆదినారాయణశర్మగారి
ద్రవ్యసహాయమున

తెనాలి, లలిత ముద్రాక్షరశాలయందు ముద్రింపించి
నందికేశ్వరగ్రంథమండలివారిచే ప్రకటింపబడినది.

1932

(కాపీరైట్)

(వెల 0-8-0

శ్రీ శివాయనమః

శ్రీవల్లీపరిణయము.

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతా ప్రార్థనాదికము.

ఉ॥ శ్రీయన నార్యనాఁ బ్రథితఁ • జెందిన శన్నియ పున్నియంపు ప
ట్టైయసమాన శక్తిని చ , రాచర లోకములేలు నాదినా
రాయణ శంకరాఖ్యల వి • రాజిలు బ్రహ్మము వేడ్క నాదినా
రాయణశర్మ కెల్లపురు • షార్థములన్ దయచేయుగావుతన్॥

సీ॥ ఏతల్లి శరజన్ము • మాతయౌ పెంపగించుఁ
బ్రథమాన నిజరూప • వైభవంబు
ఏ యింతి పరమేశు • నిల్లాలగుటఁ దెల్పు
చారుశిరోధృత • చంద్రరేఖ

మేశాల దనుజారి ♦ తోఁబుట్టువుగఁ దెల్పు
నిబిడేంద్రనీల న ♦ న్నిభశరీర
మే లేమ కరుణాల ♦ వాలయా వెలిఁగించు
రక్షితాశేష ని ♦ ర్జరచయంబు
అట్టి కాత్యాయనీదేవి ♦ యనుదినంబు
శ్రితజనావన చతురోద్ధై ♦ శ్రీలఁ జెలఁగు
నాదినారాయణాఖ్యాకు ♦ నాదరమునఁ
గాఁచుఁ గావుత సత్కృపా ♦ కలితయగుచు.

ఉ॥ న్యాయపథంబు వీడి యన ♦ యంబుఁ జరించెడి దుష్టసంతతిన్
బాయక సంహరించి బుధ ♦ వర్గముఁ బ్రోచుచు సత్వమూర్తియై
తోయజ సంభవాండము న ♦ దృష్ట మొనర్చెడి వెన్నుఁడాదినా
రాయణశర్మ కీవుత ని ♦ రంతర సౌఖ్యము లెల్లవేళలన్॥

ఉ॥ రాయజుఁగన్నతల్లి త్రిజ ♦ గంబులకున్ జనయిత్రి సర్వని
కాయనపాళిపేటి సర ♦ సీరుహవాసిని విష్ణుసౌఖ్య సం
ధాయిని భక్తకామ్య ఫల ♦ దాయిని సాగరకన్య యాదినా
రాయణశర్మ యింట నన ♦ యంబుఁ దొలంగక నిల్చుఁగావుతన్

చ॥ తన కులకాంత మోము హిమ ♦ ధామునిరీతిఁ దలంచి భీతిచేఁ
దన జనికిన్ నిదానమగు ♦ తామర మీలన మందునంచుఁ దా
వనితను మోములందిడి కృ ♦ పామతి లోకములేలు వేల్పు పె
ద్దనుభజియింతు నెవ్వఁడు వ ♦ దంపడి మత్కృతికన్యఁ బ్రోవఁగన్

చ॥ కరములమోడ్చెదన్ గనక ♦ గర్భునిరాణికిఁ జంచరీక బం
ధురమృదువేణికిన్ వికచ ♦ తోయజపాణికి సర్వదేవతా
వర మకుటాగ్రరత్న ఘృణి ♦ వార కరంబిత పాద పద్మ భా
సురయగు వాణికిన్ నిఖిల ♦ సూరిజనస్తవనీయ వాణికిన్॥

చ॥ అనఘు యశోవిశాలులగు ♦ నట్టి మహాకవు లెందఱో సనా
తనులు కృతుల్ బొనర్చి తమ ♦ ధర్మవు నిల్పిరి వారినెల్లరన్

ప్రథమాశ్వాసము.

వినుతి యొనర్ప శక్యమగు ♦ నే నను బోలిన యల్పబుద్ధిక
ట్లనుచు నుపేక్షసేయక మె♦యంజలిచేసి నమస్కరించెదన్ ॥

చ॥ కొకిబికి చిట్టిపద్యములఁ ♦ గొన్ని రచింపఁగనేర్చి పండిత
ప్రకరముఁ బూరికిన్ గొనక ♦ ప్రాజ్ఞులవోలె నటించుచున్ నిర
ర్థకబిరుదంబులన్ దమకుఁ ♦ దారవహించి చరించుచుందురా
కుకవులు వారిజోలి మన ♦ కున్ దగదంచును మిన్నకుండెదన్.

వ॥ అని ఇష్టదేవతా వందనంబును మహాకవి ప్రశంసయుఁ గుకవి
యనాదరణంబును గావించి యేదే నొక్క భవ్యప్రబంధంబు
నవ్యప్రకారంబున వ్రాయఁదలంచి యున్నెడ.

ఉ॥ ఏమొడఁబల్కఁ బొంకఁడొక ♦ యింతయు నేనియెఱుంగనట్టివాఁ
డాయతబుద్ధిశాలి సుగు ♦ ణాఢ్యుఁడు ధర్మపథానుగామి సు
శ్రీయుత యాబలూరి కుల ♦ శేఖరుఁడై యలరారు నాదినా
రాయణశర్మయొక్క సమ ♦ యంబున నెంతయుఁ గౌరవంబునన్

మ॥ ననునందీశ్వర పుత్రమధ్యముని నా ♦ నాసూరిలోకైకజీ
వనకృల్లింగపురాణకీర్తిత శివా ♦ ప్రాణేశపాదాబ్జ భ
క్తినిధిన్ భైరవమూర్తి సద్గురుకృపా ♦ దివ్యత్కలాఢ్యున్ బవి
త్రుని విద్వద్బిరుదాంచితున్ బిలిచి ♦ సంతోషంబు వింద్రైతగన్

సీ॥ ఏవంశమునఁబుట్టె ♦ నిద్ధయశోభిన
ర్మజ్ఞశేఖరుఁడు పా ♦ పయమనీషి
యేకులంబున జని ♦ యించె వియ్యనకవి
రసవత్ప్రబంధ ని ♦ ర్మాణ కుశలి
యేగోత్రమున నుద ♦ యించె సుబ్రహ్మణ్య
సూరీంద్రుఁ డధిగత ♦ శ్రుతిచయుండు
ఏకాలంబునఁగల్గె ♦ మూకీకృతాఖిల
ప్రత్యర్థినందనా ♦ రాధ్యగురుఁడు

ఆత్రేయకులమున జన్మించి ♦ యఖిలశాస్త్ర
ములు గడించిన భైరవ ♦ మూర్తి గురున
కగ్రశిష్యుండవై సంస్కృ ♦ తాంధ్రభాష
లందుఁ బ్రఖ్యాతిగాంచితి ♦ వయ్య నీవు.

తే॥ మొదటినుండియు విప్రకుల ♦ మున జనించి
నట్టివారు మహాకవు ♦ లగుటఁ జేసి
ములుగువారి యశోలత ♦ ముజ్జగముల
నిండి యలరారుచుండు న ♦ ఖండ మగుచు.

ఉ॥ వ్యాసకృతంబు సర్వభవ ♦ బంధ విమోచనమాద్య సత్కథా
భాసుర మార్గ సన్నుతము ♦ వర్ణ్యము లింగపురాణ రాజముల్
వ్రాసితి వాంధ్రభాష కవి ♦ రాజులలోన నొకండవై గుణా
వాసము నీకవిత్వము సె ♦ బాసనిపించునుగాదె చూడఁగన్.

తే॥ కీర్తినిఘటించు నర్థవి ♦ స్ఫూర్తిఁ జేయు
శుభముఁ గలిగించు వ్యవహార ♦ సూక్తిఁ దెలుపు
బరహృదయముల రంజించుఁ ♦ బడఁతివోలెఁ
గౌతుకమ్ముఁగూర్చు నెపుడు ♦ సత్కావ్యమరయ.

తే॥ సప్తసంతానములలోన ♦ శాశ్వతమయి
కీర్తిఁగలిగించునది యొక ♦ కృతియెకాన
తావకవిచిత్రకల్పనా ♦ ధామమగుచు
నలరు సత్కృతి రచియింపు ♦ మయ్యమాకు

వ॥ అని యహరహ సంభావనలఁ దనిపిన నేఁడనక వల్లెయని పురాణ రాజంబగు స్కాందంబునందలి శంకర సంహితాంతర్గతంబగు శివ రహస్య ఖండంబునఁ జెప్పంబడిన వల్లీపరిణయకథ చతుర్విధ పురుషార్థప్రదంబగుటఁ జేసి యమ్మహాచరిత్రంబు నాంధ్రీకరించి కృతిభర్తకు స్థిరంబగు యశోరత్నంబును స్వీయభాషామోహ కమూల్యంబగు నలంకారంబును సమర్పించి ధన్యుండగా నెంచి యేతత్కృతిపతి వంశావతారం బెట్టిదనిన.

చ॥ అనఘతపఃప్రభావమున । నబ్జభవాదులనైన లెక్కసే
యని మొనకాఁడు సంయమికులాగ్రణి న్యాయపదంబు గోత్రజీ
వనకరుఁ డాశ్రితప్రకర । పాలన దక్షుఁడు గౌతముండు నాఁ
దనరు తపస్వి యొప్పుసుకృ । తంబుల మన్కియనన్ బ్రసిద్ధుఁడై

క॥ ఆవాచంయమికులమునఁ
బావనుఁడు వసంత యోగి । వర్యుఁడు సాహి
ద్యావాచస్పతి యుదయం
బై విశ్వవ్యాప్తకీర్తి । యై నుతిఁగాంచెన్.

క॥ అతఁడు తపోధనుఁడైయ
ప్రతిమాన సమస్త శాస్త్ర ♦ పారగుఁడై సం
తత గౌరీశార్చావ్రత
రతుఁడై ద్విజముఖ్యుఁ డగుచు ♦ రాణించెధరన్.

తే॥ ఆశ్రమ చతుష్టయమున స । న్యాసమొకఁడె
ముఖ్యమని తురీయాశ్రమం । బును వహించి
యతఁడు లోకగురుండయి । యఖిలయోగ
ముల కునికియైతనర్చె బు ♦ ధులు నుతింప

శా॥ ఆవంశంబున కెల్ల ముఖ్యుఁడయి వే ♦ దాంతార్థ సంవేదియై
శ్రీవాణీకరుణారసాత్త సుకలా ♦ శ్రేయోఽభిరాముండునై
గౌరీవాధీశ కుమారికాధిపతిప ♦ దాబ్జీవ సేవాపరుం
డై వెల్గొందెను నాగభూషణుఁడు వి ♦ ఖ్యాతిన్ విడంబించుచున్.

సీ॥ గౌతమ గోత్రవి ♦ ఖ్యాతుఁ డానాగభూ
షణపండితునకుని ♦ స్తంద్రకీర్తి
ధనులగు నల్వురు ♦ తనయులు గల్గిరి
చంద్రశేఖర పూత ♦ సంజ్ఞికుండు
సూదినారాయణా ♦ ఖ్యాక బుధుండును
సంకప్ప యనుపేర ♦ నలరు ఘనుఁడు

వేంకటరామాఖ్య ♦ విశ్రుతచరితుండు
నం దాదినారాయ ♦ ణాభిధానుఁ
డధిగతశ్రుతుఁడగుచు శి ♦ ష్యప్రశిష్య
సంచయముగల్గి సకలశా ♦ స్త్రప్రవీణుఁ
డై విమలకీర్తినిధియయ్యె నతని పేరు
వినిన కలుషహరంబని ♦ విజ్ఞులందురు.

క॥ పతిదేవత శేషమయును
నతిలోక గుణాఢ్యయగు మ ♦ హాలక్ష్మమయున్
సతులుగ నాతఁడు నిరతము
పితృకులమలరించె వేద ♦ వేత్తలు వొగడన్.

తే॥ పితృపితామహులట్టుల ♦ విప్రవరుఁడు
వైశ్వదేవాది సత్క్రియల్ ♦ వఱలఁజేసి
పితృకులమునకు దేవతా ♦ ప్రతతికెల్ల
సంతసముఁ గూర్చె నిర్మల ♦ స్వాంతుఁడగుచు.

సీ॥ అతఁడు మహాలక్ష్మ ♦ మాంబికయందు ష
డ్దర్శనములువోలెఁ ♦ దనరు సుతుల
నార్వురనాది శే ♦ షాచలాఖ్యాకు శ్రీ
రామపండితు సుబ్బ ♦ రాయసుకవి
ననఘు లక్ష్మీకాంతుఁ ♦ డను ధీరు రామచం
ద్రాఖ్యాకు నిఖిలభ ♦ వార్తిహరుని
రమ్యచరిత్రు నా ♦ రాయణమూర్తి యన్
బ్రథితుధర్మాచార ♦ రతు సమస్త
శాస్త్రనిధిని లక్ష్మ్మ నర ♦ సమయనంగ
వెలయు వారలఁగని నిజ ♦ పితృఋణంబుఁ
దీర్చుకొనియె సాధ్వీలోక ♦ తిలకమైన
తనయ లక్ష్మ్మనరసమ ధ ♦ ర్మనిధియగుచు.

తే॥ అమ్మరాజుకులాబ్ధి శ•శాంకుఁడైన
వేంకటప్పాఖ్యునకుఁ దాను • వెలఁదియగుచు
నలరె పతిదేవతామణి•యై యజస్ర
భర్తృసేవా నిరతలందుఁ • బ్రథమయగుచు.

వ॥ అందు లక్ష్మీకాంత బుధునకు సీతారామయ యను నాతఁడుద యించె. మఱియు,

క॥ వారలలోనఁ గనిష్ఠుఁడు
నారాయణమూర్తి భూమి • నాయకకృత స
ద్గౌరవ పాత్రుండు గుణా
ధారుండై వెలసె నన్న•దమ్ములలోనన్.

ఉ॥ న్యాయపథంబువీడక స•నాతన ధర్మమురోయకార్తులన్
బాయక ద్రోహచింతనము • భావమునందిడ కెట్టివారికే
నేయపకారమున్ సలుప•కెంతయు యోగ్యచరిత్రుఁడౌచు నా
రాయణమూర్తి నిర్మల య•శోంబుధియై యలరారె ధారుణిన్.

క॥ అతఁడధ్యయన పరుండున్
శ్రుతిహిత ధర్మానుగామి • సుశ్లోకుం డం.
చితకీర్తిశాలియై య
ప్రతిహత తేజుఁడయి గోత్ర • వర్ధనుఁడయ్యెన్.

క॥ తనకుఁ జిలుమూరు సతతము
మనికిగ వసియించి విప్ర • మండనుఁడగుచున్
ఘనుఁడాతఁడు శ్రితలోకా
వనుఁడై ప్రథఁ గాంచిమించె • బాంధవతతిలోన్

చ॥ హరికులసంభవుండగుచు • నప్పయనానుతిగాంచి సద్యశ
స్స్ఫురణవహించి మించుబుధ • పుంగవుకూతును కృష్ణవేణినాఁ
బరగు సతీలలామ చెయిఁ • బట్టి కరంబలరారె సౌఖ్యసా
గరమున నోలలాడుచు న • ఖండ మహావిభవుం డంతఁడొగిన్.

ఉ॥ ఇమ్మహి యాబలుఁగికుల ♦ మెల్లను ధన్యముగాఁగ ధర్మమా
ర్గమ్మున సంచరించుచు ని ♦ గర్వవతీమణియై సమస్తతీ
ర్థమ్ములఁ బుణ్యక్షేత్రములఁ ♦ దద్దయు మెట్టుచు నుండుఁ గృష్ణవే
ణమ్మ సతీమతల్లియయి ♦ యార్యజనస్తుతి పాత్రమైతగన్.

తే॥ అమల కృష్ణాస్రవంతీ స ♦ మాగమమున
సంతసిలెడు రత్నాకరు ♦ చందమునను
కృష్ణవేణి మహాసాధ్వి ♦ కేలుఁ బట్టి
ముదముఁ గాంచె నారాయణ ♦ మూర్తి మదిని,

చ॥ తనశివభక్తితత్పరతఁ ♦ దద్దయు నెల్లరెఱుంగు నట్టులన్
మ్మనుకొని యాఘనుండు చిలు ♦ మూరుపురంబున రామలింగదే
వునకొక యాలయంబును క ♦ వుల్ వినుతింపఁగ నేర్పరించె నెం
డు నతనితోడ సాటియగు ♦ ధూర్జటిభక్తులు లేరు లేరనన్.

తే॥ ఏకపత్నీవ్రతుండయి ♦ యెసఁగు నాతఁ
డబ్జయోని ముఖచతుష్ట ♦ యంబుఁ బోలె
నలరు పుత్రుల నల్వుర ♦ నాత్మజలను
ముగురఁ గనె మూఁడుశక్తులఁ ♦ బోలువారి.

వ॥ వారును గ్రమంబుగ వేంకటసుబ్బారావు ఆదినారాయణశర్మ
వేంకటరామయ్య యుప్పారావన నలరిరి. మాణిక్యము సౌభా
గ్యమ పార్వతమ్మ నాఁ గూఁతులొప్పిరందు నప్పారావును సౌభాగ్య
మయును బాల్యంబునన యైహిక సంబంధంబు వీడి పరలోకంబున
కేగిరి. తక్కిన వారిలో మాణిక్యము గాదిరాజు లక్ష్మీనారా
యణ గారికిని పార్వతమ్మ యోగిరాల నారాయణమూర్తి గారి
కిని బత్నులైరి. తక్కిన మువ్వురు పుత్రులలో

ఉ॥ వేంకటసుబ్బారావు శ్రిత ♦ విద్వదభీష్టకరుండు నీతివి
ద్యాంకుఁడు దైవభక్తిపరుఁ ♦ డంచితకీర్తిగుణప్రపూర్ణుఁడున్
బొంకు నెఱుంగఁడింతయును ♦ పూతచరిత్రుఁడు ధీవిశాలుఁడా
తంక వివర్జితుండగుచు ♦ ధారుణిఁ జెన్నలరారు నెంతయున్.

తే॥ అతఁడు రాజమ్మ యనియెడు సతివరించి
యధిక సౌఖ్యాబ్ధి వీచిక లందుఁ దేలి
యతిథివర్గంబు సంతృప్తి నందునటుల
సంచరించుచు నుండు య ♦ శంబుఁ గోరి.

తే॥ మధ్యమ ద్రవ్యమునఁ గోర్కె । మందముగను
నుత్తమ ద్రవ్య మార్జించి ♦ యుచితరీతి
సాటివారలలోఁ । గడు మేటి యగుచు
సుబ్బరావు చరించును । శ్లోకుఁ డగుచు.

వ॥ మఱియు నాతండు

క॥ పితృదేవత లెల్లరు స
ద్గతిఁ గాంచెను వల్లతండు । కనియెనుసత్సం
తతి రాజమయందున నొక
సుత నిరుపుర సుతుల వంశ ♦ శోభనకరులన్.

వ॥ వారును గ్రమంబున బాలాత్రిపురసుందరియు నారాయణమూర్తియు సీతారామమూర్తియు నాఁబడిరి అందుత్రిపురసుందరిని గుండిమెడ సీతారామయ్య యను నాతని కిడి కన్యాదానంబుఁ గావించె నింక వేంకటరామయ్య.

క॥ ఆతఁడు గూర్మి దలిర్పన్
సీతారామమ్మ యనెడు ♦ చెలిఁ బరిణయమై
ఖ్యాతి వహించెను గులమునఁ
బ్రీతిన్ గూర్చుచును ♦ చిన్నపెద్దల కెల్లన్.

క॥ పరసతుల మాతృభావముఁ
బరగించును గురువులందు । భక్తిప్రాసంగన్
నిరతము వేంకటరామయ
స్థిరచిత్తుండై చెలంగు ♦ సిరుల కునికియై.

క॥ మాతృపదార్చారతుఁడై
భ్రాతల యనుమతిఁ ♦ జరించు ♦ బండితు లనినన్

చేతమునఁ భక్తిఁ జూపున్
బూతచరిత్రుం డగుచుఁ • బుధజన హితుఁడై.

వ॥ అతనికి రాజరాజేశ్వరియు గామేశ్వరియు నా నిరువురు కూతులు జని యించిరి. మఱియు

సీ॥ మగని పౌరుషమును • సగము జేయఁ దలంప
దార్క్యానా సమ్మతి • నందుఁ గాని
చపలమై యందందు • సంచరించి యెఱుంగ
డిందిరసా సతిఁ • జెందుగాని
పలువురి నోళ్ళలోఁ • బడి కృశింపదు సుంత
పలుకు వెలఁది నాఁగ • నలరుఁ గాని
బహుమార్గములఁ ద్రొక్కి • భ్రాంతిఁ జెందదు సుర
గంగ నాఁ బూతయై • క్రాలుఁ గాని
స్వాంతమున భర్తృసేవయే • నలుపుఁ గాని
కలనయిదఁ బతి కెదురయి • పలికి యెఱుఁగ
దంగనాలోక సమ్మాన్య • యైన గాది
రాజు మాణిక్యమాంబ ని • రంతరంబు.

వ॥ ఆసాధ్వి గాదిరాజు లక్ష్మీనారాయణగారికిల్లాలై పురుషోత్తమశర్మ సీతారామయ్య హేమసుందరరావు పూర్ణచంద్రరావు నాఁబడు పుత్రులను సీతారామమ్మ యను కూతురును గని మున్నంగి సీతారామయ్య యను నాతనికిఁ గూతు నొసఁగె మఱియు ఓగిరాల నారాయణమూర్తిగారి భార్య పార్వతమ్మ.

క॥ తనధర్మవు విడనాడక
యనఘులను తృణంబు సేయ • కాశ్రితులందున్.
గనికరము బూని శ్రీమ్మారు
వనమున బాపార్వతమ్మ • యకుటిలబుద్ధిన్.

వ॥ ఆమెకు శ్రీ వేంకటనరసింహారావును రామచంద్రరావునను నిరువురు సుతు లుదయించిరి.

బి]

తే॥ అతఁడు రాజమ్మ యనియెడు సతివరించి
యధిక సౌఖ్యాబ్ధి వీచిక లందుఁ దేలి
యతిథివర్గంబు సంతృప్తి నందునటుల
సంచరించుచు నుండు య ◆ శంబుఁ గోరి.

తే॥ మధ్యమ ద్రవ్యమునఁ గోర్కె ❙ మందముగను
నుత్తమ ద్రవ్య మార్జించి ◆ యుచితరీతి
సాటివారలలోఁ ❙ గడు మేటి యగుచు
సుబ్బరావు చరించును ❙ శ్లోకుఁ డగుచు.

వ॥ మఱియు నాతఁడు

క॥ పితృదేవత లెల్లరు స
ద్గతిఁ గాంచెడు నట్లతండు ❙ కనియెను సత్సం
తతి రాజమయందున నొక
సుత నిరువుర సుతుల వంశ ◆ శోభనకరులన్.

వ॥ వారను గ్రమంబున బాలాత్రిపురసుందరియు నారాయణమూ
ర్తియు సీతారామమూర్తియు నాఁబడిరి అందు త్రిపురసుందరిని
గుండిమెడ సీతారామయ్య యను నాతని కిడి కన్యాదానంబుఁ
గావించె నింక వేంకటరామయ్య.

క॥ ఆతఁడు గూర్మి దలిర్పన్
సీతారామమ్మ యనెడు ◆ చెలిఁ బరిణయమై
ఖ్యాతి వహించెను గులమునఁ
బ్రీతిన్ గూర్చుచును ◆ చిన్న పెద్దల నెల్లన్.

క॥ పరసతుల మాతృభావముఁ
బరగించును గురువులందు ❙ భక్తిప్రసంగన్
నిరతము వేంకటరామయ
స్థిరచిత్తుండై చెలంగు ◆ సిరుల నెనికి యై.

క॥ మాతృపదార్చారతుఁడై
భ్రాతల యనుమతిఁ ◆ జరించు ◆ బండితు లనినన్

చేతమునఁ భక్తిఁ జూపుఁ
బూతచరిత్రుం డగుచును । బుధజన హితుఁడై.

వ॥ అతనికి రాజరాజేశ్వరియు కామేశ్వరియు నా నిరువురు కూతులుద యించిరి. మఱియును

సీ॥ మగని పౌరుషమును । సగము జేయఁ దలంప
దార్ఢ్యనా సన్నుతి । నందుఁ గాని
చపలనై యందందు । సంచరించి మెఱుంగ
డిందిరనా నుతిఁ । జెందుగాని
పలువురి నోళ్ళలోఁ । బడి కృశింపదు సుంత
పలుకు వెలఁది నాఁగ । నలరుఁ గాని
బహుమార్గములఁ ద్రొక్కి । భ్రాంతిఁ జెందదు సుర
గంగనాఁ బూతనై । క్రాలుఁ గాని
స్వాంతమున భర్తృసేవయే । సలుపుఁ గాని
కల నయిదఁ బతి కెదురయి । పలికి యెఱుఁగ
దంగనాలోక సమ్మాన్య । యైన గాది
రాజు మాణిక్యమాంబ ని । రంతరంబు.

వ॥ ఆ సాధ్వి గాదిరాజు లక్ష్మీనారాయణగారికిల్లాలై పురుషోత్తమశర్మ సీతారామయ్య హేమసుందరరావు పూర్ణచంద్రరావు నాఁబడు పుత్రులను సీతారామమ్మ యను కూతురును గని మున్నంగి సీతారామయ్య యనువాతనికిఁ గూతు నొసఁగె మఱియు ఓగిరాలనారాయణమూర్తిగారిభార్య పార్వతమ్మ.

క॥ తనధర్మమ్మును విడనాడక
యనఘులను తృణంబు సేయ । కాశ్రితులందున్.
గనికరము బూని క్రమ్మరు
ననయం బా పార్వతమ్మ । యకుటిలబుద్ధిన్.

వ॥ ఆమెకు శ్రీ వేంకటనరసింహారావును రామచంద్రరావును నిరువురు సుతు లుదయించిరి.

తే॥ సంతతము భ్రాతృసేవా ని • శాంతుఁడగుచు
వలరు వేంకటరామయ • యనుదినంబు
సాధుసంగంబె తనకు య • శంబుఁగూర్ప
వినయ ధౌరేయుఁడై యాంగ్ల • విద్య నేర్చె.

సీ॥ తనప్రవర్తనము బాం • ధవలోకమునకె కా
కెల్లవారికి ముదం • బె యొనర్పఁ
దన నిర్మలాఖ్యా వి • ద్వత్సంతతికె కాక
నాస్తికులకును మం • త్రమయి వెలయఁ
దనయీవి యర్థిసం • తానంబునకె కాక
ధనవంతులకును ము • దంబుఁగూర్పఁ
దన పల్కు పల్కుల • ననుజీవులే కాక
యధికారులును శిర • సావహింప

నాడితప్పని నిత్య స • త్యవ్రతుండు
పరుల కుపకారమే సల్పు • పండితుండు
ఆదినారాయణాఖ్యార్యుఁ • డనఘచరితుఁ
డెసఁగు గౌతమ గోత్రమ • హీనముగను.

క॥ శ్రీవిద్యోపాసకుఁడై
దేవీనవరాత్రవిపుల • దీక్షాన్వితుఁడై
పావకసమతేజుండై
శ్రీ వెలయ నతండు వినుతిఁ • జెందెఁ గులమునన్.

క॥ తనవారు వీరు పెరవా
రను భేదము లేక యెల్ల • యందును సముఁడై
యనయము నిష్కల్మషబు
ద్ధిని ద్రిమ్మరు నతఁడు భూమి • దేవప్రియుఁడై.

సీ॥ సుంతేని పెరవారి • సొమ్ము గోరఁ దలంపఁ
డేరీతిగ గడించె • నింత ధనముఁ

గలనైనఁ దన పొగ • డ్తల విని సైపలేఁ
డేమాడ్కి వ్రాయించె • నిట్టి కృతులఁ
బల్లెత్తి యన్యులఁ • బలుక నేరనివాఁడు
ప్రతివాదితతి నెల్ల • భంగపరచె
క్షణమైన విశ్రాంతిఁ • గనియెఱుంగనియాతఁ
డెవ్విధిఁగాంచెనొ • హీన సుఖము
సంతతాతిథిలోకపూ • జాపరుండు
యాబలూరి కులాబ్ధిశీ • తాంశుఁడైన
యాదినారాయణాఖ్యుఁ • డనుచు బుధులు
వినుతి సేయఁగ వలరెన • విప్రవరుఁడు.

తే॥ తనకు గుండిమెడకులీనుఁ • డనఘుఁడైన
రామకోటయపుత్రి శా • రదశశాంక
వదనయగు శారదాంబనా • వనరుహాక్షి
యతివగా నాదినారాయ • ణాఖ్యుఁ డలరు.

తే॥ సకల సుగుణాలవాలయా • శారదాంబఁ
గలిసి వివిధ సుఖంబులఁ • గాంచె నతఁడు
అమృతవల్లీకరగ్రహ • ణము నొనర్చి
సంతసించెడి శరజన్ము • చందమునను.

క॥ ఆజంపతీరచిత స
త్పూజాఫలమో యనంగఁ • బుత్రీరూప
భ్రాజదమలేందుకళయన
గా జననంబయ్యె ముక్తి • కాంతతనయమై.

క॥ గౌరీపదపద్మసమ
ర్చారతయగు శారదాంబ • స్వర్గపురంధ్రీ
వారమునకుఁ బతిసేవా
చారముఁ దెలుపననరిగె • స్వర్లోకంబున్.

క॥ అనుకూలసతిఁ బెడబా
సిన చింతయుఁ బితృఋణంబు ◆ సెల్లుటయెట్లో
యనువంతయుఁ హేతువులుగ
ననఘుఁడతఁడు కొంతకాల ◆ మరిగినపిదపన్.

వ॥ మున్నంగి చినసుబ్బరాజునా నొప్పు సంపన్నగృహస్థు కూతు
వ్రజమయను సతిఁ బరిణయంబయ్యె.

క॥ తన కేకారణమున నై
నను విసుగు జనించెనేని ◆ నళినదళాక్షీ
జనమణియగు వ్రజమమె
ల్లన లాలనజేసి యది తో ◆ లంగించు వెసన్.

చ॥ గురువులయందు భక్తియును ◆ గోవిదులందును గౌరవంబు నా
దరము శ్రితప్రకాండమున ◆ దాసులపైఁ గరుణార్ద్రదృష్టియున్
బరపుచు వ్రజమాంబపతి ◆ భక్తికిఁ బెట్టని కోటయై నిరం
తరము చెలంగు బంధుజన ◆ తాకృత గౌరవపాత్రమైయిలన్.

తే॥ ఎంత సిరిగల్గినను మది ◆ సుంతయేని
గర్వపడ కడగి మడగి ◆ కలిసి మెలసి
బంధువులలోనఁ దగునను ◆ ప్రథితఁగాంచి
వ్రజమ కపటపర్వత ◆ వ్రజమగుచు.

సీ॥ పతిమాట కింతయు ◆ బదులాడియెఱుఁగదు
తలవాంచి సమ్మతిఁ ◆ దెలుపుఁగాని
యాకొన్నవారిపై ◆ నాగ్రహించియెఱుంగ
దహోణాన్నమిడి వారి ◆ ననుచుఁగాని
తప్పుచేసినఁగాని ◆ దండించియెఱుఁగదు
మంచిత్రోవన వారి ◆ నుంచుఁగాని
పొరుగిండ్లఁబెత్తనం ◆ బు లొనర్చి యెఱుఁగదు
తనయోగ్యకృత్యముల్ ◆ దాల్చుఁగాని

గురుజనంబునకుఁ గిన్కఁ • గూర్పి యెటుఁగ
దాశ్రయించి వారల కృప • నందుఁగాని
చారుశీలసంతత సదా • చారలోల
వరగుణకదంబ యా • వజ్రమాంబ.

క॥ పతి శుశ్రూషారతయై
యతిథుల నాదరముసేయు • నంచితభక్తిన్
క్షితిధరకన్యాపూజా
వ్రతముం బూనరించు బంధు • వర్గము వొగడన్.

ఉ॥ శ్రీయన వైభవాఢ్యయయి • చెన్నలరారెడు వజ్రమాంబయం
దాయతకీర్తిశాలి సుగు • ణాన్వితుఁడై ప్రథగన్నయాదినా
రాయణశర్మ గాంచెఁ దన • యా ద్వితయంబును శారదాంబనా
హేయ పదార్థహీనఁ బర • మేశ్వరినాఁబడువారి వేడ్కతోన్.

తే॥ గుండిమెడ వేంకటేశ్వరా • ఖ్యునకు ముక్తి
కాంత నిడి పెండ్లిచేసె నా • ఘనుఁడు మఱియు
వరలు మున్నంగి వేంకటే • శ్వరున కిడియె
శారదాంబను విఖ్యక్త • సరణివెలయ.

తే॥ జనని పరమదైవ • మను ప్రత్యయంబున
నధికభక్తితోడ • నహరహంబు
మాతృసేవఁ జేయు • మన్నించు నాదినా
రాయణాఖ్యుఁడా శ్రీ • తాళి నెపుడు.

తే॥ పావనక్షేత్రరాజము • వారణాసి
మున్నుగాఁగలవాని నె • న్నెన్నొ కనియెఁ
బితృపితామహాదులకు స • ద్గతులు గలుగ
గయనుబిండ దాన మొనర్చెఁ • గరముభక్తి.

క॥ గంగాది నిఖిలతీర్థము
లంగ్రుంకె నతండు నిర్మ • లస్వాంతుఁడు వే

డక్కం గోదానములను స
ల్పెం గాశీపురమునందు ♦ విజ్ఞులు మెచ్చన్.

క॥ ప్రతి శుక్రవారములనం
చితభక్తిన్ దేవిపూజ ♦ సేయుచు నిల్లా
లతిభక్తిం గొలువ నాతం
డతిథియె దైవంబటంచు ♦ నాత్మం దలంచున్.

షష్ఠ్యంతములు.

క॥ ఏవంవిధసుగుణఖనికి
భావభవారాతి పాద ♦ పంకేరుహసే
వా విర్భవదఖిలైశ్వ
ర్యావళికిన్ వినుతవజ్ర ♦ మాంబా పతికిన్.

క॥ నారాయణమూర్తికృత
స్ఫారతపః పుత్రరూప ♦ పరిపాలునకున్
సూరిజనగేయునకు గం
భీరస్వాంతునకు నయవి ♦ వేకాంబుధికిన్.

క॥ నిరతశివారాధన త
త్పరునకు మలయనగ తుహిన ♦ ధాత్రీధరమ
ధ్యరసాపరివృతకీర్తి
శ్వరునకు గౌతమసగోత్ర ♦ సంభూతునకున్.

క॥ విద్వత్కవీంద్ర మిత్రున
కద్వైతమతానుయాయి ♦ కతిథిసమర్చా
సద్వర్తనునకు శ్రీవి
ద్యాద్విగుణిత వైభవునకు ♦ ననఘాత్మునకున్.

క॥ శ్రుతిహితధర్మాచరణ
వ్రతునకు స్మార్తక్రియాని ♦ రతునకుం బిత్రుస
ద్గతికారకునకు మామక
కృతిపతికి జగత్ప్రతీత ♦ కీర్తిశునకున్.

వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన వల్లీపరిణ

యంబను ప్రబంధంబునకుఁ గథాప్రారంభమెట్టిదనిన.

ఉ॥ శాంతము మౌనిపుంగవ ని • శాంతము పావనయజ్ఞవాటికా
కాంతము బ్రహ్మచారికుల • కల్పితరాజదనేకవల్లికా
క్రాంతము శీతవాతచయ • కంపితపుష్పపరాగసంచయా
క్రాంతము నైమిశాఖ్యవన • రాజము లోచన కాంతమౌనిలన్.

సీ॥ అలసిన లేడిపి • ల్లలకు దర్భాంకురం
బుల నోసంగెడి మౌని • పుత్రికలును,
ఆకొనివచ్చిన • యావేశికులకు నా
తిథ్యమొసఁగు పతి • దేవతలును,
శ్రోత్రవిద్యార్థులఁ • గూర్చి తొల్లిఁటి పాఠ
ముల సంతఁజెప్పెడి • మునికులంబు
అలరుఁ దీవెలకుఁ బా • దులుసేసి మెల్లన
నీరు వోసెడి శిష్య • నికరములును,
నిత్యనైమిత్తిక క్రియా • నిరతదీక్షి
తారచితబహుయజన సం • భారములును
గలిగి సకలసుకృతముల • నెలవునగుచు
నలరు సంతతమా నైమి • శాఖ్యవనము.

సీ॥ ఒకచోటఁ బిపాసుసిం • హాకదంబములకుఁగ
రముల నీరిడెడి వా • రణచయంబు
ఒకవంకఁ ద్రోకలె • త్తికొని వాహ్యాళిగఁ
బసుల వెంబడి బోవు • వ్యాఘ్రములును
ఒకమూల మార్జాల • నికరంబు మూతి మీ
సలఁబట్టి లాగు చుం • చులకోలంబు
ఒకపజ్జ ముంగిస • లకుఁ బ్రియావహారముల్
పంచియిచ్చెడి త్రాచు • పాముగమియు
నొకయెడను శుకపోతంబు • లకు రసాల
ఫలములందిచ్చు శ్యేనాంగ • నలును గలిగి

మునిజనతపోర్హదేశమై ♦ యనఘమగుచు
నమ్మహాటవి పావనం ♦ బై రహించు.

అనఘులు మానులందఱర ♦ హం బొనరించెడి నగ్నిహోత్రధూ
మనికర మాకసంబును గ్ర ♦ మంబునఁ గప్పి శశాంకసూర్యులన్
గనఁబడకుండఁ జేయఁగ న ♦ కాలమె మేఘములెట్లు గల్గెనం
చనుకొనుచుందు రవ్వనము ♦ నందలి ముగ్ధమునీంద్ర కామినుల్.

తే॥ సుకృతముల కాస్పదంబయి ♦ చూడఁగఁదగు
నవ్వనంబున మునులెల్ల ♦ స్వార్జితమగు
తపము నాఱవభాగంబు ♦ ధరణిపులకుఁ
బంచియిత్తురు తమ్ముఁగా ♦ పాడుదురని.

మఱియు నమ్మునిచంద్రులు.

క॥ పరిపక్వరసాలఫల
స్ఫురణఁదనివిఁగూర్పనట్టి ♦ పురవైరిమనో
హరచరితము లెన్నేనియుఁ
గరము వినియువినెడుకోర్కె ♦ గడలుకొనంగన్.

తే॥ అఖిల శాస్త్రపురాణేతి ♦ హాసములకు
నిలుచుతావు, శ్రుతీరిత ♦ నిఖిల ధర్మ
చయము వ్యాసప్రదేశంబు ♦ సరసవచన
నిపుణు రామహర్షణిని ధ్యా ♦ నించుటయును,

చదివినవాఁడు వింతలకు ♦ సర్వము మెల్లనఁ బూసఁగ్రుచ్చిన
ట్లదనదగాక చెప్పఁగల ♦ యట్టిసమర్థుఁడు వ్యాససత్కృపా
స్పదము పురాణసంచయము ♦ పట్టుశమాదిగుణాన్వితుండు వీ
తదురితుఁడిద్ధతేజుఁడు కృ ♦ తజ్ఞుఁడు సూతుఁడువచ్చె వచ్చినన్.

క॥ కనుఁగొని తద్దర్శన సం
జనితవినయసంభ్రమము లె ♦ సంగఁగనహా

సనమిడికుశలప్రశ్నం
బొనరించిన మెచ్చి సూతుఁ డుద్యన్ముఖుఁడై.

ఉ॥ వారలఁ గాంచి పల్కుముని వర్యులు మీకు శుభంబె
చేరువనాశ్రమంబులకుఁ జెందునె సౌఖ్యము లిప్పుడ
దారులువచ్చి స్వీయమగు ధర్మవ్రతక్రియ సంచరింత
క్రూరులు రక్కసుల్ యజన కోటికి విఘ్నమొనర్ప

ఉ॥ శాంతులు మీరు మీయెడల శర్వునకుం గృపగల్గు
శాంతము నేకొఱంతయును రాదయినన్ హితలోక
స్వాంతము మిమ్ముఁ గూర్చిన విచారమొసల్పుచునుండ
మింతగఁ బ్రశ్నసేయుడు సహింపుఁడు నావచియించు

తే॥ వ్యాసమునివర్యుఁ డఖిలవేదార్థవేత్త
విశ్వనాథుని దర్శింప వెడలెఁ గాశి
కమ్మహాత్మునివెనువెంట నరుగుకతన
నింతతడవయ్యె మీకడ కేగుదెంచ.

ఉ॥ అంగజవైరి సత్కథల కాలయమైయలరారు దానిమ
త్కింగయిసేయ నేరిచిన దిట్టనఘౌఘవినాశకంబు
లింగపురాణముం విసుగులేకయె వింటిరి మీరు ద
యం గృతకృత్యమయ్యెను గదా వటరాజును మీ

తే॥ మీరు వచియించు సత్కథ లెల్లవినుటఁ
జేసి పూతమై సుకృతంబుఁ జెందుకతన
నేమొ శివశివాయనుచును మృదులరీతిఁ
బలుకుచున్నది కనుఁడదె చిలుకయచట.

క॥ పావన మీయాశ్రమము శు
భావాసము త్రిణయనుని కథావళియరయన్
శ్రావకులు మీరు ప్రాజ్ఞుల
రివిధి వేరొకటఁ గలుగు నే నాకెపుడున్.

ఉ॥ కాంచితి మాన్యులన్ గనక గర్భసమానుల ముక్తికా
సంచిత పూర్వపుణ్యఫల సంచయరూపుల యోగివ

ప్రాంచదనూనతేజులను ♦ భావము మీయెడ నిల్పి[illegible] లో
కించుకయేని నిల్పుదు సు ♦ డీ తలపంగఁ బరస్థలంబులన్.
ఉ॥ క్షేత్రములందుఁగాశియె వి ♦ శిష్టగుణంబగునట్టి కాశికా
క్షేత్రముమెట్టియున్ మనసు ♦ చింతనె చెందు ముముక్షుసత్కథా
పాత్రములైన మిమ్ముఁ బెడ ♦ బాయుటఁ జేసి యకారణంబ యీ
మైత్రి చెలంగె మీయెడ న ♦ మానసతర్క్యములీశకృత్యముల్.
తే॥ అనుదరహాసితాస్యులై ♦ యాశ్రమీయు
లోక్కరముఖాంబుజంబు మ ♦ ఱొకరు గనుచు
మనసులో నేదియో యను ♦ కొనుచు నతనిఁ
గాంచి వచియించి రిట్టులఁ ♦ గౌతుకమున.
ఉ॥ నిక్కవమే వచించితివి ♦ నీయెడ మాకును నీకు మాయెడన్
జిక్కిన కూర్మియే యిటులఁ ♦ జెప్పఁగఁ జేసెనునయ్య సంతతం
బొక్కెడ నిల్వఁబోలునె ప ♦ రోపకృతిం బొనరించువారికిన్
మక్కువయెల్లయు దను స ♦ మానమెయౌఁగద త్వాదృశాళికిన్.
తే॥ అమృతకణము లట్లు ♦ యాప్యాయనకరంబు
లైన తావకోక్తు ♦ లహరహంబు
కారణాంతరమునఁ ♦ గలుగు మనస్తాప
మును హరించి మోద ♦ మును ఘటించు.
చ॥ ఘనుఁడు పరాశరాత్మజుఁ డ ♦ ఖండ తపోనిధి లోకరక్షకై
యనఘములౌ పురాణనిచ ♦ యంబులనెల్లను సంగ్రహించి చె
ప్పినయవి తేటతెల్లముగఁ ♦ బ్రీతిమెయిన్ వినిపించినావు నీ
కెనయగు నాప్తవర్యుఁ డొకఁ ♦ డెందు లభించును మౌనిపుంగవా.
చ॥ కలుషవినాశకంబయిన ♦ స్కాందపురాణముఁ బ్రీతిఁ జెప్పుచో
సలలితబుద్ధి నొక్కెడఁ బ్ర ♦ సంగవశంబునఁ గార్తికేయుఁ డు
జ్జ్వలతను రూపకాంతిగుణ ♦ సంపదమించి వెలుంగువల్లియన్
జెలిని బరిగ్రహించెనని ♦ చెప్పితి వా కథ యెట్లో చెప్పుమా ?
క॥ అవతంసంబులు శ్రుతులకుఁ
గవిలోకమనోహరములు ♦ కామ్యప్రదముల్

భవబంధవిమోచనములు
శివగుణగణభావనములు ♦ శ్రేయస్కరముల్.

క॥ నాయకుఁడు దేవసేనా
నాయకుఁడట వ్యాధకాంత ♦ నాయికయటస్వ
శ్రేయసముఁ గూర్చుఁజరితం
బేయెడ లభియింపనేర్చు ♦ నేమనకిటులన్.

వ॥ నిరంతర పరమేశ్వర ధ్యానాసక్తచిత్తులగు భవాదృశులకు సంసారార్ణవమగ్న మాదృశ పామరకోటి నుద్ధరించుట స్వభావజంబగుటయు, బ్రాజ్ఞలోకసందర్శనావసరంబునన కాక వేరొండుతఱి జిజ్ఞాసుజనేప్సితసిద్ధి గలుగకుంటయుఁ గారణంబులుగఁ బూర్వోత్తరప్రశ్నావకాశంబు గలిగెననవుఁడు సూతుండు నిమీలితలోచనుండై యించుకసేపు హృదయంబు జలింపనీయక.

క॥ కలుషహారంబులు శ్రేయో
నిలయంబులు ముక్తికామి ♦ నీమందిర ని
ర్మల సోపానంబులు గురు
లలిత పదంబుల మదిఁద ♦ లంతున్ భక్తిన్.

తే॥ ఎవని సంకల్పమాత్రాన ♦ నీజగంబు
లెల్ల జనియించు నెవ్వాఁడ ♦ హీనశక్తి
వృద్ధిఁగూర్చు లయంబుఁగా ♦ వించునతని
కంబికానాథునకు వంద ♦ నం బొనర్తు.

తే॥ తనశ్రితావన నిరతి యెం ♦ తయు వెలుంగు
శూరపద్మాదిదానవ ♦ శూరవితతిఁ
దనకు వాహనములఁ జేసి ♦ కొనినవాఁడు
దేవసేనాధిపతిని మ ♦ దిన్ దలంతు.

క॥ సౌందర్యామృతవల్లుల
నిందునిభాననలఁ దనకు ♦ నిల్లాండ్రుగఁ జే
ర్మిందగఁ బరిగ్రహించిన
స్కందుఁడు సంతతము దిక్కు ♦ గావుత మాకున్.

వ॥ అని తత్తద్దేవతాధ్యానంబుఁ గావించి మహామునులఁ గాంచి మెల్లన నిట్లనియె.

చ॥ వరసుమనోభిరామమయి ♦ స్వర్ణమునాఁ జెలువొంది సద్గుణ
స్ఫురణఁ జెలంగుటన్ రజత ♦ భూధరముం బలెఁ బేరుసెంది శ్రీ
గురుచరణాంకితంబయి వి ♦ కుంఠమునన్ ప్రథఁగాంచి మించియు
ర్వరఁ బరిపూర్ణసంజ్ఞిక పు ♦ రంబు కరం బలరారు స్తుత్యమై.

తే॥ ఆపురం బిందిరాదేవి ♦ కాపురంబు
కాపురముగాదు ముక్తి స ♦ తీపురంబు
భూపురంధ్రికి రత్నాల ♦ నూపురంబు
ఖాపురే దానికెనయగు ♦ నేపురంబు.

సీ॥ తమ ధర్మమును వీడ ♦ క మతాంతరుల దూర
కన్నిటను సమర్థు ♦ లైన ద్విజులు
చంపఁదగినయట్టి ♦ శత్రువునైనను
శరణు వేడిన బ్రోచు ♦ క్షత్రియులును
హెచ్చులాభముఁ గోర ♦ కెట్టివారలకైన
సరితూచి యొసఁగు వై ♦ శ్యకులజులును
తఱిఁగాంచి పనుల నా ♦ దరమున నుపయోగ
సరణినుంచెడి వ్యవ ♦ సాయికులును
ప్రాడ్వివాకులుగాక య ♦ ప్రాజ్ఞజనులఁ
గూడి తిరుగక గుణములఁ ♦ గొఱఁత సేయ
కడగి మడిగి ప్రవర్తించు ♦ నట్టి వటువు
లప్పురంబున వసియింతు ♦ రనుదినంబు.

క॥ ధనలోభంబును జెందక
కనికరమున శిష్యవితతిఁ ♦ గన్నసుతులఁ బో
లెను గాంచి విద్యఁ గఱపెడు
ననఘు లుపాధ్యాయు లుందు ♦ రన్నగరమునన్.

చ॥ అలసులు లేరు దబ్బరల ♦ నాడెడువారు వసింపరందుఁ జం
చలమతిఁ గాలయాపనము ♦ సల్పెడువారలు కానరాదు నె

చ్చెలులందు ద్రోహచింతనము • సేయఁదలంపరు గేస్తురై
రలు కయ్యసంగి నెద్దియొ యొ • కప్పుకనంబడ దప్పురంబున
తే॥ వీరు చుట్టలు పెరవారు • వారటంచుఁ
దలఁపకింతయుఁ బక్షపా • తంబు విడిచి
యెల్లయందును నొకరీతి • నే చరించు
పూతచరితు లప్పురరాజ • మున వసింత్రు.
క॥ తమవారి కెట్టియుపకా
రము గల్గినఁగాని సైచి • రాజసభల స
త్యము నె ప్రియంబునఁ జెప్పుదు
రమలినచరితులగు సాత్వు • లన్నగరమునన్.
చ॥ కలహము రూపుమాపుటయె • కార్యముగాఁ దలపోసి ధః
బలికి శ్రమంబు నాక ప్రతి • వాదికి వాదికి నైకమత్యమున్
గలుగఁగఁ జేసి వారొసఁగు • కానయినన్ బదివేలటంచు
దలఁతురు న్యాయవాదులు ము • దంబున నప్పురమందు నిచ
తే॥ ఆత్మజుండైన శాత్రవుఁ • డైనఁగాని
ధర్మమార్గంబుఁ దప్పిన • తడవు సేయ
కొక్కరీతిని శిక్షింతు • రుచితగతిని
రాజు లప్పురిఁ గీర్తివి • భ్రాజులగుచు.
చ॥ కలనయినన్ స్వధర్మమును గాదని యన్యపథంబుఁ ద్రొక్క
రలఘులు భూమినాథు లెపు • డైనఁ బ్రమాదవశంబుఁ జేసి
చలమతులైరయేని తమ • స్వామికిఁ దత్వము బోధసేసి ని
ర్మలమగు త్రోవఁ జూపుదు • రమాత్యులు నీతికళావిశారదు
క॥ పతిసేవానింతలగుచు
నతిథుల నాదరముతోడ • నర్చింతురు సం
తత మార్యాచరణార్హ
ప్రవర్తలై చరియింతు రప్పు • రంబునఁ గాంతల్.
తే॥ మఱచియేసలాతి • తెఱవలఁ గాంచరు
కాంచి రేని భక్తి • కలితులగుచు

మాతృభావమూని • మన్ననసేయుదు
రప్పురమున యువకు • లైనవారు.

చ॥ కడకొని కప్పుతాల్మిలిచి • కట్టిన మేడలమీఁద నాఁడురా
పడఁతులు చెంతనున్న హిమ • భానుని దర్పణమంచుఁ జేతులం
దిడుకొనఁబోవ మచ్చవడె • నింతియకా కమలారిదైన యా
య్యెడ పతియందు జింక మెటుఁలుండు పొసంగునె యిట్టి కల్పనల్.

చ॥ జలరుహలోచనా వదన • చారు శశాంక కరద్రవచ్ఛితో
పలమణిసౌధనిగళిత • వార్ఝరముత్తమ దేవతాంగనా
వళికి ముదంబుఁ గూరుపఁగ • స్వర్ణదినాఁబడెఁగాక యట్టిని
ర్మల జలపూర మెవ్విధి సు • రప్రకరంబునకుఁ లభించునో:

చ॥ అమరధునీతరంగముల • నాడితదంబు కణంబులూని వే
గమ మలయాద్రిశృంగమునఁ • గా లిడిపుష్పసుగంధభూతిభా
రముఁగొని మెల్లమెల్లఁగఁ బురంబునఁ ద్రిమ్మరుచుండు వాతపో
తములు నిజాశుగత్వమును దద్దయు వీడుచు సంజవేళలన్.

క॥ ఆపురము నేలు సకలా
శా పూర్ణయశోవిశాలుఁ • డరివీరజయ
వ్యాపారరతుఁ డకుంఠిత
చాపుఁడు ధనురాస్యుఁడను ని • పాదవరుఁ డొగిన్.

చ॥ చదువనివారిపైగినియు • సత్యముఁ జెప్పనివారిరోయు సం
పదకలదంచు నుబ్బు కుల • పాంసులన్ క్షమియింపఁ డింత యా
పదఁగొనియున్ స్వధర్మములఁ • బాయని పెద్దల నాదరించు వ్యా
ధదయితుఁ డాత్మకౌశలముఁ • దజ్ఞులు మెచ్చఁగ నెల్లవేళలన్.

చ॥ కలుషపథంబుఁ ద్రొక్కఁ డరి • గాపులు వచ్చిరయేని వాడిచూ
పులఁ బరగింపుఁ డాశ్రితులఁ • బ్రోచుటమానఁడు క్రూరకర్ముల్
సలుపఁడు లాతివారియెడ • లన్ గుణమున్న గ్రహింపకుండఁ డా
లలితయశోబ్ధి వ్యాధపతి • లాలన సేయఁగలండు పౌరులన్.

ఉ॥ మొనసిన వైరివీరుల న • మూలముగాఁగ వధించు [illegible]
దను శరణన్నవారి దయఁ • దాల్చి బహూకృతి సేసిపంపు నెం

దు నవజయం బెఱుంగఁడు కౌతూహలమున్ బ్రకటించు నెల్లరన్
గనికరమూని కాచుఁ బు । కంటకుఁ డా ధనురాస్యుఁ డెంతయున్

చ॥ అనుచరులన్ సుహృన్నిచయ । మట్టులఁ బ్రీతిఁ గనుంగొనున్ సుహృ
జ్జనమును బంధుసంచయము । చాడ్పునఁ గాంచుఁ గృతాధిపత్యముం
బొనరిచి బంధుసంతతికి । మోదముఁ గూర్చు నిషాదవర్యుఁ డా
తని కుశలత్వమున్ గని య । థాయథలై పరవంగ శాత్రవుల్.

చ॥ కదలఁగ లేదు భూధరము । కచ్ఛపమప్పాల మున్గి తేల దా
పదఁ గొని పంకమగ్నమయి ♦ పారదు కోలము వక్రగామియై
యదరుచుఁ బర్వు లెత్తు భుజ ♦ గాధిపుఁ డంచు దలంచి యేము భూ
మిదవతిఁ దన్నె కొల్వ నన ♦ మానుఁ డతండు రహించు నుర్వరన్.

సీ॥ స్వర్ణదీజలముల ♦ స్నానంబుఁ గావించి
మంచిగంధంబును ♦ మైనలంది
యైరావతంబును ♦ నారోహణ మొనర్చి
నాకవీథులను వా ♦ హ్యాళి వెడలి
చింతామణీభద్ర ♦ సింహాసనం బెక్కి
యప్సరోగీతంబు ♦ లాలకించి
తరుణేందు దత్తసు ♦ ధాపాన మొనరించి
శారదాసతితోడ ♦ సరసమాడి
రజతభూధరమున విహా ♦ రంబు సేసి
చక్రవాళాద్రి కావల ♦ సంచరించి
జగములం దెల్లఁ దానె కాం ♦ చంగఁ బడుచు
వ్యాధకాంతుని సత్కీర్తి ♦ వరలు సతము.

చ॥ అనయము వ్యాధమౌళి నిశి ♦ తాసినికృత్త రిపుప్రకాండముల్
తనువులవీడి వాయుగతిఁ ♦ దారదె వచ్చుచునున్నవారటం
చనిమిషకాంత లెల్లరెదు ♦ రై సబహూకృతి రత్నహారముల్
పనివడి వారికంఠముల ♦ వైవఁగ నిల్చెద రాకసంబునన్.

చ॥ ప్రతినరపాలమస్తక వి ♦ రాజదనేకమణీ మయూఖరం
జిత చరణాబ్జుఁడా నృపతి ♦ శేఖరుఁ డాదరమూని యర్థిసం

తతి కిడువేళ దానజల • ధారలు చేరుటఁజేసి యాసరి
త్పతిజలధిత్వముం గనియె • ధారుణినంచు వచింతు రీ కోవిదుల్.

చ॥ చురుకుఁదనంబు కామినుల • చూపులయందును గర్కశత్వముల్
దెలివల గబ్బిగుబ్బలన • ధీరత నింతులలోచనంబులన్
గొఱఁతవహించియుంట లత • కూనల మధ్యములందలాతిచోఁ
గఱవగునట్టులాశబర • కాంతుఁడు ధారుణి నేలు నిచ్చలున్.

తే॥ ఐదు పది సేయునట్టి యా • హావభటులును,
నలసులై చరియించు వి • ద్యార్థిజనులు
గీర్తిని గడింపఁగోరని • గృహపతులును
గలుగ నట్టులఁ బాలించు • నిల నతండు.

సీ॥ ఒకనాఁడు రాజనీ • తికుశలులైన ప్ర
ధానులతోడ మం • త్రణముసేయు
నొకవేళ సత్కవి • ప్రకరంబు లర్పించు
కావ్యకన్యకల వే • డ్కన్ గ్రహించు
నొకతఱి సామంతు • లకు దర్శనమిడి వా
రల కష్టనిష్ఠురం • బుల నెఱుంగు
నొకపరి మార్గణ • నికరంబునకు వాంఛి
తంబుదీరంగ దా • నం బొనర్చు
నొక్కపుడు బంధువులఁగూడి • యుచితరీతి
మంతనమొనర్చు సకల సా • మంత మకుట
కోటిఘటితమణి ప్రభాం • కూరపటల
రంజిత పదాబ్జుఁడగుచు నా • రాజమౌళి.

చ॥ మదగజముల్ తురంగములు • మానికముల్ రథముల్ పదాతిసం
పదయును గొంచుఁ దత్తదధి • పప్రకరంబనుపంగ నిచ్చలున్
బదపడి దర్శనార్థులయి • వ్యాధనృపాలుని మందిరాంగణం
బు దరిని వేచియుండ్రు హిత • ముఖ్యులు భానుఁడు గ్రుంకునంతకున్.

చ॥ సతతవియోగఖిన్నలగు • సారసనేత్రలఁగూడి శేషుఁడం
చితరతులన్ జెలంగె గిరి • శృంగము లూర్ధ్వతలంబుఁ బ్రాకె నీ

ప్సితఫలసిద్ధినొందెఁగరి । బృందము వ్యాధవిభుండు బాహులన్
క్షితితలముఁ వహించి నృప । శేఖరుఁడై యలరారుచుండుటన్.

తే॥ అతఁడు చిన్నతనంబున । నందు జనుప్ర
కొనునపుడు నాస్తియను శబ్ద । మును పఠించి
యెఱుఁగఁడో యేమొకాదని । యెన్నడేని
నాస్తియని పల్కఁడే యించు । కైనఁగాని.

చ॥ పలుకఁడు విప్రలాపములు । ప్రల్లదముల్ విని సైపఁడెవ్వరిన్
సలుపఁడులాతివారల క । సహ్యముఁగూర్చెడికట్టి కర్జముల్
గలఁగఁడు మిన్నుపైఁబడినఁ । గాని ద్విషత్తులనైన నేరముల్
సలుపక శిక్ష శేయఁడు ప్ర । శస్తయశస్కుఁడతండొకింతయున్.

సీ॥ అరుణోదయంబున । కన్నముందుగ లేచుఁ
బరమేశ్వరధ్యాన । పరతఁ జేసి
నామీఁదనుచిత జ । లావగాహమొనర్చి
భూతిరేఖలుగాఁగఁ । బూయుమేన
నంతసహస్ర రు । ద్రాక్షమాలికలూని
సద్భక్తిదేవతా । ర్చాగృహమున
వేదోక్తరీతినే । కాదశ రుద్రపూ
ర్వముగ లింగాభిషే । కమునొనర్చు
మఱియు శివపూజ శేయు న । మంత్రకముగ
క్రమముగ నవగ్రహారాధ । నమునొనర్చు
విప్రసంతర్పణముఁ జేసి । విహితబంధు
సహితుఁడై యారగించు న । చ్యలునతండు.

ఉ॥ ఇంచుకసేదదీర్చుకొని । యెవ్వరికేదిహితంబొ దానిఁ గా
వించు నృపాసనస్థుఁడయి । వేగులనెల్లర మెల్లమెల్లరా
వించి యరాతిభూపతుల । వృత్తములన్ వినియుహారీతిఁ గా
వించు నతండజస్రము వి । వేక ధురీణుఁడు కీర్తికాముఁడై.

మ॥ బలగర్వంబునఁగన్నుగానకయు దే । బ్రాహ్మణారాధ నం
బులఁగావింపక పాపభీతివిడి దు । ర్మోహాంధులై యన్య కాం

తలఁగామించెడి నాస్తికాదులకు స ♦ ద్జ్ఞానంబుఁ జేకూర్చి ని
ర్మలభక్తిన్ గలిగించు శాంతశర వి ♦ భ్రాజత్కరాంభోజుఁడై.

చ॥ కరములఁ బూజసేయఁదగుఁ గన్నుల నీశ్వరుఁ గాంచగాఁదగున్
జరణములన్ శశాంకధరు ♦ సన్నిధి మెట్టఁదగున్ మృదూక్తులన్
బురహరు నామమంత్రములఁ ♦ బూన్కి వచింపఁదగున్ దదన్యమా
చరణిఁ జరించినన్ శబర ♦ కాంతుఁడు సైపఁదలంపఁ డెవ్వరిన్.

తే॥ సర్వసముఁ డయ్యు ♦ శబరేశ్వరుఁడు శ్రిత
ప్రకరమందుఁ బక్ష ♦ పాతమూను
శాంతలెందఱున్నఁ ♦ గాని శైలకుమారి
కర్ధదేహమిడఁడె ♦ హరుఁడు తొల్లి.

క॥ ధనలుబ్ధుఁడుగాఁడు యశో
ధనలుబ్ధుఁడెయగును గాని ♦ తజ్ఞుల గోష్ఠిన్.
మనుగడకన్నను శివపూ
జనమె యధికమంచుఁ బల్కు ♦ శబరేంద్రుఁడొగిన్.

తే॥ అనుసరించు బుధుల ♦ వినుతించు కవులను
గనికరించు మునుల ♦ గారవించు
మోహరించు రిపుల ♦ మోహించు మగువల
నోహటించు భటుల ♦ ద్రోహమెంచు.

ఉ॥ ఆతనిపూర్వులెల్లరు మ ♦ హాశివభక్తులతండు శైవసం
ఘాతము పట్టుగొమ్మ శితి ♦ కంఠపదాబ్జసమర్చనారతుం
డై తనవారినందఱుఁ బు ♦ రారికి భక్తులఁ గానొనర్చినాఁ
డాతతకీర్తిశాలి శబ ♦ రాధిపుఁ డాస్తికలోకముఖ్యుఁడై.

తే॥ ప్రాణలింగార్చనాపరా ♦ యణుఁడతండు
తనకు శరజన్ముఁడిలువేల్పు ♦ గను సమస్త
వాంఛితంబులఁ గూర్చ న ♦ వ్యాజభక్తి
శక్తిధరుని భజించును ♦ సంతతంబు.

మ॥ తనకున్ ధర్మవుఁగూర్చి యొక్కపుడు సిద్ధాంతంబు గావించువ
ట్లనిజార్థంబుస్ఫురింపదేని క్షణకాలంబావిభుండ ద్రిజా

తనయుఁ ధ్యానముసేయుఁదక్షిణమఖ ♦ క్త్రాతయాస్కందుఁడా
తనికిన్ దత్వముఁదోపఁజేయు శ్రితవాత్సల్యంబు విందైతగన్

తే॥ అతని ధర్మపత్ని ♦ యఖిల సుగుణగణా
భరణ దీనలోక ♦ శరణమనఘ
చరితనిరత శైల ♦ జా సమర్చావ్రత
బంధునికరవినుత ♦ పాపరహిత.

తే॥ కలిమిగలదాననసుచును ♦ గర్వపడదు
పట్టమహిషిననుచు నోరుఁ ♦ గొట్టబోదు
ప్రాయముగలదటంచు దు ♦ ష్పథము జనదు
శ్రితజనావనధుర్యయా ♦ సతనిభార్య.

ఉ॥ చేయదు భర్తకున్ దెలియఁ ♦ జేయక యెంతటికార్యమైన స్వ
శ్రేయముఁగోరియే నొరులఁ ♦ జెట్టలఁ బాల్పడనీయదింత కా
త్యాయని పూజలేక కల ♦ నైన భుజింపఁగ నిచ్చగింపదా
తోయలి సాధుశీలయయి ♦ తోరపుభక్తినికాంతుఁగొల్చుచున్-

తే॥ కార్యములయందు మంత్రియై ♦ కరణములను
దాసియై యన్నమిడు వేళఁ ♦ దల్లియగుచు
ముదముఁగలిగించుచో వార ♦ ముఖ్యవోలె
ధవుని చిత్తంబు రంజించుఁ ♦ దరుణి సతము.

క॥ తలవాకిట నిలువక చం
చలమతియై తిరుఁగబోక ♦ సఖునర్థంబున్
వెలితివడనీయక త్రిమూ
ర్తుల గృహిణులువోలె శబరు ♦ తొయ్యలి యలరున్.

చ॥ పతికృపకాస్పదంబగుచుఁ ♦ బ్రాజ్ఞులకున్ దలయొగ్గిమ్రొక్కు దు
ర్మతులను రోషసంకలిత ♦ మానసయై దరిఁజేర నీదు సం
తత మతిథిప్రకాండము నుదారమతిన్ గిరుణించు నాపతి
వ్రతశబరేశ పూర్వకృతబంధుర పుణ్యచయంబునానిలన్.

తే॥ పూర్వజన్మార్జితంబైన ♦ పుణ్యమున నె
తనకు సర్వసమర్థుఁడౌ ♦ ధవునిపాద

సేవలభియించెనని సంత • సించుమదిని
సకల బుధలోక వినుతయౌ • శబరవనిత

సీ॥ ఏకారణంబున • నేనిధవుఁడు మన
        స్తాప మొందినవాని • దాపుఁజేరి
వీణె వాయించియో • వేణువునూదియో
        గానంబొనర్చియో • కావ్యనాట
కాదులఁ బఠియించి • యోదశాభేదముల్
        తెలిపియో తేసియ • లొలుకు చిన్ని
పలుకులవేడియో • పలువిధములఁదన
        నేర్పుకొలందిని • నేతమదికి
స్థైర్యమునుగూర్చు మానవ • ధర్మమునకు
        హానికూడదనుచు విన • యమునవాఁడుఁ
బూర్వరాజన్యవృత్తాంత • ముల వచించు
        నంగనాలోక సమ్మాన్య • వ్యాధకన్య

తే॥ అఖిల సుగుణసహిత • యైన వనితఁగూడి
        శబరనాయకుండు • చారుకీర్తి
        కలితుఁడగుచుఁ బ్రజలఁ • గన్నబిడ్డలఁబోలెఁ
        గాచుచుండుఁ గరము • కనికరమున:

వ॥ మఱియు వాథనురాస్యుండు పురందరుండుంబోలె సహస్రాక్షుండును చతురాస్యునివలెలోకగురుండును నారాయణుండువలె శ్రీపతియు భూతేశుండునా సర్వజ్ఞుండును, దివాకరుఁడట్లలోక బాంధవుండును శశాంకునివలెఁగువలయాహ్లాదకరుండును నై సర్వదేవతా మయత్వంబు ప్రకటించుచు నుపశమిత జగదుపప్లవుండును రక్షితసాధులోకుండును, శిక్షితశత్రుమండలుండును దిగంతవ్యాప్త కీర్తిచయుండునై ధర్మంబు మీఱక కర్మంబుమానక గుణంబులవీడక ధనుర్విద్యా విశారదుండునై బృహస్పతిం బోని నీతి శాస్త్రపారంగతులును సుమనోహితులునగు మంత్రిపుంగవులు సేవింప మహావైభవంబునఁ గాలంబుగడపుచు నొక్కనాఁడు

శశాంకుండు పరిపూర్ణకళాకలాపంబున మింటవెలుంగుతఱి నవ రోఢజనదర్శనోత్సాహంబు ప్రోత్సహింప నుచితవేషంబున నంతిపురంబున కరిగి యుపవరకాంగణంబుఁ ప్రవేశించి యంతర్భాగంబున దృష్టినిగుడించి.

చ॥ అకట యిదేమికారణమొ • యబ్జముఖీమణి త్యక్తభూషణ
ప్రకరసజీర్ణవస్త్రయయి • వాడినచంపకవల్లియుం బలెన్
వికలతనొంది ధైర్యమున్ వి • వేకముఁ గోల్పడియున్నదేలయో
యిఁకముదముం ఘటింపఁదెఱఁ • వెయ్యదియో చదునాకుసుంతయున్

క॥ తనకుం గూర్చు వయస్యన్
గనుగొని దయనీయమైన • కమ్మనిపలుకుల్
వినిపింపఁబోవుచున్నది
వనితయిదెద్దియొ యెఱుంగ • వలదే నాకున్.

తే॥ అనుచు ద్వారదేశ • మందొక్కచో భయ
కంపితాంగుఁడగుచు • ఘనుఁడు నిల్చి
తన వెలది విచార • ము నెఱుంగు నాసము
మ్మరముగాఁగనుండె • మైత్రి దనర.

వ॥ అప్పుడా ధనురాస్య నిలాలుల్లంబునఁ బెల్లగిల్లు విచారంబున నెచ్చెలి కిట్లనియె.

చ॥ వినమె పురాణసంతతులఁ • వేదములం దనపత్యులైనవా
రనయము దుర్గతిం బడుదు • రంచును సంపద లెన్నియుండియున్
దనయులు లేకయున్న వని • తా యిల సర్వముశూన్యమై మనం
బునకు నదృశ్యశోకమయి • ముంచునుగాదె విపత్పయోనిధిన్,

మ॥ తినఁగట్టంగను లేక యెల్లయెడలన్ • దీనత్వముం జెందు నా
తనకిచ్చున్ వలదన్నఁగాని బహుసం • తానంబిలన్ గానవ
చ్చిన సన్న్యాసులఁబుటలన్ గొలుచు ల • క్ష్మీపుత్రునిన్ బుత్రద
ర్శన భాగ్యంబును జెందనీఁడు విధియా • స్రష్టృత్వ మేలాటిదో.

చ॥ చిలుక కనేకవర్షములు • జీవితమీయక మాలకాకిమూ
కలఁ జిరజీవులన్ సలిపెఁ గాన బెరుంగు ముసిండి చెట్లకున్

ఫలము లొసంగియుం జెలుకుఁ బ్రమాదులముక్కలుగాఁ గఁజేసి నా
జలరుహసంభవుం డతని ♦ సల్పిన కృత్యము నేమనం దగున్

ఉ॥ ఆతఁడు సృష్టికర్తయన ♦ యొంబతనిం భజియించు వారికిన్
జేతము సంతసించుగతిఁ ♦ జేయఁగలండు మహానుభావుఁడన్
ఖ్యాతివహించినాఁడతని ♦ కన్న జగద్గురుఁ డేడి యట్టివాఁ
డే తనభక్తసంచయము ♦ నివ్విధి వంచనచేయు టొప్పునే.

తే॥ ఎట్టి క్రూరకర్ముఁ ♦ డేని తనకుఁగల
భంగి నాశ్రితుల కొ ♦ సంగుననఁగ
సర్వజగము భర్త ♦ జలజాసనుఁడు సేవ
కులను బ్రోవకున్నఁ ♦ గలదె దిక్కు.

చ॥ అవసరమైనయప్పుడు ♦ సహాయముఁ జేయఁగరాని యట్టిబాం
ధవులును బ్రొక్కి యంత దయఁ దాల్చి వరం బిడలేనిదైవమా
హావమునఁ బారకుండిన హయంబును గ్రక్కున వీడు టహాహా
నవనిన టంచుఁ దజ్ఞజను ♦ లాడెడు వాక్యము విస్మరింతునే.

చ॥ వ్రతములు సల్పితిన్ విభుని ♦ వర్గముఁ గొల్చితి భక్తియుక్తి సం
తతము శిలాదసూతికిఁ బ్ర ♦ దక్షిణముల్ బొనరించితిన్ జగ
ద్ధితమును గూర్చు యోగివరు ♦ లిచ్చిన మూలిక లెల్ల మేనఁ దా
ల్చితి నకటా యొకండును ఫలింపక వ్యర్థమె యయ్యె నాయెడన్

తే॥ సిరిగడింపలేని ♦ పురుషుని జన్మంబు
కడుపు పండకున్నఁ ♦ గాంత బ్రతుకు
లాతి మెప్పువడని ♦ యాతని విద్యయు
వ్యర్థమే యగును గ ♦ దా ధరిత్రి.

చ॥ జిలిబిలిపల్కుఁ దేనియలు ♦ చిందఁ బదంబుల గజ్జెలందియల్
ఘలుఘలుమంచు మ్రోవఁగ వి ♦ లాసగతిన్ జనుదెంచి చిన్నిచే
తుల మెడ పైచి చిర్నగవు ♦ తో గిలిగింతలు వెట్టు పుత్త్రుఁ గ
న్నులఁ గను భాగ్య మెప్పుడగు ♦ నో విధి యెవ్విధిఁ జేయఁబూనునో.

క॥ అడుగులు తడఁబడ నేలన్
బడుచును లేచుచును చిన్ని ♦ పరుగున నాకై

యడరుచు నేస్చుచుఁ బిలిచెడి
కొడుకుఁ బడయు పుణ్యమింకఁ • గూడునో లేదో.

ఉ॥ పాపముఁ జేసిపుట్టితిని । ప్రాక్తనజన్మమునందుఁ దత్ఫలం
బీపదిగిన్ ఫలించె నిపు । డెవ్వరి వేడిన నేమిచేసినన్
దాపమె కల్గుఁగాని సుత । దర్శన మింక లభింప నేర్చునే
పాపము తీరునే సుతుల • భాగ్యము నాయెడలన్ ఫలించునే.

తే॥ అనుదినంబన పత్యసం । జనితదుఃఖ
వననిధి నిమగ్నుఁడైనట్టి । వ్యాధపతికి
సంతసం బెవ్విధమున । గల్గింతుఁ నహహా
యుండియును లేనిదాననై । యుంటి జగతి.

తే॥ అనుచు బరిపరివిధముల । ననులతాంగి
పలుకులాలించి వ్యాధభూ • పాలకుండు
స్వాంతము చలింప నాప్రదే । శము ననిలక
సతులకడకేఁగుటయును వా • రతిముదమున.

వ॥ ప్రత్యుద్గానాభినందనములఁ గావించుటయు, నహాసనోపవిష్టుండై శబరకాంతుండు దేవేరి కిట్లనియె.

మ॥ తరుణీ చింతలనేల నీకు భగవ • త్సంకల్పితంబై చరా
చరలోకంబు జనించునం దెవరికే • చందంబుగల్గించు నా
పరమేశుం డటులౌను దానికయి యు । ప్రాజ్ఞానలన్ నెమ్మదిన్
స్థిరతన్ గోల్పడ లాభమేమి? తనువుల్ • జీర్ణంబు గాకుండునే.

మ॥ జనకుం డెవ్వఁడు పుత్రుఁ డెవ్వఁడిల నీ • సంబంధ మేరీతిగా
జనియించెన్ మతి యెంతకాలమిటులన్ • సంసారమన్ సాగరం
బున మగ్నుండయి యెల్లకృత్యముల సల్పున్ దెల్విలేకింతయున్
మనుజుండంచుఁ దలంపకూడదె యనుస్వార్గంబె కాంక్షింతురే.

తే॥ ఈశ్వరేచ్ఛలేక • యేకార్యమేనియు
నుంతయైన జరుగ । దింతమాత్ర
మెఱుఁగలేక దుఃఖ • మేల పామరులట్లు
సర్వమునకుఁ గర్త • శశిధరుండు.

ఉ॥ ఆతరుణేందుమౌళి కరుణాతిశయంబునఁ జేసి సర్వలో
కాతిశయాళు వైభవము నందితిమంచుఁ దలంచిభక్తిమై
చేతము నీశ్వరార్పణముఁ జేయక దుర్లభవస్తులబ్ధికై
ప్రీతివహించు టేమిటి కభీష్టము తీరదె యహ్నవేళలన్

క॥ తనపూర్వపుణ్యసంచిత
మునఁగల్గిన దానికెదను మోదించుచు లే
దనిలేనిదాని వగవక
మనుట యుచితమార్గమండ్రు మనుజావళికిన్.

ఉ॥ చందురునందు నైల్యముతుషారగిరిన్ బెనుమంచు సాగరం
బందు భయంకరార్భటి మహాకవ్రలందు దరిద్రతార్తియున్
జందనభూరుహాంబుల భుజంగమసంతతి భాగ్యరాశియం
దుం దనయుల్ లభింపమియుఁ దొయ్యలిసాజమెకా ధరిత్రిలో.

క॥ అనిశ శివారాధనముం
బొనరించుచుఁ గాలమెట్లొ పుచ్చఁగవలెఁగా
కొనరని యర్థంబునకై
మనమున వగపొందుటహా మా ప్రాజ్ఞులకున్.

చ॥ వనజభవుండు సృష్టిసలుపంగ నియుక్తుఁడవారి కెవ్విధం
బున నుదుటన్ లిఖించునది మోఘముగాదయుతాబ్దముల్ తపిం
చినను ఫలంబులేదు తమ చేసినకృత్య మవశ్యభోజ్యమా
నని తలవాంచి త్రిమ్మరుట యహ్నము కోవిదులైనవారికిన్.

క॥ తనకెల్ల గతులఁ గూర్పం
డనివిధిఁ దూరంగనేల యహ్నంబగురీ
తిని నడచుచుందువారల
కనయము భద్రములుగల్గు నండ్రు మునీంద్రుల్.

క॥ ఇదిలే దదిలేదనుచున్
మదివగవఁగనేల మన కుమాసుతుఁడు సిరుల్
పొదలించువాఁడుగలఁడా
సదయాత్మునిచరణసేవ సల్పుము భక్తిన్.

క॥ ప్రతిదినము దేవసేనా
పతిచరితామృతముఁ గ్రోలి । పరమానంద
స్థితిఁ గాంచి మించువారికి
మతివగ వేమిటికిఁ గలుగు । మానిని చెపుమా?

ఉ॥ దైవకృతంబులైనయవి । తప్పవటంచును విశ్వసించి యా
పావని యున్కిఁ బీడి వగ । పుల్ సుఖముల్ సరిజేసి ధర్మసం
భావనకార్యమప్పుడభి । మానముఁ బాసి తటస్థులై యెః
ద్భావము లేక త్రిమ్మరుట । ప్రాజ్ఞులకున్ దగునంద్రు కోవిః

చ॥ కరములఁ బూజసేయఁదగు । స్కందుని వీనులఁ గార్తికేయు
చ్చరితము లాలకింపఁదగు । స్వాంతమునన్ శరజన్మురూపు
స్థిరముగ నిల్పఁగాఁదగు న । శేష సురార్చితమత్ప్రతంబు
దురితములన్ హరింపుమని । తోరపు పల్కుల వేడఁగాఁదగ

వ॥ ఎట్టివారికిని సంసారసాగరోత్తరణకాంక్ష యహీనంబగు
తన్నిమజ్జనంబుఁ గోరుట లగ్గగు సేయుని నిషాదపుంగః
ప్రియాంగనకు హితోపదేశంబుఁ గావించెనని పలికిన
హావకాణినిఁ గాంచి మునీంద్రుఁడు లవ్వలి కథావిధానం బానతీ
యుమని యడుగుటయు నాతం డిట్లనియె

ఆశ్వాసాంతము

క॥ అనవరతసాధులోకా
వనతత్పర సకలసుకవి । వర్ణితచరితా
వినుతగుణకృష్ణవేణీ
తనయా లేఖకవిశారద । దానార్యమనిధీ

సీ॥ ఏమహామహుఁడు శ్రీ - వేమనారాధ్యనం । దాబికిఁ బూర్ణశ - శాంకుఁడయి
నేతల్లి సావిత్రి - కినమైపై బుధుల్ మెచ్చ । మహిని బౌత్రవత్స - మహిమఁ గాంచె
నట్టినందయకు గా - రమపుద్వితీయపు । త్రుండఁ గౌండిన్యగో - త్రుండ దక్షి
ణామూర్తికి నిశివా - నందునకును సోద । రుండఁ గూరిమియగ్ర - జుండ సుబ్బ

నారాధ్యునకు బౌత్రుఁడను మహీ - యమయియాలరు । నట్టివల్లీపరిణయ కా - వ్యంః
నకుల మగు ప్రథమాశ్వాస - మయ్యెదీని । సతము రక్షించుఁ గావుత - జంద్రమౌ

శ్రీ శివాయ నమః.

వల్లీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క॥ ప్రతివాది వాదఖండన
చతురాచతురాస్య వం ♦ జలనిధితారా
హితహిత ధనవత్కుల సం
గతగత దురితౌఘముక్తి ♦ కాంతానకా.

తే॥ అవధరింపుము కణ్వమ ♦ హర్షిశాప
సంభవచ్ఛివము నిమన ♦ శ్చలనజనిత
శబరపతి సుకృతప్రాప్త ♦ శరజహృదయ
కలితవల్లీ పరిణయమున్ ♦ కథను వేడ్క.

కం॥ ఆపరిపూర్ణాఖ్యా కపు
రీ పశ్చిమ భాగమున వి ♦ రించినిపుణతా
దీపకము సర్వసత్వ
ప్రాపకమగు వనమొకండు ♦ రాజిలునెపుడున్.

చ॥ అనవరత ప్రయాణముల ♦ నంఘ్రులు ప్రయ్యలు వారవిశ్రమం
బునభిలషించు సూర్యహయ ♦ ముల్ శ్రమఁదీర్చుకొనంగనహర్మా
ననివిధియేర్పరించు తలి ♦ రాకుల పాన్పులునాఁగనవ్వనిన్
దనరుమహీరు హాగ్రములు ♦ తద్దయునాకసమున్ గ్రమించుచున్.

ఉ॥ ఏముద్విజ ప్రకాండమున ♦ కెంతయుమేలొనరింతు మీరుకా
దేమని మర్మరధ్వనుల ♦ నేచిపరస్పరముం బెనంగు నా
భూమిరుహంబు లయ్యటవిఁ ♦ బొల్చునుసాంద్రవిశాల శాఖలన్
గ్రాముచు నుష్ణభానుకర ♦ రాజిని జేరఁగనీక సుంతయున్.

సీ॥ కనఁబడవవ్వనం • బున శుకపికశారి
కలు భీకరశ్యేన • కులమెకాని
వినిపింప దెప్పుడు • వీనులవిందగు
రుతము పయోదగ • ర్జితమెకాని
చరలాడవింతయు • హరిణ సంతానముల్
వ్యాఘ్రాది దుష్టమృగ • గాళిగాని
వీవ వొకింతయు • విమలానిలంబులు
ఘనతరంబగు ప్రభం • జనమెకాని
ప్రాకులాడదు కీటక • పంక్తి యచటఁ
బడగలను విప్పి యాడుచుఁ • బ్రిళయకాల
కీలికీలాభమైన కా • కోలవిషము
వెడలఁ గ్రక్కు మహోరగ • వితతిగాని.
తే॥ మదకరిప్రభజ్య • మాన శాఖా ఫెళ
ఫెళనినాదములకు • భీతిపడుచు
ద్రోఁకలెత్తి జవము • తోఁ బారు వానర
కులము కలకలంబు • చెలఁగునందు.
తే॥ తమ్మిపానకముం ద్రావి • బమ్మెరవడి
తీవె యుయ్యాల లూగెడి • తేంట్లు లేవు
ముంగులకు విందొనర్చు భు • జంగములును
కానరావొకనాఁడు న • క్కాననమున.
మ॥ పవలైనన్ బెనుచీకువాలుగలిగిం • పన్ జాలు తాపింఛవృ
క్ష విశిష్టాగ్రములై చరద్విబుధయో • షాపాదలాక్షారస
స్తవనీయాంతరమై మహీకుచము చం • దానన్ దనర్చున్ నగ
ప్రవరంబై లవలీనివాసమను పే • రన్ భూధరంబవ్వనిన్.
క॥ పరమతపోధనులగు ముని
వరు లయ్యాచలంబు శృంగ • భాగంబున సు
స్థిరమతులై తపమొనరిం
తురు గిరిజాధీశు నఖిల • దురితవినాశున్.

చ॥ సరసిజసంభవాద్యమర ♦ సంతతి యొక్కొకవేళ నమ్మహీ
ధరశిఖరంబునందు వివి ♦ ధ క్రతువుల్ బొనరించి యధ్వరే
శ్వరుఁడగు సోమశేఖరు ప్ర ♦ సాదము గైకొనుచుందు రుత్తరో
త్తర మపవర్గసౌఖ్యమును ♦ దద్దయుఁ గూర్చునటంచు భక్తిమై.
తే॥ నింగినొరయునట్టి ♦ శృంగంబుల బెడంగు
హోమధూమచయము ♦ హొయలు నమృత
కరము లైనలతల ♦ క్రమతయునునగే
శ్వరుని మహిమ నెపుడు ♦ జాటుచుండు.
ఉ॥ ఆలవలీనివాసగిరి ❘ కంతికదేశమునందు శుభ్రివా
ర్జాలము నై చలద్భ్రమర ❘ ఝుంకృతశోభితసారసాంతరం
బై లలదూర్మి నృత్యదురు ❘ హంసకులాకులమై మనోహరం
బై లవలీసమాఖ్యజల ❘ జాకరమొందు చెలంగునిచ్చలున్.
క॥ నెలతాచెక్కడఁపుంజగ
తులునట్టివె మొగ్లు వికచ ❘ తోయరుహంబుల్
ఫలభారానతతరుశా
ఖలు చెప్పక చెప్పఁగొలఁకు ❘ గౌరవమెప్పుడున్.

చ॥ అలఘు తపోనాధనాఢ్యులగు ❘ నచ్చటిమానులు సాంధ్యరాగసం
కలితతదంబువుల్ కరయు ❘ గంబులఁబూని యహః ప్రభుత్వమున్
సలిపి శ్రమంబుఁబాపు కొన ❘ సాగడుమిత్రుని దృష్టిదోషమున్
దొలఁగెడునట్లు సల్పుటకు ❘ నోయన సాధ్యలనిత్తురర్ఘ్యముల్.
చ॥ ఘనుల సమాశ్రయంబు ఫల ❘ కల్పన శక్తమటంచుఁ బ్రత్యయం
బునఁ బవమానుఁడమ్మలయ ❘ భూధరశృంగమునుండి డిగ్గిమె
ల్లన విరితావువున్ గొని విలాసగతిన్ లవలీజలావగా
హనమొనరించి తాపసుల ❘ కహర్నిధిన్ బచరించుసేవలన్.
క॥ ఆసరసి తటమునందా
వాసముఁగల్గించుకొని ప్ర ❘ భాభానుఁడు ధ
ర్మాసక్త చిత్తుఁడు సద
భ్యాసుండు శివాఖ్యుఁడొక మ ❘ హర్షిన్ జెలంగున్.

చ॥ నిరత శివార్చనాపరుఁడ । నిందితచిత్తుఁడ తండుపారమే
శ్వరమగు యోగముంగొని య । పార తపంబొనరింపఁగాంచె ని
ర్జరపతికంపమొందు ముని । సంతతియబ్బురమొంది యిట్టి దు
ష్కరతపముంబొనర్పఁగల శక్తుఁడెవండని యెంచునాత్మలో.

చ॥ అతికుశలుండతండ హర । హంబు తపంబొనరించుచోసమం
చితగతి వాయుభక్షణమె । చేయునుగానిక్షుధార్తుఁడై ఫల
ప్రితతియొ కందమూలములొ । పర్ణములో భుజియింపఁడింతయే
నతని ప్రభావమెట్టిదియొ । యాతని పూనిక యెట్టిదో గదా?

తే॥ అరిచయంబు గెల్చి ♦ కరణాశ్వసంతతిఁ
గట్టివైచి హృదయ ♦ కమలపీఠిఁ
దరుణచంద్రధరుని ♦ స్థాపించి యమ్ముని
శేఖరుండు తపముఁ ♦ జేయుచుండు.

చ॥ బల మిసుమంతయేని కను ♦ పట్టదు దేహమునందు శల్యముల్
చెలఁగెడుఁగాని కన్నుల వి ♦ శీర్ణత నొందెను చూపు లాతివా
రల వచనంబులున్ వినఁగ ♦ రావు శ్రుతుల్ చతురంబులయ్యె త
ప్పులు పలితంబులయ్యెను త ♦ పం బొనరించెడుపట్ల మౌనికిన్.

క॥ అముని లోకగ్రామణి
యేమిఫలముఁ గోరి యట్లు ♦ హీన తపంబున్
నేమమునఁ జేయునోయని
తాము తలంతురు తదన్య ♦ తాపసవర్యుల్.

వ॥ అవ్విధంబున మహానుభావుండగు శివాఖ్యుండు నిశ్చలచిత్తుండును విస్మృతాన్య విషయుండును నిరాహారుండునునై రత్నాకరంబుఁ బోలె గంభీరుండును, మేరునగంబుమాడ్కి స్థిరుండును కల్పవృక్షంబు పగిది నాశ్రితఫలదానచతుండును తారాధిపతిగతి ద్విజాగ్రసరుండును బృహస్పతిచందంబున సుమనోగురుండునునై తపంబుఁ గావించు దినంబుల నొక్కనాఁడు.

క॥ ఆసంయమిపతిలవలీ
కాసారముతటమున సహ ♦ కారతరుచ్ఛా

యాసంకలితంబగు నజి
నాసనమునఁ జేరియున్న ♦ యవసరమందున్.

తే॥ ఇనుఁడు తనవేడివేలుపు ♦ తనము సార్థ
కముగ నొనరించి చల్లఁద ♦ నము వహించి
పుడమి నెల్లెడ బంగారు ♦ పోఁతఁబోసి
యస్తగిరి శిఖరముఁజేరు ♦ నవసరమున.

తే॥ హరిణి యొక్కటి యాజల ♦ జాకరంబు
చెంతఁ దపసులు చిదుమ నే ♦ పించినట్టి
మృదు కుశాంకురముల మెల ♦ మెల్లఁదినుచు
బెళుకుచూపులఁగాంచు ది ♦ క్కులఁభ్రమించు.

సీ॥ చీమచిటుకుమన్నఁ ♦ జెంగునలంఘించి
పరువెత్తి యించుక ♦ తిరిగిచూచుఁ
జూచియచ్చట వింత ♦ చూపట్టకుండిన
మెలమెల్ల నడుగులు ♦ మెట్టినిలుచు
నిలిచిపీనుల నట్టె ♦ నిక్కించి యత్తెత్తి
చలమూని పచ్చిక ♦ సవునరయును
నరసి రుచింపమి ♦ నట్టెముట్టక ద్రోసి
కన్నీరు మున్నీరు ♦ గాఁగవిడుచు
విడిచి చెట్లనీడ ♦ విడియు విడిసిమఱి
నెమరువేయులేచు ♦ నెమకునెదియొ
కులుకులాడి వోలెఁ ♦ గోర్కులు గల్గించుఁ
జూపఱకుముదంబుఁ ♦ జూపుహరిణి

క॥ తన సృష్టిలోని నేరము
లను బాపుకొనంగమదిఁద ♦ లంచి సరసిజా
సనుఁడు మనోహరమగు సా
ధనముఁగొని సృజింపఁబోలుఁ ♦ దగనీహరిణిన్.

తే॥ ఎట్టికఠినచిత్తుఁ ♦ డేని యెంతటినిష్ఠ
ఘోరతపముఁజేయు ♦ ధీరుఁడేని

యీకురంగిఁ గన్న । యంతనాత్మఁ జలించి
కఱఁగినీరుగాక । కదలఁగలఁడే.

ఉ॥ కమ్మనితావు లీనుకను । గందని సంపెగ తీవెవోలెఁజి
త్తమునకుఁ స్థిరమ్మగుము । దమ్ము ఘటించుఁ జరించు జాళువా
బొమ్మవిధంబుఁ నయన । ముల్ తనియంగనొనర్చు రమ్యగీ
తమ్ముఁబలెఁ శ్రుతిద్వయముఁ । దర్పణముం బొనరించు నేరికిన్.

తే॥ ముగ్ధవోలె బెదరి । పోవఁగ నుంకించు
మధ్యరీతి నుంత । మరలినిలుచు
ప్రౌఢరీతిఁగలిసి । పైకొనఁగఁ దలంచు
హరిణిఁగాంచి శివము । హాషిణాయప్పుడు.

చ॥ ఇది కమలాసనుండు రచి । యించిన సృష్టియెయయ్యె నేనినా
మదికెపుడుఁ బొసంగని సు । మాళముఁగూర్పఁగ నేర్పునే బళా
మదనసమాఖ్య శిల్పియన । మానమనోహర వస్తుసంతతిన్
బొదిగి సుధామధు ద్రవముఁ । బోసి యొనర్చిన బొమ్మగాకిలన్.

చ॥ మరుఁడను వేటకాని శిత । మార్గణపంక్తికిఁ దాళలేక చే
చ్చెరనిటు డాఁగఁగాఁదలఁచి । చేరిన వెన్నెలజేని తేజియా
హరిణియొ కాదయేని యొక । యన్య మృగంబుననిట్టి సోయగం
బిరవుగనుండ నేరుచునె । యెంతయు మమ్ము భ్రమింపఁజేయునే.

క॥ ఈవిధి లోకోత్తరమగు
లావణ్యముఁగూర్చి దీని । లలనఁగఁజేయం
గావిధి తలఁపక మృగిగాఁ
గావించుట నేర్పులేమి । కతమున నెగదా?

తే॥ అనితలంచుచు నమ్ముని । యతను చాప
ముక్తనారాచ సంచయం । బునకులోఁగి
తాను మృగరూపముధరించి । దానిఁగలిసె
మరునిగెల్వఁగ శక్యమె । వ్వరికిజగతి.

వ॥ అట్లా మునిశ్రేష్ఠుండు హరిణిఁగలిసి క్రీడించి బ్రహ్మవిద్యాపూ
ర్ణుండుగావున నుత్తరక్షణంబుననె కురంగరూపంబు సంహరించి

స్థైర్యంబుఁదాల్చి తనమనంబున

చ॥ వరలు తపస్సమాధినప । వర్గమె లక్ష్యముగాఁగ సోమసుం
దరవిభుగొల్చుచుండె నిరశ । వ్రతదీక్షఁ గృశించునాకుఁ శా
మనసకుఁబోలె నొక్కమృగి । మాత్రమునందనురాగబీజమి
ట్లురుగఁ దినాలెనంగభవు । నోర్చెడివారెవరింక ధారుణిన్.

చ॥ ఇల్లుభుజంగమిష్టజను ♦ లెల్లరు నక్రములాలు మృత్యువం
చుల్లమునన్ దలఁచి యెటు । లో యొక యింతవిరక్తిఁ బూని యి
ట్లెల్ల శ్రమంబుఁ లోర్చి గడి । యించిన మామకధైర్యమంత యీ
కల్లరి జింక కారణము । గావృథయయ్యె నిఁకేమిసేయుదున్.

తే॥ కూడు నిద్దురయునుఁ । గొఱగాఁదపించు తా
పసవరేణ్యులేడఁ । గనవుమేయు
మృగములేడవాని । తగులాటమేదనో
మనసి కౌశలం బ । మానుషంబు.

వ॥ అని యించుక చింతించి మఱియు.

క॥ కారణములేక మన్మన
మీరీతిగ సంచలింప । దెప్పుడీ స్ఖలనం
బారయ నొక్క మహాకా
ర్యారంబునకు హేతు । వగునని తోచున్.

చ॥ ఇది పరమేశ్వరేచ్ఛ యిఁక । నీవిషయంబును గూర్చి సుంతయే
నెదవగఁబొందఁగూడ దెవ్వ । డెయ్యది కాఁదగియుండు నవ్వడ
య్యది యగుఁగాని తప్పదు మ । హామతు లిట్టియెడన్ దటస్థులై
కుదురుగనుండు టర్హమని । కోవిదులాడుచు నుందు రెప్పుడున్.

సీ॥ ఏవాని మహాత్మ్య । మిట్టిదంచు నెఱుంగ
బ్రహ్మాదులకు నుద । రంబుగాదు
ఎవనియందు జనియించు । నీభూతజాలంబు
జలధితరంగసం♦చయము మాడ్కి
నెవని సంకల్ప మిం । తేని వ్యర్థముగాదు
సుకవిప్రయుక్తవాఙ్ని । కరమట్లు

తేవాని కరుణచే । నెల్లలోకంబులు
నుత్సాహవార్నిధి । నోలలాడు
నట్టి దేవదేవు । నాదిమధ్యాంతవి
రహితు వేదవేద్యు । రమ్యచరితు
ననఘు నిర్వికల్పు । నస్మదుపాస్యునీ
శుని దలంతు భక్తి । వినయములను.

వ॥ అని యనేకవిధంబులం జింతించి యీశ్వరధ్యాన జలంబుల మనోమాలిన్యంబుం గడిగి స్నానంబొనర్పం గోరి జలజాకరంబుం జేరబోయె. ఈలోన మునిసమాగమ మాత్రంబున నాకురంగి సద్యోగర్భంబుం దాల్చి జలపానార్థంబా లవలీ సరస్తీరంబునకరిగి యందొక నిర్మల సోపానంబున మనుజబాలకం బ్రసవించి యది విజాతీయ యగుట సంభ్రమంబున నెందేనరిగె నప్పుడు శివాఖ్యముని యాశిశువుం గని యబ్బురంబున.

చ॥ అనుకొనినట్లె యయ్యెనిది । యాహరిణీముని రాట్సమాగమం
బునకు ఫలస్వరూపము త్రి । మూర్తులనేని తృణంబొనర్చు నీ
యనఘు లెఱుంగనట్టి విష । యంబులుగూడం బొసంగునే యిటుల్
మనసిజు కృత్యముల్ మదిం ద । లంపంగ నెందు ఫలానుమేయముల్.

తే॥ పుత్ర మిత్ర కళత్రముల్ । శత్రువులని
యరసి వైరాగ్యమూని యి । య్యడవిఁ జేరి
యున్నఁగాని తలంగదయ్యె । నన్నుబట్టు
కొనిన చాంచల్యరోగమే । మఱఁగవచ్చు.

చ॥ మనసు చలింపనీయ కస । మానతపోవిధవాభి రాముఁడై
వనమున సంచరించుచను । వంటి మునీంద్రున కొక్కజింకపై
కనుగవ చంచలించుటయుఁ । గన్యజనించు టెఱింగిరేని యే
మని మదినెంతురో సుకృతు । లబ్బురమయ్యెడు నింతచూడఁగన్.

ఉ॥ ఈపసికూనకిందు గతి । యెయ్యది జ్ఞానములేమిఁ దల్లియే
ప్రాపయి ప్రోవకీపగిది । భ్రాంతివహించి చలించిపోయె స
ద్వ్యాపృతి కారణంబయిన । యట్టితపస్థితినున్న నాకునే

లాపాసఁగున్ గృహాధిపతి । లాగున దీనికి రక్ష సేయఁగన్.

చ॥ తనయులఁగాంచి పెంచుటలు । ధర్మువుతల్లికి వారివృద్ధికై
యనయము కష్టమైన సుఖ । మైన నొకేగతినోర్చి దుష్కృతం
బునకును లోఁగకించుకయుఁ । బూని చరించుట తండ్రిధర్మ మీ
తనయఁగుఱించి తల్లియును । దండ్రియునే నగుబెట్టులోయిఁకన్.

చ॥ పురుషమృగేంద్ర గర్వమును । బోకడఁబెట్ట వివరించి మెల్లనన్
దరుణులు పుత్రులాప్తులను । తాళ్లఁబెనంగొను నీకుటుంబవా
గురమును బన్ని మోహమను । గొంతయొఱన్ మెఱపించు నెట్టి నే
ర్పరియును దానఁజిక్కిపడ । రాని వెతన్ బడి నాశమౌనిలన్.

సీ॥ మోహంబునన్ గాదె । ముక్కంటి హరుఁడయ్యెఁ
దనమేన సాఁబాలు । తరుణికొసఁగ
ననురాగమునఁగాదె । యబ్జలోచనుఁడు ని
త్యము సతినెదఁదాల్చి । యాదరించు
లోలత్వమునఁ గాదె । లోకేశ్వరుఁడు కాంతఁ
దలవాకిటన్ నిల్పి । మెలఁగుచుండు
కామమునన్ గాదె । క్రతుభుగధీశుండు
ముని పంచకోడియై । యునికిఁగాంచె
తపమె వృత్తిగఁబూనియే । తద్భవాబ్ధిఁ
దాఁటనుంకించు మౌనులెం । దఱొ చపలతఁ
గాదె స్థైర్యంబుఁ గోల్పోయి । కంజముఖుల
నాశ్రయించిరి ధన్యాత్మ । యనుచుఁ దలఁచి,

చ॥ శరములు పూవులాప్తులుద్వి । జప్రకరంబులు ముఖ్యవాహినీ
శ్వరుఁడు కృశాంగుఁ డమ్మనుప । వర్గము బంట్లతనుండెయయ్యెఁజె
చ్చెర నొకకోలఁ గైకొని య । శేషజగంబుల రూపడంచువాఁ
డరరెమరుండు వానికెటు । లబ్బెనో యిట్టియదృష్టమిద్ధరన్.

తే॥ బ్రహ్మచర్యంబు వెంటగా । హాస్యస్థముంట
నెఱిగియును గారవింపమి । నెదఁదలంచి
మదనహతకుండు మౌనుల । మత్సరించి

గాసిఁ బెట్టుచునుండు భం । గంబుఁ గూర్చి.

వ॥ బ్రహ్మచర్య గృహస్థవానప్రస్థసన్యాసంబులను నాశ్రమ చతుష్టయంబునఁ దృతీయ చతుర్థంబులు ప్రథమద్వితీయంబులు కారణంబులుగ ముక్తికాంతాసాధక పాటవిపాటనంబుఁ గావింప సమర్థంబులగు. మఱియు బ్రహ్మచర్యంబున వేదవేదాంగాది విద్యాభ్యాసంబునను గురుశుశ్రూషాదులవలనను గాలంబుఁ గడపవలయు. వానప్రస్థంబున శివపూజా పరికరసంపాదనాదులచేతను నాగంతుకార్చనాదులచేతను తపోనిష్టచేతను సమయంబుఁ బుచ్చదగు. సన్యాసంబునఁ బరమేశ్వర స్మరణంబొక్కండు దక్క నన్యచింతనంబు కూడదు. మఱియు నొక్కెడనహాశన స్వీకారంబును వేరొక్కచో నుచితనిద్రయుఁ గలిగియుండవలయు. కావున విషయోపభోగంబునకీ చెప్పిన యాశ్రమత్రయంబు దూరంబగు. కామానుభవంబులేక మోక్షగామి కాఁడనుట నిక్కంబుగదా.

క॥ కామసుఖజ్ఞానములే
కీమహి నెంతటి సమర్థుఁ । డేని తపమునన్
గామిత మోక్షప్రాప్తిని
వేమరు భంగంబు నొందు । విగతవ్రతుఁడై.

వ॥ ఏను బ్రహ్మచర్యానంతరంబ గార్హస్థ్యంబున నెట్టిదియో యెఱుంకయె దుశ్చరతపోభిరతిఁ జేసి వనవాసినై యుంట నింద్రియాశ్వంబుల బంధింపనేరని కతంబున నిట్టి విపరీతంబు సంభవించె. కడచినదానికి వగచినఁ బ్రయోజనంబేమి ? కావున నీ పసికూనకెద్దియేనాధారంబుఁ గూర్చుట నాకు విధియైయున్నది. కాదయేని దోషంబు వాటిల్లు. ఈ విచిత్రనాటకం బొక మహాకార్యంబునకు నిదానమని యేఁ దలంచినయది నిజంబయ్యె.

తే॥ పంచభూతములు కృ । పాంచితములగుచుఁ
దమకు సహాయమగు । విధమున దీని
రక్షసేయుఁగాత । వృక్షదేవతలకుఁ
గనికరంబు గలుగుఁ । గాత యింక.

చ॥ అనుచు శివాఖ్యుఁడా శిశువుఁ హస్తయుగంబునయందుఁ బూనియొ
క్క నిబిడకుంజమధ్యమునఁ । గమ్మని తెమ్మెర వీచుచోఁట మె
త్తని విరిసెజ్జఁజేర్చి తన । ధర్మమె దానిని బ్రోచుఁగాత మం
చని వనదేవతావళుల । కంజలిఁజేసి చనెన్ గృతార్థుఁడై.

వ॥ అట్లా మునీంద్రుం డరిగిన యనంతరంబున.

సీ॥ గూని మూఁపులపైనఁ । బూనిన పందివ
లలు జారి యిరుకెలం । కులను బడఁగ
బాహుమూలమ్ముల । బంధించినట్టి పొ
దుల బరువున భుజములు చలింప
గటిదేశమున బిగిఁ । గట్టిన కాసెల
బిగువు కల్మిని డొక్క । లెగసియుబ్బ
మెలియఁజుట్టఁగఁ దప్పి । మెడమీఁదఁ బడుసాము
నెరసిన కేశముల్ । దురదఁగూర్ప
మోటకత్తులు సరిపెణ । లీఁటెగములు
పరశువులు సురిత్రాళ్లును । పరిఘములును
హస్తములఁదాల్చి మేము మే । మని కడంకఁ
బంతముల నాడెడి నిషాద । పంక్తితోడ.

తే॥ జాగిలంబుల యఱపులు । డేగగముల
కూఁతలును రేఁగి దెసల మా । ర్మోఁత లిడఁగ
వ్యాధపతి మృగయాసక్తుఁ । డగుచు నప్పు
డహాన్వేషంబుతోడ న । య్యటవిఁ జేరె.

వ॥ అట్లు జేరి ధనురాస్యుండు కొంతవడి వేటాడి యలసిన బలంబును శ్రాంతంబైన యశ్వంబును గాంచి యించుక విశ్రమించు టుచితంబని తలంచి యందొక్క మహీరుహంబు నీడనందఱవిడియ నియమించి కొలఁది సైన్యంబుతోఁచి పాసన్ దీర్చుకొని రాలవలీ సరోవరంబుఁ గుఱించి యరుగువాఁడై కొంతదవ్వు సని.

చ॥ అళికులఝుంకృతింబలె ము । దావహమై చదలేటిశీకరం
బుల గతిఁజల్లనై చిలుక । బోదెలకూఁత విధంబునన్ గృపన్

గలుగఁగఁజేయునట్టిదయి । కమ్మని వీణియనాద మట్లవీ
నుల నలరించునట్టి యొక । నూత్నరవంబు చెలంగె నంతటన్.

క॥ ఇది యెచ్చటి శబ్దంబో
మృదుమధురంబగుచుఁ జెవుల । కింపు ఘటించున్
ముదముఁ గలిగించు మదికిన్
బదపడి యిద్దాని నరయ । వలయును గాదె.

వ॥ అని మెల్లమెల్లన నడచుచు మరల వారలఁ జెవియొగ్గి వినుచునం
దందాశబ్దకారణంబు నరయుచు యథార్థంబుఁ దెలియలేక యొక్క
బోయముదుకనిఁగాంచి యిట్లనియె.

చ॥ వినవె వివేకిమాత్రసుఖ । వేద్యము నిర్మలనాదమివ్వనం
బున నెటనుండియో పొడము । బూరుషబుద్ధి కగోచరంబుని
ర్జన మిదిమానవధ్వనిపొ । సంగునె వ్యక్తముగాని దానినే
మనియిఁక నిర్ణయింపఁగల । మయ్యవనంబు చలించునియ్యెడన్

తే॥ అనుభవజ్ఞుఁడవీవు నీ । యంతవాని
యండగల్గిన నెట్టికా । ర్యంబునైన
నప్రయాసంబునన్ జేయ । నగును గాన
వృద్ధుఁడవు వత్తువే నెను । వెంటనుంత.

క॥ వీరీవృక్షచ్ఛాయన్
జేరి ప్రతీక్షించుచుండ్రు । చెచ్చెరమనమీ
దారినచని యాశబ్దం
బారసివచ్చెదము రాఁగ । దయ్య కడంకన్.

చ॥ అనిలహతిన్ జలించిపడి । నట్టివిశీర్ణ పలాశసంతతుల్
కనిమెలమెల్ల వీనిపయిఁ । గాలిగడగాఁదగు నింతమర్మర
ధ్వనియగునేని వాంఛితము । భంగమగున్ నినదంబుగల్గు త్రో
వనెఱుఁగలేకయే మనకు । వచ్చిన దారిఁజనంగ నయ్యెడున్.

క॥ అని వచియించుచు నాముదు
కనిచెయిఁ బట్టుకొనిశబర । కాంతుఁడు మెలమె
ల్లనముందుజనుచు నాతని

గనుఁగొని యిట్లనియెను తన్నుఁ ॥ కతయాలరారఁగన్.

చ॥ ఇవి పెనుగాలికిన్ విరిగి ॥ యెంతయు నేలకువంగి రాచుచు
న్నవి తరుశాఖలీ పయిఁగ ॥ నంబడదింతయు మార్గమల్లదే
సవిధమునన్ విశాలతరు ॥ శాఖలక్రిందుఁగ గాలిత్రోవయు
ల్లవిరళరీతిఁ గన్పడెడు ॥ నధ్వగులేగిన చొప్పుచూచితే.

ఉ॥ ఈయటవీప్రదేశమున ♦ కెప్పుడువచ్చుఁ బోవుచుండెడీ
వాయువు దుష్టజంతువుల ♦ నంతమొనర్చి మునీంద్రవర్గమున్
హాయిగనంగఁ జేయుదుఁగ ♦ దా యదియంతయు విస్మరించితే
యేయెడ నెందుఁబోవఁ బథ ॥ మేర్పడియుండెడినో యెఱుంగఁగన్.

తే॥ అవ్విధంబున ధనురాస్యుఁ ♦ డతనితోడ
మాటలాడుచుఁ గొండొక ♦ మార్గమునను
గొంతదవ్వేగి కనియెన ♦ శ్రాంతమధుర
పావనజలంబులవలీస ♦ రోవరంబు.

క॥ కనుఁగొని యాజలజాకర
మున నించుక నీరు ద్రావి ॥ ముదితాత్ముండై
యనుచరుఁడు దోడరాఁగొల
కునకు సమీపమున నొకని ♦ కుంజముఁగాంచెన్.

క॥ కాంచి తదంతర్భాగో
దంచితసుమరాశిఁ జేత ♦ నాఢ్యకనకపుం
బాంచాలికగతిరంగుల
మించెడు నొక శిశువుఁజూచి ♦ మెచ్చుచు నియతిన్.

ఉ॥ పావనమయ్యెనాజనియ ♦ పారకృపానిధిసన్ముఖుండు భ
క్తావనతత్పరుండనెడు ♦ నార్యుల పల్కు యథార్థమయ్యె సం
భావితమయ్యె మత్కులము ♦ ప్రాజ్ఞుల దీవెనలున్ ఫలించెనో
రావిధికృత్యముల్ తెలియ ♦ రావుగదా యెటువంటివారికిన్.

క॥ మనవిన్నయట్టి సడియా
తనయాకృతరోదనంబె ॥ తప్పకయగు భూ
తనియంత కార్తికేయుం

డనుకంపనొసంగె మామ । కాభీష్టంబుల్.

ఉ॥ తారకగర్వభంజనుఁడు । దారకృపాంబుధియైన దేవసే
నారమణుండు స్వాశ్రితజ । నంబుఁ గురించి యుపేక్షఁ బూని యా
ట్లూరకయుండు తత్పదప । యోరుహముల్ భజియించినంత బ్రోఁ
దారకసంచయఁ బరివ । థంబున ధన్యతఁ గాంచి రెంతయున్.

క॥ రక్షింపుమనుచు వేడిన
నక్షయకృపఁ బ్రోచు వేల్పు । యనయము సేవ్యుం
డీక్షితినతఁ డొక్కఁడె పా
పక్షయకారకుఁడటంచు । భావింపఁదగున్.

తే॥ చెప్పనైతి మున్న । చెవియొగ్గి వినుమప
త్యంబులేనిచింత । నఖిల జగము
లేలియుల్లెయయ్యొ । రేనినాఁడనయితి
నిన్నినాళ్ళు బతికి । యున్నఁగాని

క॥ వేటనెపంబున నన్నీ
చోటికిఁ గొనివచ్చి యీశ । సూనుఁడు నాయా
రాటము మాన్పఁదలఁచి గుణ
పేటికనీతనయ నిడియెఁ । బెంచెద దీనిన్.

చ॥ అమృతమయంబులౌర మృదు । లాంగకముల్ వదనంబుచంద్రబిం
బము దయనీయ యిట్టిపసి । పాపనుగాంచి త్యజించు వా రధ
ర్మము నొనరించినారనఁగ । రా దుపకారమె చేసి నాదు వం
శము నిలఁబెట్టినారనుచు । స్వాంతమునన్ ముదమొందగాదగున్

ఉ॥ ఈపసిబిడ్డఁ బెంతునని । యిప్పుడ కైకొనిపోవు టర్హమో
తాపసులో యెవారొ తలి । దండ్రులు వచ్చి సుతార్థమైమన
స్తాపము నొంది నాకునయి । శాప మొసంగుదురంచు భీతిమై
యీపెను కానలో విడిచియేగుట యర్హమొ తోచదింతయున్

తే॥ స్వల్పకార్యమైన । స్వవిషయమైనప్పు
డెట్టి బుద్ధిమంతుఁ । డేని ధైర్య
మూన నేరఁడనెడి । సూక్తి నిజంబయ్యె

నిపుడు నాయెడల న । హీనచరిత.

చ॥ అడిగెదనుత్తరంబిడఁగ । దయ్య కృతార్థుఁడనౌదు నిప్పుడీ
యడవిని వచ్చినట్లు చను । మందువొ బాలిక నొంటిపేడితే
కడరకపత్యభావమున । నాదరమూని గ్రహింపుమంచు నే
ర్పడవచియింతువో సుగుణ । రాజివిరాజిత బుద్ధివైభవా.

వ॥ అని ధనురాస్యుండు బాలికాగ్రహణసంశయడోలాయమానమా నసుండై బహువిధంబుల విచారించుచుఁ దత్కాలోచితకార్యంబు నిశ్చయింప నేరక కొండొకతడవు నిమీలితలోచనుండై యెట్ట కేలకుఁ దలపంకించుచు మరల నిట్లనియె.

చ॥ కరుణాశాలి యుమాసుతుం డఖిలర । క్షశ్రీనిఁబోకార్చిని
ర్జరలోకంబును బ్రోచినాఁడనుచు వి । శ్వాసంబు సంధించిను
స్థిరచిత్తంబున నిష్టదైవతముగా । సేవింతు సల్లాటని
క్కరణిన్ నన్నుఁగృతార్థుఁజేయఁ దలఁచెన్ । గాఁబోలునీనాటికిన్

మ॥ అనుమానింపఁగనేల యీతనయ ఘో । రారణ్యమందుంచి వేఁ
జనఁగా నేమిటి కాత్మజన్ బలెనువా । త్సల్యంబునన్ బెంచుకొం
దును మావంగసమెల్ల ధన్యముగనప్పుం । దుండే యొసంగెన్ శ్రితా
వనదక్షుండతనిన్ భజింపసుఖముల్ । ప్రాప్తించకున్నె యిలన్.

తే॥ అనుచు నబ్బాలఁగైకొని । వ్యాధనృపతి
భళిర నాజన్మము ఫలించు ♦ పగిది దీనిఁ
గార్తికేయుండె సృష్టించెఁ । గాకయున్నఁ
గలుగునేయిట్లు దివ్యల ♦ క్షణములెందు.

క॥ అనపత్యుండనగుటనా
జనివ్యర్థంబయ్యెనని వి ♦ చారంబున నెం
దును సంతసం బొకించుక
యును లేమినివగచుచుంటి ♦ నుర్వీకభరమై.

ఉ॥ ధన్యుఁడనైతి నిప్పటికి । ధాతయు నన్ను సృజించినేటికిన్
ధన్యుఁడెయయ్యె నాతని వి ♦ ధానము సైతము ధన్యమయ్యెన
న్యోన్యసుహృత్సమూనికమ ♦ లాలయయున్ బిలుకున్ వెలందియున్

ధన్యులెవ్వరైరి నాయెడన ♦ తంబువసించుటఁజేసి యివ్విధిన్.

వ॥ అట్లు దలంచుచు ధనురాస్యుండు కౌతుకాబ్ధి వీచికల నూఁగుచు ధన్యుఁడనని యెంచుచు నిశ్చలభక్తిఁ బరమేశ్వరారాధన మొనర్చుచు మహామతుల మనోరథంబులు సమకూరుట నిక్కంబయని నిశ్చయించుచు నబ్బాలికామణి నిజతపఃఫలంబని యుబ్బుచు సైన్యంబుతోడ నిజనగరంబునకరిగి.

చ॥ అలికులవేణి యోతుక చివు ♦ రాకులఁబోని వెలుంగు కేలుఁద
మ్ముల నునుజాళువాకడియ ♦ ముల్ ఘలుఘల్లుమటంచు మ్రోవఁగా
సలలిత తాళవృంతము వె ♦ సన్ గొని వీచుచు సుప్రలాపముల్
బలుకుచు భావికార్యఫల ♦ పద్ధతులన్ దెలియంగఁజేయఁగన్.

చ॥ సుకృతమెగాక యిట్టిశుభ ♦ సూచకముల్ పొడసూపునే వృథా
సకలజగన్నియంతశర ♦ జన్ముఁడు మీయిలువేలుపౌటభా
వుకములకున్ నిదానము వి ♦ భూతిసమృద్ధికిఁ గారణంబటం
చాక కమలాయతాంబకమ్ము ♦ దూక్తుల మెల్లనఁబల్కుచుండఁగన్

చ॥ తనువువడంకు నుంతయును స్థైర్యము నిల్వదు మేనుస్విన్నమౌఁ
గనఁబడదేమియున్ గనులు ♦ గల్గియు నర్థములేని పల్కులే
మొనయుశుభంబు గల్గుటకు ♦ ముందుగనీశకునంబు నట్టిదే
యని యొకప్రౌఢకామిని ప్రి ♦ యంబుచెలంగవచించుచుండగన్

శా॥ కావచ్చున్ మిమువంటి మానినులవా ♦ క్యంబుల్ వృథా పోవునే
దైవజ్ఞుల్ వచియించుచుండురు నిమి ♦ త్తంబుల్ ఫలంబిచ్చునం
చీవేళన్ శరజన్ముఁడే ఫలముమా ♦ కీయంగనున్నాఁడొయే
లావిశ్వాసము నిల్చునో తెలియదా ♦ వంతేనియున్ నెమ్మదిన్.

క॥ అనుచున్ గంభీరంబుగ
ననుఁగుఁ జెలులఁగాంచి పల్కు ♦ నంబుజవదనా
జనమణియగు దేవేరిన్
గనుఁగొని వచియించెవ్యాధ ♦ కాంతుఁడు నెమ్మిన్.

క॥ ఫలమిదె తెచ్చితిఁగొనుమా
జలరుహాలోచన సమస్త ♦ జగదాధారుం

డలఘుఁడు స్కందుండు కృపా
కలితుండై యొసఁగెనాకుఁ • గాననసీమన్.

తే॥ అనుచు నబ్బాలికామణి • నతివకిడిన
నాపురంధ్రీమతల్లి హ । స్తాంబుజములఁ
బూనిముప్పిరిఁగొను మోద • ముమెయిభద్ర
బాష్పములు ముత్తియంబుల । పగిదిఁగురియ.

మ॥ అనఘా నీవచియించునట్టి పలుకే • లాజిత్త్రయానంబికా
తనయుం డక్కటికంబుఁదాల్చిన నసా । ధ్యంబైన కర్జంబుగ
ల్గునే లోకత్రయి నమ్మహాత్మునకు భ । క్తుల్ బిడ్డలట్లేగదా
యనయంబాశ్రిత రక్షణంబతని కా • ర్యంబౌఁగదా చూడఁగన్..

చ॥ అనుకొనుచుంటి నిప్పుడె మ । హాత్ముల వాక్యము బీరువోదటం
చనఘమునై శివార్చన శు • భాస్పదమానసుచున్ నిమిత్తముల్
గొనఁగొని యహర్నవా ఫలముఁ • గూర్చునటంచటులే పొసంగనా
జననము సార్థకంబగుచు • సన్నుతిపాత్రమెయయ్యె నేటికిన్.

తే॥ అని యనేక విధంబుల • వ్యాధకాంత
వినయమును గౌతుకంబును । బెనఁగొనంగఁ
బలికి పతియాజ్ఞఁబూని య • బ్బాలికఁ గొని
యంతిపురమున కేగె ని । శ్చింతతోడ.

వ॥ అని పలికిన నలరి నైమిశీయులు తదనంతర కథాభాగంబు వక్కా
ణింపుమని యడిగిన సూతుండు క్రమ్మర నిట్లనియె.

ఆశ్వాసాంతము.

క॥ నిర్మలకీర్తినిధీ స
త్కర్మాచర ణైకదక్ష • గణకాధ్యక్షా
దుర్మఖలోకవిపక్షా
ధర్మాద్రిసమానవక్ష • ప్రణుతత్ర్యక్షా.

సీ॥ ఏమహామహుఁడు శ్రీ ♦ వేమనారాధ్యవం
శాబ్ధికిఁ బూర్ణశశాంకుఁడయ్యె
నేతల్లి సావిత్రి ♦ కెనయై బుధుల్ మెచ్చ
మహిని బాతివ్రత్య ♦ మహిమఁ గాంచె
నట్టినందయకు గౌరమకు ద్వితీయ పు
త్రుండఁ గౌండిన్య గోత్రుండ దక్షి
ణామూర్తికిని శివా ♦ నందునకును సోద
రుండ గూరిమి యగ్రజుండ సుబ్బ
నార్యునకుఁ బౌత్రుఁడను మదీయమయి యలరు
నట్టి వల్లీపరిణయ కా ♦ వ్యంబునందు
నమలమగు ద్వితీయాశ్వాస ♦ మయ్యె దీని
సతము రక్షించుఁగావుత ♦ జంద్రమౌళి.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయనమః

వల్లీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ లలితయశఃపరివృత ది
గ్వలయా వల్లీపరిణయ । కావ్యకథామం
జులమధురరసాస్వాదన
విలసిత శుభచరిత కృష్ణ । వేణీతనయా.

తే॥ అవధరింపుము వ్యాసము । ఖాంబురాశి
భవదమృతపూర నఖిలభూ । పాలమకుట
రత్ననీరాజితను కవి । ప్రకరజీవి
కయగు వల్లీపరిణయమ్ము । కథను వేడ్క.

ఉ॥ ఆవిధి వ్యాధకాంత హృద । యంబు కరంబుకుతూహలాన్వితం
బై విశదంబు గాఁగ శబ । రాధిపదత్తకుమారికాప్తికిన్
భావనమయ్యె నాత్మజని । వ్యాధకులంబు తరించె బంధుసం
భావనమయ్యె నింకఁ బితృ । వర్గము సద్గతినొందు నెంతయున్.

క॥ అనుచుఁ దలంచుచు నెమ్మదిఁ
గనికరమును గారవంబు । గడలుకొనంగన్
దనప్రాణమట్టు లాశిశు
వును బెంచుచునుండె బంధు । వులు పేర్మిఁగనన్.

వ॥ ధనుశాస్యుండును నబ్బాలికామణిలవలీసరస్తీరంబున లభించుట జేసి లవలియనియుఁ గాంచనవల్లివోలె మనోహరాంగియగు కతన వల్లియనియు నామకరణంబులు గావించిపెంచుచుండె నంతనబ్బాలికామతల్లి.

తే॥ శుక్లపక్షచంద్రికవోలెఁ జూడఁగడగి
యుచితదోహదావాప్తిఁ జె । న్నొందు లేత

తీవెచందాన హృద్యమై । దినదినంబు
పుఱుడులేనట్టి సొంపునఁ ♦ బెఱుగుచుండె.

తే॥ సరసజంబూఫలప్రాప్తి । సంతసించు
కొదమరాచిల్కపల్కుల ♦ కును లభించ
నట్టి మాధుర్యము వహించి ♦ హాళిఁగూర్చు
చిన్నిపల్కుల నేర్చె నా । చిఱుతబాల.

చ॥ తనజనకుండహింసయె ప్ర ♦ ధానముగాఁ జరియించు సత్తపో
ధనుఁడగుటన్ దదీయమగు । ధర్మవుఁబూని పిపీలికాదిజం
తు నికరమించుకేనియును । నొవ్వఁగరాదని యాత్మనెంచెనో
యన మెలమెల్లఁగుద్యముల । నంటుచు నంఘ్రులమెట్టుభూమిఁ

తే॥ తననన్యగతిక । యనిజాలిఁదలఁపక
విడిచిపోయెనట్టి । విపినభూమి
జనని తెలిపిలేక । యు[illegible] యబ్బురముఁ జెందు
నాఁగఁ జిన్ననవ్వు । నవ్వుబాల.

తే॥ క్రమసహకారపల్లవ ♦ కాగవంబు
వెలితివడఁజేయు చిన్నిచే । తులను సాచి
యెత్తుకొనుమంచుఁ బఱుగిడి ♦ యింత నిలుచు
జనని యానందవార్నిధి । మునుఁగునటుల.

ఉ॥ కానక కన్నసంతగుట । గన్నుల నద్దుచుఁ బ్రాణసంచయుం
బేరియు లెక్కసేయక య ♦ హీనచరిత్రుఁడు వ్యాధకాంతుఁడ
మానవతీలలామ యన । మానగుణాన్విత వ్యాధకాంతయున్
బూనికఁ బెంపఁ జంద్రకళ । పోల్కిఁ దనర్చును వల్లియెంతయు

వ॥ ఇట్లా వల్లికన్య యనన్య సామాన్యరూపరేఖావిలాసంబుల జ
జనకుల కానందంబుఁ గూర్చుచు నల్లారు ముద్దుగఁ బెరుగ
విద్యాభ్యాసోచిత వయస్కయైన ధనురాస్యాందు.

తే॥ ఎట్టిగుణవంతుఁడును తగి ♦ నట్టి యొజ్జ
పజ్జఁజదువక యున్న నే ♦ ర్పరియుఁగాఁడు
మానికము గౌరవార్హమై । యైనఁగాని

సానఁబట్టక కలుగునే । చాయ మిగులం.

క॥ తనయాభివృద్ధిఁగోరెడు
జనులకు వత్సలత మాన । నంబున నిడియెం
దును గఠినచిత్తుఁడుంబలె
నునికియె యర్హంబటంచు ♦ నుడువుదు రార్యుల్.

చ॥ ఎన్ని వ్రతంబులో సలిపి ♦ యీనిసుగుల్ గనినారమిట్టిలే
కన్నియ నొక్కవిద్యయని ♦ గాసిలఁ జేయఁగనేల యెంతయో
యున్నది చాలదే యనుచు । నూరకయుండుట లెస్సగాదు స
ర్వోన్నతిఁ గోరుమానవుల । కొయ్యనవిద్యగడించుటర్హమా.

సీ॥ కన్నులు గలిగియుఁ । గానఁగలేఁడు సుం
తయుఁదన్నుఁగనవచ్చు । నదులనెపుడు
వీనులుండియుఁగాని । వినిపించుకొనలేఁడు
పరులు వచించెడి । పలుకులింత
సత్వసంయుతములౌ । చరణములుండియు
నిలువీడి కదలలేఁడింతయేని
యన్నిపదార్థంబు । లారగింపఁగవాయి
యున్నను బలుకఁబోఁ । డొరులతోడ
నంధుఁడుఁబలెఁ నొరులసా ♦ యంబుఁగోరు
ధనముగలవాఁడు వాని నూ । తఁబడఁద్రోయ
వేచుకొనియుందు రెంతయు । వింతవారు
రోగినిఁబోలెఁ జుట్టును । మూఁగియెపుడు.

క॥ పరువంబధికారంబును
సిరి చదువమి యనెడునాల్గు । క్షితి నొకఁడొకఁడే
పొరిఁ జెట్టఁ గూర్చు నా నివి
పరగిన నన్నియును జెప్ప । వలయునె వేరన్.

తే॥ తనకువాత్సల్యమున్న నం । తయును దోఁచి
పెట్టఁదగుఁ జనువందగు ♦ నట్టిపట్ల
గఠినశాసనుఁడై యున్కి । కరము మేలు

కులముం బెంపొనరింపంగం । గోరునేని

క॥ తనయుండు చదువకయుండిన
జనకుండధమర్ణుండైన । సతిచెడుగైనన్
మనసీయకున్న మిత్రుండు
మనుజునకు సుఖంబు లేదు । మహిలోనెపుడున్.

చ॥ పరహృదయం బెఱుంగు బుధ । పక్షముం దాల్చిచరించు గౌరవ
స్ఫురణ వహించు సద్యశముం । బొందు శ్రుతీరిత ధర్మమూని త్రి
మ్మరు పరివారలెల్లరును । మన్ననంజేయం జెలంగు శాస్త్రముల్
గరము పఠించెనేని మోన । కాండగు మానవుం డెల్లయందునన్.

క॥ ధనమదసంభూతంబగు
ఘనతిమిరం బెట్టిదీ । కాంతులనైనన్
జనదిల గురూపదేశం
బను రత్నచ్ఛాయ లేక । యరయంగ నెందున్.

తే॥ కుంభగతదీపమట్లు ని । గూఢమగుచుం
దనయులందును జ్ఞానంబు । దాంగియుండు
సదుపదేశంబునన్ జేసి । సరగదాని
వెలువరించుట యహర్మా । ర్యులకు నెపుడు.

క॥ కరిరాజమునకు శంఖా
భరణంబుల్ బోలె ధాత్రిం । బ్రాజ్ఞుల బోధల్
పురుషునకు వదనశోభన్
గరము గలుగంజేయు నెల్ల । కాలంబరయన్.

తే॥ అక్షివిషయంబుగాని గో । ప్యమగు నెట్టి
యర్థమైనను దెలియంగ । నగును జ్ఞాన
నేత్రమున నక్కటతన విద్య । నేర్వందగును
విద్యనేర్వని జన్మంబు । వృథ ధరిత్రి.

చ॥ అరసి సమస్త । శాస్త్రముల నర్థిమెయిన్ బఠియించి సద్విసే
ర్వరియును శారునిందిత్రియతు । రంగచయంబును గట్ట లేడనన్
దొరతనమూని కోవిదుల । తోం జరియింపక సంచరించువాం

డరపడకుండ నేర్చునె స । దభ్యసనంబు లభింపకుండినన్.

వ॥ కావున నిక్కన్యకారత్నము నహర్నిశంబు నుపాధ్యాయునొద్దఁ జదివించుట యవశ్యంబు.

మ॥ ధనలుబ్ధుండును చంచలాత్ముఁడును వి । ద్యాహీనుఁడున్ క్రోధియున్
వనితాలోలుఁడు వ్యాధిబాధితుఁడు వి । ద్వద్వేషియున్ గర్వియున్
వినయాపేతుఁడు దుష్ప్రవర్తనుఁడు ను । ర్విన్ విద్య నేర్పంగఁ గూ
డని వారంచుఁ దలంచి ప్రాజ్ఞులిల వీ । డన్ జూతురవ్వారలన్.

తే॥ అనృతవాదియుకు బ । రాన్నభోక్తయుఁ గుటి
లుండుఁ గూటసాక్షి । దుండగీఁడు
కఠినచిత్తుఁడును వి । కర్ధనుండును గురు
త్వంబు నొందఁ దగని । వారుజగతి.

తే॥ పరులవంచించి జీవించు । పాలసుండు
పెరజనంబులయభివృద్ధి । వినిసహింప
లేనివాఁడును సద్బుద్ధి । లేనివాఁడు
తగరుపాధ్యాయపదము నొం । దఁగధరిత్రి.

చ॥ చదివినవాఁడువోలెఁ బెలు । చన్ నటియించుచు నప్రతిష్ఠకున్
బెదరక ధర్మచింతయు వి । వేకము వీడి నిజోదరార్థమై
యిది యుచితంబునాక చరి । యించెడు లోభికి సర్వసంపదా
స్పదమగు బోధ సేయఁగల । పద్ధతి యెట్లబ్బుఁ గంగనొనిలన్.

క॥ తనవాఁడను నభిమానం
బున నజ్ఞుని నదుపదేశ । ము సేయంగన్
బనిపెట్టరాదు తనది
వ్వైనె ముద్దిడఁ గాలకున్నె । వివరింపగన్.

తే॥ ఎచట వేశ్రమగల్గు । నచట సర్వజ్ఞత్వ
ముండు ననితలంచు । చుండు నరుఁడు
దిగినఁగాని లోతు । తెలియ నేరదుగదా?
యెట్టిధీరుఁడైన । నింతయేని.

చ॥ తనకభిమానమున్నెడఁ బ • దంపడి యెంతయొ యీయవచ్చుగా

కనయము కీర్తిసౌఖ్యముల । కాస్పదమై యలరారు విద్యఁజె
ప్ప నిపుణుఁడంచు మూర్ఖునెడఁ । భావము నిల్పఁగరాదు ధారుణిన్
దనపొలమందుఁ బుట్టెనని । తంగెడు మేయునె యెట్టివెఱ్ఱియున్.

తే॥ ఎద్దియే కారణంబున । నీద్యగుణుఁడు
తృణముగాఁ గన్పడినవానిఁ । దెలిసియున్
పదముఁ జేర్చుట యుచితమా । పద్ధతియగుఁ
బక్షపాతంబు కూడదెప్పట్లనైన.

చ॥ తనువులనిత్యముల్ సుతులు । దారయు చుట్టలు సేవకుల్ ద్విష
జ్జనములు చూచుచుండఁగనెఁ । సంపదలెల్ల నశించుచుంటఁదాఁ
గనుచును యోగ్యమాపథము । గానగలేక యయోగ్యయోగ్యుఁడం
చని యొకపక్షమూనఁ జను । నా బుధవర్యులకున్ దలంపఁగన్.

తే॥ స్వార్థపరుఁడుగాక । యనయంబు సద్గుణ
పక్షపాతమూని । పరులు స్వీయు
లనెడి భేదబుద్ధి । ననుసరింపనివాఁడె
శిష్యజనముఁ బెంపు । సేయనేర్చు.

చ॥ అలుగనివాఁడు శాంతుఁడు మ । హామతిమంతుఁడు సత్యవాది ని
ర్మలచరితుండరోగి బుధ । రంజనుఁ డుత్తమవంశసంభవుం
డలఘుకృపాన్వితుండు సుగు । ణాంచితుఁ డర్థిజనావనుండు శా
స్త్రలలితమూర్తియౌ నతఁడె । ఛాత్రులకున్ దయసేయు విద్యలన్

క॥ తనకన్న బిడ్డలన్ బలె
ననయము శిష్యజనులందు । నాదరమును బూ
నినవాఁడె సదుపదేశం
బొనరింపఁగ నర్హుఁడంచు । నడువుదురార్యుల్.

చ॥ తనకు శ్రమంబె యైనను ప । దంపడి యోర్చి పరోపకారముం
బొనరుపఁ జూచువాఁడు పరి । పూతచరిత్రుఁడు నిర్మలుండు ధ
ర్మనిరతచిత్తుఁ డీదృశుఁ డన । మానయశోవిభవాభరాముఁడౌ
ననఘుని జేరి శిష్యుఁడు ని । జాన్వయ వృద్ధి నొనర్చునెంతయున్

క॥ పరమార్థమె ముఖ్యంబుగఁ

జరియించుచు సకలభూత । సంచయమున నీ
శ్వరుఁడుండునను చుఁ దెలిసిన
గురునికడఁ జదువ సుగుణ । కోటిలభించుఁ.

వ॥ అని యనేకవిధంబుల సదసదుపాధ్యాయలక్షణంబుల నిరూపించి ధనురాస్యుండు రాజభక్తితత్పరుండును నభ్యస్తసకలవిద్యాచయుండును నిజపితృపరంపరాగతవిద్యాగురుండును నగు నొకవృద్ధవిప్రుని రావించి యర్ఘ్యపాద్యాదివిధులఁ బూజించి వినయవినమితగాత్రుండై సబహుమానంబుగా నిట్లనియె.

మ॥ అనఘా లోకగురుండవీవు భవదీయంబౌ కృపాదృష్టి నీ
ధనురాస్యుండు సమస్తవైభవము లొం । దంగల్గెవ్యాధాన్వయం
బున కాచార్యుఁడవీవకాదె యనిశంబుఁ నిన్ను సేవించి ధ
ర్మనియంతల్ ఘను లస్మదన్వయము వా । రల్ కీర్తిచేమించరే.

మ॥ చిరకాలంబు నిషాదపుంగవులు నిన్ ♦ సేవించిసౌభాగ్యవి
స్ఫురణన్ గాంచిరి మున్ను మాకులమునన్ ♦ సూరీంద్ర నీచెప్పు న
క్షరమే యక్షరమై యశోలతల ది । గ్ద్వారంబులన్ బ్రాకఁజే
యు రహిన్ ద్వాదృశులైన యా ప్తజనులెం♦దున్నారు మాకిద్ధరన్

క॥ ఈయుల్విఁ డొక్క మానిసి
యై యలరుట తావకీన ♦ మగు కరుణన్ గా
దేయనఘచిత్త నిర్మల
మై యొప్పెడు నీప్రభావ । మరయఁగ నెందున్.

క॥ స్కందవ్రతం బౌనచ్చుట
యిందుధరుని సేవజేయు ♦ టెల్లయెడల న
స్పందయశస్తుందిలది
గబ్బుందుడనైయుంట తావ ♦ కేచ్ఛన్ గాదే.

ఉ॥ మమ్ముగుతిఁ జినట్టి ♦ మంచిచెడ్డల కెల్ల
నీవయగుచు ధర్మ । నిపుణబుద్ధి
సంచరింతు వెపుడు ♦ సకలంబు నీయధీ
నంబె సల్పితిమి గు । ణాంబురాశి.

వ॥ అని పల్కి వల్లి నామహాభాగునకుఁ గాన్పించుచు.

క॥ ఈకన్నియ హిమగిరితన
యాకాంతకృపాప్తి నాకు ♦ నాత్మజయగుటన్
మాకులము ధన్యమయ్యె ని
రాకులత వహించె డెంద ♦ మవనిసురేంద్రా.

తే॥ ఏను శిష్యుండ నైనట్లె ♦ యీపె కూడ
శిష్యురాలగు మీకు నో ♦ క్షితిసురేశ
కనికరంబునఁ బుత్రి నే ♦ కరణి నింక
ధన్యురాలఁగఁ జేయుదో ♦ ధన్యచరిత.

వ॥ అని వచియించిన భూసురోత్తముఁ డాశబరపతిం గాంచి యిట్లనియె.

ఉ॥ అక్షయమోక్షదానచణుఁ ♦ డవ్యయమూర్తియు నైన యా విరూ
పాక్షుఁడు మీకు సేవ్యుఁ డన ♦ యంబు తదీయకృపార్ద్రులైన మీ
కీక్షితి లోపమొండు కల ♦ దే గుణవృద్ధుఁడ వీవెలుంగ వే
దక్షమఖారిఁ గొల్చి విశ ♦ దంబగు కీర్తి గడించు నంచొగిన్.

చ॥ వితతయశోవిశాలురు వి ♦ వేకధురీణులు విద్విషల్లతా
ప్రతతిలవిత్రకుల్ శబర ♦ రాజులు తావకవంశసంభవుల్
నతజనరక్షకుల్ ఘను ల ♦ నారతముల్ మము గౌరవంబుమై
హితులవలెన్ గనుంగొనియ ♦ యభీష్టములన్ బొనగూర్తురెంతయున్

క॥ మీయాశ్రయంబు కతన న
మేయసుఖావాప్తిఁ గాంచి ♦ మృత్యుంజయసే
వాయత్తచిత్తులమగుచు
నీయెడ నివసించుచుండు ♦ మిద్ధచరిత్రా.

తే॥ మమ్ముఁ గాపాడునట్టి భా ♦ రమ్ము మీది
జగతి నాబాలగోపాల ♦ ముగను మీకు
విద్య గఱపుచు మీక్షేమ ♦ వృత్తములను
గోరుచుండుటయెల్ల మా ♦ భారమనఘ.

క॥ చదివించుట మాధర్మవు

చదువుట మీధర్మమైవె ఘా । సంగఁగ సుకృతా
స్పదమై యసదృశమగు నీ
హృదయంబున సంశయింప ♦ నేటికిచెపుమా.

చ॥ ఇనుఁడు సహస్రహస్తముల । నేమరకెల్లతమంబు బాపున
య్యనలుఁడు సర్వభూతములకు । నాశ్రయుఁడై ధనముంబొసంగు వా
హినులుస్వలాభముల్ విడిచియే । ప్రవహించుచునుండుఁ గావునన్
మనుజుఁడుస్వార్థముల్ విడిన । మానమతిన్ జరియింపఁగాఁదగున్.
తే॥ తనకు నుచితమైన । ధర్మమ్ముఁ దప్పక
పరులకొఱకు పాటు । పడుట లెస్స
తనధనంబు విద్య ♦ యును నర్హులగువారి
కొసఁగఁడేని నిరయ ♦ మొందు నరుఁడు.

ఉ॥ ఈయఖిల ప్రపంచమునకు । నీశ్వరు నంశమునన్ జనించుటన్
బాయక ప్రాజ్ఞులెల్లరుఁ గృ ♦ పామయులై తగ భూతరాశికిన్
శ్రేయముఁ గూర్పనెంతు రటు । సేయఁ దలంపరయేని శూలికిన్
బాయనికిన్కఁ గూరిచిన । వారయి చింతలఁ గాంతురెప్పుడున్.
తే॥ ఎన్నిజన్మంబులందొ యే । హీనబుద్ధి
సుకృతమొనరించినన్ గాక । సూరివరుఁడు
తగినశిష్యునియందు వి । ద్యాధనంబు
నునిచి ధన్యుఁడు గానేరఁ । డనఘచరిత.

క॥ తనసంపాదించినవి
ద్యను నిష్కపటాత్ముఁడగుచు । నర్హుండగు శి
ష్యున కుపదేశించనిచో
జనియించును మూఢుఁడగుచు । శబరాధిపతీ.
తే॥ మామకార్జితపుణ్యసంపదను జేసి
నీతనయశిష్యరత్నమై । నెగడియుంటి
ధన్యమయ్యె నాజన్మ వి । ద్యయు ఫలించె
కమలజుఁడు కృతకృత్యుఁడై । కరముమించె.
క॥ ఇన తేజ ముచితసమయం

బున నగ్నిఁ జేరి మెఱయు । పోల్కి గురుఁడు నే
ర్పినవిద్య శిష్యునిఁ జెం
దినఁగాని యశంబు నొంద । నేరదుధాత్రిఁ.

తే॥ ఈమెయభివృద్ధిఁగాంచ నీ ♦ కెట్టికౌతు
కంబు కలుగునో నాకట్టి । కౌతుకంబె
కలుగుఁ గావున వేయుపల్కులను బల్క
నవసరంబేమి శబరశు । లాబ్ధిచంద్ర.

వ॥ అని యవ్విప్రపుంగవుండు నిరంతర ।కరుణారసార్ద్రహృదయుండై వల్లీపల్లవాధరి నిజయశోవృద్ధికరంబగు శిష్యరత్నంబని నిశ్చయించి యొకసుముహూర్తంబున బాహ్యోద్యాననిర్మిత విద్యాలయంబుఁ జేర్చి విద్యగఱపుచుండె నంత.

తే॥ విమలమణి దర్పణంబున । విశదమగుచుఁ
బ్రతిఫలించెడు రీతి సర్వమగు శాస్త్ర
జాతమావల్లియందున । సంక్రమించె
స్వల్పకాలంబునందె య ♦ నల్పమగుచు.

సీ॥ ఒకనిముసమయేని ♦ యూరకుండక యహో
రాత్రముల్ జదువు శా ♦ స్త్రంబు లెల్లఁ
జదివి యందలి రహ । స్యంబు లెఱింగి య
న్యులకు బోధించు ని ♦ ర్మలినబుద్ధి
బోధించి తద్ధర్మ ♦ ముల ననుష్ఠించుచు
నొరులనుష్ఠించెడి । సరణి నల్ప
సలిపి స్వజన్మంబు । సఫలమయ్యెనటంచు
గౌతుకానుభవంబుఁ । గాంచి మించు
మించి గురుకటాక్ష । మే యిట్టి శ్రేయోని
దానమనుచు గురుని । దైవముగను
గొలుచు వ్యాధకన్య । కోవిదు లెల్లరు
నబ్బురంబుఁ జెందు । నట్టి పగిది.

తే॥ గురుఁడు చెప్పిన పాఠముల్ । గొదువ లేక

కరతలామలకంబులు • గా గ్రహించు
జదివి యవ్వాన నొక్కయ । తురము నైన
మరువ దావల్లిబుద్ధిసూ । క్ష్మత యయారె.

తే॥ సారవత్ క్షేత్రపతితబీ । జంబు వోలె
వల్లి నేర్చిన శాస్త్రంబు । లెల్ల విశ్వ
తోముఖములయి యలరె సం । తోషవార్ధి
వీచికాటోపికల । వ్యాధ । విభుఁడు వెలయ.

తే॥ శుక్తిపుటమునఁ బడి శుద్ధ । మౌక్తికత్వ
మును వహించిన యల స్వాతి । చినుకులట్లు
లవలియెడసంక్రమించిన । వివిధకళలు
వినుతిపాత్రంబులగుచును । దనరె మిగుల.

క॥ రతనంబుకతనబంగరు
రతనముబంగారుకతన । రాజిలునటులీ
సతికతమున విద్యలు నం
చితవిద్యలకతన సతియుఁ జెలఁగె ధరిత్రిన్.

శా॥ సర్వజ్ఞుండగు దేశికోత్తమునిప । జ్జన్ జేరుటన్ జేసి వ్యా
ధోర్వనాథునిపుత్రి గాంచె సకల । ప్రోద్యత్కలాశాస్త్రముల్
గర్వోద్రిక్తుల నైనపండితులకె • ల్లన్ భీతి వాటిల్లె నా
సర్వోన్నత్యము జెంది మించు లవలీ । చంద్రాననన్ గాంచినన్.

చ॥ గురునితిరస్కరింపక ని । గూఢము లైనకళారహస్యముల్
నిరతి గ్రహించి సుంతయును । నేమము వీడక నైజధర్మమే
మరక నిషాదకన్య యస । మానమనీషఁ బఠించె నొజ్జయున్
గరము ప్రమోదచిత్తుఁడయి । గౌరవముం బొనరింప నెంతయున్.

చ॥ అమలచరిత్రుఁ డాద్విజుకు । లాగ్రణి నేర్చిననిద్య లెల్లను
త్తమముగుపాత్ర మొందినవ । దార్థములుం బలె సార్థకంబులై
యమరుట కెంతయో కుతుక । మంది కృతార్థుడ నైతి నంచుఁ జి
త్తమునఁ దలంచెవల్లియును । దద్దయుహర్షమునొందె నాత్మలో.

వ॥ మఱియు నాలవలీకన్య నిఖిలశాస్త్రజాతంబును గాంధర్వంబును

హస్తిశిక్షయు నశ్వహృదయంబును సమస్తకళలును నాముర్వే దంబును మంత్రప్రయోగోపసంహారంబులును విషాపహరణంబును కావ్యనాటకాలంకారంబులును బురాణేతిహాసంబులును సమగ్రం బుగ నేర్చి యనన్యసామాన్యపాండితీవిశేషంబున గురునంతవాని నైనం బూరికిఁ గొనని కౌశల్యంబున నుండెనంత.

చ॥ ప్రకటితచారుకీర్తియయి । భాసిలు నాత్మజఁగాంచి న్యాధనా
యకుఁడుపవిత్రమయ్యెఁ గుల । మంచుఁగుతూహలమందఁడయ్యెన
య్యకుటిలచిత్త కన్నివిష ♦ యంబుల సీడగువాఁడు సంభవిం
చకునికి నాత్మకెంతటివి ♦ చారము కల్గునో యంచుఁజింత చే.

క॥ తనయాననావలోకన
మొనరించెడుదాక యెంత । యో చింతల ము
న్గిన నాకానందములే
కినుమడి యయ్యెను విచార । మీమనవచ్చున్.

ఉ॥ ఎన్నితపంబులో సలుప । నీయమ పుత్రికగాలభించె నీ
కన్నియకింక నర్హుఁడగు ♦ కాంతుఁడునాకు లభించుటెట్లొయా
పన్నశరణ్యుఁడౌ హరుఁడ । పారకృపాసహితాంత రంగుఁడై
నన్నుఁగృతార్థునిన్ సలుపు ♦ నా? పెనువంతలఁ గుందసేయునా?.

చ॥ సకల కళాప్రవీణయయి । శారదనానుతిఁ గన్నదాని శ్రీ
లకుఁబదమౌచు లిబ్బులపొ ♦ లంతియనన్ జెలువారుదాని నీ
యకలుషచిత్తనే ఘనున ♦ కర్పణజేసి తరింతునో నిషా ;
దకులము కీర్తిఁగాంచునొ ప ♦ దంపడిలోగునొ నాకతంబునన్.

తే॥ వేల్పుదలవాయి మాయిలు ♦ వేలుపగుటఁ
గనికరంబున నీయమఁ । గాంచఁజేసె
నతని సంకల్పముడివోవు । నాయతండె
యహర్హుఁడగువానిఁ గూర్చుఁడా । యాదరమున.

వ॥ అనిధనురాస్యుఁడువల్లీపల్లవాధరకెల్ల విధంబుల దగినవల్లభుండేగతి లభించునొకో యని యనేకరీతుల విచారించుచుఁ బ్రపంచంబునన్ గలశబరాధిప కుమారుల నందఱఁ బరీక్షించియు నొక్కొక్కర

యందొక్కొక లోపంబేదియేని కలిగియుంటంజేసి ప్రయోజనంబు గానక తారకాసుర గర్వనిహంతయుఁ గ్రౌంచమదభేదియు భక్తవత్సలుండునగు షడాననుండె దిక్కుకాఁగలఁడని హృదయంబునకు సమాధానంబుఁ గల్పించుకొని యుండునంత మఘమాసంబు సమీపించుటయు వార్షికంబగు స్కందోత్సవ మొనర్ప నుత్సహించి పురంబునందెల్ల సాటంబంచి నంతఁ బౌరులు.

క॥ తిరునాళ్ళ దినములివి మం
దిరములిఁక నలంకరించి ♦ తిప్పురకవ్యాఘ్రే
శ్వరు మెప్పువడయఁగాఁదగు
శరజన్ముఁ డనుగ్రహించు ♦ సకలేప్సితముల్.

చ॥ కడచెనువత్సరం బిచట । స్కందమహోత్సవ మాచరించి యె
న్నఁడు మరలన్ బొనంగునొ పి । నాకిసుతోత్సవమంచు భక్తియే
ర్పడఁగుతుకంబునన్ జెలఁగు ♦ పౌరులకోరికఁ దీర్చినాఁడు నా
థుఁడు శటరేశ్వరుం డతని । తోరఁపుడెందము నెన్నశక్యమే.

క॥ కలియుగకైలాసంబన
నలరెడు సిప్పూరముఁ గన్న । లారఁ గనుఁగొనన్
వలెఁగాక చెప్పనలవియె
యలస్కందోత్సవము వేళ । నగు సంబరముల్.

తే॥ ఎట్టి సుకృతంబొనర్పక । యిప్పురంబు
జన్మభూమిగ సంభవిం । చదు ధరిత్రి
వరలు నేటేట స్కందోత్స । వంబుఁగాంచ
వేయుఁగన్నులు విలయువి । వేకమతికి.

చ॥ ఇనుఁడు సహస్రహస్తముల । నెంతయు లేఖరియై లిఖించుచో
ననఘుఁడు శేషుఁడాననస । హస్రమునన్ వచియించినన్ శ్రితా
వనుఁడగు కార్తికేయుని ప్ర । భావము నుంత కొఁటంతగాదనన్
మనుజుఁడు శక్తుఁడౌనె యస । మాన మహోత్సవమున్ నుతింపఁగన్.

మ॥ ఘనబాహాబలదర్పితాఖిలరిపు । క్ష్మాపాలకోటీర ర
త్ననికాయార్చిత పాదపద్ముఁడగు వ్యా । ఘ్రస్వామిసంపూర్ణ భ

క్తినగాధీశకుమారికాతనయుఁడై । తేయాన్వయానూనకా
ననవహ్నిన్ బ్రతివత్సరంబుఁ గొలుచున్ । స్కందోత్సవాభిఖ్యచే

తే॥ అనుచుఁ బౌరులు కౌతుకం । బునఁ జెలంగి
లలితరీతి మందిరముల ♦ లంకరించి
యుచితవేషంబులన్ దాల్చి । యుత్సవంబుఁ
గనుటకెప్పుడో యనువేడ్క ♦ కడలుకొనఁగ.

వ॥ మేఘాగమనంబభిలషించు చాతకసమూహంబట్లు వేచియుండి రంత ధనురాస్యందు కార్తాంతికోక్తముహూర్తంబు చేరువగుటయు బంధుమిత్రామాత్యకళత్ర పుత్రికాయుతంబుగ నవసరచమూసంతానంబుఁగొని బాహ్యోద్యానంబున నలరు సౌధంబుఁ బ్రవేశించె నంతనక్కడ.

ఉ॥ తారకజిన్మహోత్సవవి । ధానముఁ గన్గొను వేడ్కవచ్చు భూ
దారులు విశ్రమింపనుచి । తంబుగఁ గట్టిన సౌధరాజియున్
సూరివరుల్ వసింపఁదగు । సుందరమందిరముల్ నిషాదధా
త్రీరమణాభిజాత్యమును । దెల్పక తెల్పెడు నద్భుతంబుగన్.

క॥ తురగముల హేషలును బం
ధురతరకరిబృందఘీంకృ ♦ తులు మంగళవా
ద్యరవంబులు కలిసిన భూం
తరభాగమునన్ బ్రతిస్వ । నంబు చెలంగన్.

సీ॥ గుమిగూడి యొక్కచోఁ । గోర్కెదేవాంగజా
నపదులు హరుని గా ♦ నంబొనర్ప
గణికాజనం బొక్క ♦ కడనభినయకళా
కౌశలంబుఁ బ్రజకుఁ । గానిపింప
స్కందోత్సవంబిందుఁ ♦ గనుఁడని చిత్రకా
రు లొకటఁ జిత్తరు । వులను జూపఁ
గోవిదు లొకవంక । గూఢంబులగునిగ
మార్థముల్ శ్రోతల । కర్థిఁ జెప్ప
వందిమాగధులొకవంక ♦ వ్యాధవిభుని

సద్యశోగీత వితతి ను ♦ త్సాహ మలరఁ
జనువఁ జూపఱచూడ్కికి ♦ సంతసంబు
వఱలఁ జేసె నయ్యుద్యాన ♦ వనము మిగుల.

వ॥ అప్పుడు.

క॥ సురలు సుమవృష్టిఁ గురిసిరి
సురదుందుభులెల్ల మ్రోసె ♦ సురకామినులున్
గరము ముదంబున నాడిరి
శరజన్మమహోత్సవంబు ♦ సాగెడు వేళన్.

క॥ లలితవిపంచీశ్రుతిసం
కలితంబై పంచమంబు ♦ గతివ్యక్తంబై
యులరెడు కంఠస్వనమున
బలుమరు శరజన్ముఁ గుఱించి ♦ పాడుచు వేడ్కన్.

చ॥ హరగిరిజామనోమర పు ♦ రాంతకదీనశరణ్య పన్నగా
భరణ సమస్తభక్తజన ♦ పాలక బాలశశాంకశేఖరా
సరసిజసంభవాద్యమర ♦ సన్నుతపాదపయోజ మానిహృ
త్సరసిహాగ్రమందిర కృ ♦ శానురవీందువిలోచనా శివా!

మ॥ అనుచున్ బాడుచు నాడుచున్ సకలలో ♦ కానందకృత్పంచమ
స్వనమూకీకృతకోకిలాళియయి ప్రాంచత్తంత్రులన్ మించు తి
న్నని వీణెన్ బలికించుచున్ విమలగాం ♦ ధర్వంబు మూర్తీభవిం
చెనో యేమో యనవెల్గువాఁ డొకముని ♦ శ్రేష్ఠుండు పూతాత్ముఁడై.

క॥ అరుదెంచుటయును శబరే
శ్వరుఁడు వినతుఁడగుచు నర్హన్ ♦ సత్కారంబున్
బరగించి యుచిత పీఠిన్
దిరముగఁ గూర్చుండఁ జేసి ♦ స్థిరమగు భక్తిన్.

క॥ మునివర తావకదర్శన
మున ధన్యంబయ్యె వంశ ♦ ము పవిత్రుఁడనై
తిని పరసవేది సోకిన
నినుము సువర్ణమయి కాంచ ♦ దే గౌరవమున్.

క॥ ఊరక రారు భవాదృశు
లారయ నస్మాదృశుల గృ । హంబులకు జగ
త్కారణులు మీరు వచ్చుట
ప్రారబ్ధము లెల్ల సఫల । మగుఁగాదె యిలన్.

చ॥ అనవుఁడు నారదుండు శబ । రాధిప యర్హమ కాదె మీకు ని
ట్లని వచియించు టొక్కయెడ ♦ నైనను నిల్కడలేక యెల్లచో
ననయము సంచరించెదు మ ♦ హర్షులకున్ మిమువంటివారలన్
గనుటయు కాక వేరయొక । కార్యము గల్గునె ముజ్జగంబులన్.

తే॥ సత్యలోకము విడిచి కే । శవుని మ్రొక్కి
రజతభూధరమున నుడు ♦ రాజమౌళిఁ
గనులపండువు గాఁ జూడఁ ♦ గాంచి యిటుల
వచ్చినాఁడను స్కందోత్స ♦ వంబుఁ గనఁగ.

తే॥ ఎచట ధర్మమ్ముండు । నెచట దేవబ్రాహ్మ
ణోత్సవమ్ములు గల్గును । నుచితరీతి
నచ్చటఁ జేయుచుందు । నహర్నిశంబదియె సం
తసముఁ గూర్చు వ్యాధ । నాథ నాకు.

చ॥ కనుఁగొన లేదు నీ సలుపు ♦ స్కందమహోత్సవ మెన్న డేని నా
కనులకుఁ బండువయ్యె నన ♦ ఘాయిపుడింతటి వైభవంబు నే
జనపతి యొనార్పఁడు ప్ర ♦ శాంతము నీహృదయంబు నీకతం
బున శబరాన్వయంబు యశ । మున్ గని శాశ్వతమయ్యె నిద్ధరన్.

తే॥ తను ధనంబులు జీర్ణించి । నను సహించి
పరుల కానందము ఘటింత్రు । ప్రాజ్ఞు లవని
నొరుల సుఖదుఃఖములు తమ ♦ కొందు ననుచుఁ
దలఁపఁ డేని యతం డేగుఁ । గలుషపదము.

క॥ న్యాయైకదృష్టిఁ బ్రజలకుఁ
బాయని సౌఖ్యమును గూర్చి ♦ పరహితమునకై
కాయం బేని తృణంబుగఁ
జేయుట భూనాయకునకుఁ । శ్రేయ మొసంగున్.

శా॥ సర్వజ్ఞుండవు నీవు నీయెడల వా । త్సల్యంబుఁ జూపించు నా
శర్వాణీప్రియవల్లభుండు సకల । ధర్మభృన్మాన్యుల్ నీవనన్
గర్వంబున్ విడనాడి తావకకటా । క్షశ్రీకిఁ గప్పంబుగా
సర్వస్వం బిడనైనఁ జూతురట య । శ్రాంతంబు సుస్వాంతులై.

శా॥ ఈరాజ్యంబులు నీధనంబులును స్వా । మీ తావకీనోరు స
త్కారుణ్యంబునఁ గాదె కల్గెను జగ । త్కల్యాణమున్ గూర్చు మీ
కీర్తిన్ వచియించు టహమ్మెయ్యహం । బే సేయుచున్ ధర్మమున్
మీరల్ జూచెదు మర్త్యు లెప్పుడును మ్మా । నిస్తుత్యులే చూడఁగన్.

క॥ అనపత్యుఁడ నగు నాకీ
వనితామణి తనయ యగుట । వంశంబున కెం
దును లేని కీర్తిఁ గూర్చుట
యనఘా మీ కనికరంబు । నన కాదె యిలన్.

చ॥ అమలినబుద్ధి మీ రహర । హంబుఁ జరించుచు నుందు రెల్లదే
శములను గంటిరే సకల । శాస్త్రవిదుండయి కోవిదానురూ
పమున మెలంగుచున్ గలుష । పద్ధతిఁ బాపి నిజాన్వయంబు ధ
ర్మము నిల్పఁబెట్ట నేరిచిన । రాజకుమారకు నెందుఁ గానియున్.

చ॥ అనవుడు దేవమాని దర । హాసము మోమునఁ జెంగలింప నో
జనవర నీమనోరథము । చయ్యన నా కెటుఁ గంగ నయ్యె నీ
వనరుహనేత్ర కపూర్వుఁ డగు । వాఁడు చరాచరలోకజాలమున్
దనయుఁడు చేత నిల్పఁ గల । ధన్యుఁడు సుమ్ము సమానశక్తిచే.

తే॥ లలిత శుకవాణి యీయబ । లాలలామఁ
బరిణయం బాడఁ దగినవాఁ । డరయ నద్వి
తీయశక్తిధరుం డయి । తేజరిల్లు
యసముగలవాఁడు రాజమౌ । ళి సుతుఁ డధిప.

ఉ॥ నీసుకృతంబుకల్మిని జ । నించెను తల్లి సతీమతల్లి యీ
భాసుర కోమలాంగి చెయిఁ । బట్టుటకున్ దగువాఁడు దుష్టులన్
గాసిలఁ జేసి సజ్జనులఁ । గావఁగ నేర్చినవాఁడు దేవసే
నాసఖునంత వాఁడగు జ । నార్దనసన్నిభ భవ్యాధవల్లభా.

మ॥ బలగర్వప్రతిభవిష్ణు తారక లసద్బాహుప్రతాపాటవీ
ప్రళయాభీలకృశానుఁడై నమదమర్త్య శ్రేణి కోటీర ని
మణుల రత్నద్యుతి రాజితాంఘ్రియగుచున్ రాణించు సేనాని మా
అలనా లోకలలామకున్ జెలువుఁడై లాలించు నశ్రాంతమున్.

తే॥ అనుచుఁ బల్కి నిలింపమహర్షి యరిగె
వ్యాధపతియును స్కందోత్సవంబవిఘ్న
ముగ సమాప్తి యగుట నిజనగరమునకుఁ
జనియె సంతసమున బంధుసహితుఁ డగుచు.

వ॥ అట్లుజని ధనుదాస్యుండు నారద వచనవిశ్వాసంబున జగదీశుండగు షణ్ముఖుండు తనకల్లుం డగు నని యెంతయు నుబ్బుచు వల్లికతంబునఁ దనకులం బెల్ల ధన్యంబయ్యెనని యామెను మెచ్చుచు దేవబ్రాహ్మణారాధనంబులును సత్ప్రతిష్ఠాలవాలంబులగు ధర్మకార్యంబులును గావించుచుఁ దన కిలువేలుపగు కార్తికేయుండె యిల్లటపల్లుఁడగుట సంభవింప నున్నందులకుఁ బూర్వ జన్మార్జిత పుణ్యవిశేషంబె కారణంబుగ భావించుచు వివాహోచితప్రాయయగు పుత్రికారత్నము నవహుకాండగు మహాసేనునకిడి ధన్యుఁడు కాఁగల సమయం బెప్పుడా యని వేచి యుండె. లవలియుఁ దన శయనాగారంబునఁ జిత్రింపఁబడి యున్న స్కందవిగ్రహంబు ననేక విధంబుల భక్తియు గారవంబును ననురాగంబును రెట్టింప సేవించుచుండె నని పలికిన మహర్షు లవ్వలికథావిధానంబు గూడ నానతీయవే యని యడిగిన మరల సూతుఁ డిట్లనియె.

క॥ రసవత్కవి కావ్యనిబ
ద్ధ సదమల యశోభిరామ త్ర్యంబక విమలాం
ఘ్రి సమారాధన తత్పర
ప్రసవాయుధ సదృశరూప ప్రశమితతాపా.

సీ॥ ఏమహామహుఁడు శ్రీ ♦ వేమనారాధ్య వం
శాబ్ధికిఁ బూర్ణ శ ♦ శాంకుఁడయ్యె
నేతల్లి సావిత్రి ♦ కెనయై బుధుల్ మెచ్చ
మహిని బాతివ్రత్య ♦ మహిమఁబూనె
నట్టి నందయకు గా ♦ రమకు ద్వితీయ పు
త్రుండఁ గౌండిన్య గో ǀ త్రుండ దక్షి
ణామూర్తికిని శివా ǀ నందునకు సోద
రుండఁ గూరిమి య ǀ గ్రజుండ సుబ్బ
నార్యునకుఁ బౌ ǀ త్రు డను మదీయమయి యలరు
నట్టి వల్లీపరిణయ కా ♦ వ్యంబునందు
నమలమగు తృతీయా ǀ శ్వాసమయ్యె దీని
సతము రక్షించుఁగావుతఁ ♦ జంద్రమౌళి.

శ్రీ శివాయనమః

వల్లీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క॥ శారద నీరద పారద
నారద నిభ కీర్తి యాది ♦ నారాయణాసం
జ్ఞారాజిత సుగుణగణో
దారా గౌతమ సగోత్ర ♦ తత్త్వవిచారా.

తే॥ అవధరింపుము శ్రవణేంద్రి । య ప్రవేశ
మాత్ర విగతాన్య హేతు సం । ప్రాప్త దుర్భ
రవ్యథను రసవత్కవి ♦ ప్రకర జీవి
క యగు వల్లీపరిణయ మను ♦ కథను వేడ్క.

వ॥ అఘటన ఘటనా సమర్థుఁడగు సుమనో మహర్షి యట్లు ధనురా
స్యుని వీడ్కొని వల్లీవృత్తాంతంబు గిరిజానందనున కెఱింగించు
నుత్సాహంబు పెంపున నరణ్యంబులఁ గడచి తనముందర.

ఉ॥ అంబరచుంబి శృంగనిచ ♦ యంబయి సానుసరజ్ఝరీతరం
గాంబు కణాభిరామ మయి । యల్పసరో జలజ ధ్వనద్విరే
ఫం బయి దృశ్యమై యలరు । పర్వతముం బరిపూర్ణ సంజ్ఞకం
బుం బొడఁగాంచి సంతసముఁ ♦ బొందెను మర్త్యమునీంద్రుఁ డెంతయున్.

తే॥ పెన్నిధిని బొడఁ గాంచిన । పేద వోలె
నన్నగంబు దర్శించి మ ♦ హర్షి వరుఁడు
కౌతుకము చెంగలింప న । ఖండ మగుచు
నాత్మజని ధన్యతమ మయ్యె । ననుచుఁ దలఁచి.

క॥ పరిపూర్ణ శుభాస్పద మిదె
పరిపూర్ణ నగేంద్ర మిట ని ♦ వాస మొనర్చున్
బరిపూర్ణ దయామయుఁడగు
శరజన్ముఁడు భక్తలోక ♦ సంరక్షణార్థై.

మ॥ కననౌనయ్యదె గోత్రభిత్ప్రముఖ లే । ఖాసంచయుం బద్రిజా
తనయాలోకన కౌతుకంబు మెయి న । ద్యద్రత్నహారంబులున్
వినుతానేకసువర్ణ భూషణములున్ । వేఁగొంచు నొక్కొక్కరే
చనసుంకించుటయహా మేయిపుడు క్రౌం । చధ్వంసి దర్శింపఁగన్.

క॥ చిరకాల మయ్యెఁ గరుణా
కరుఁడగు శరజన్ముఁ గాంచి । క్రతుభుక్పతిమం
దిరమునను దేవసేనా
పరిణయ మగునట్టి వేళ । భక్తిదలిర్పన్.

క॥ విదుషీమణి యగువల్లీ
సుదతికతన మరల నేఁడు । చూచెద మోక్ష
ప్రదుఁడగు షడాస్య సుకృతా
స్పద మయ్యెను మామకీన । జని పరికింపన్.

వ॥ అని సంతసంపడుచు నమ్మునిచంద్రుఁడు మెల్లమెల్లన నయ్యచలం బధిరోహించి.

ఉ॥ అన్నగ శృంగ భాగమున । యందు లపస్మణి మందిరంబులో
నున్నత సింహపీఠి సుర । లూడిగముం బొనరించు చుండనా
పన్న శరణ్యుఁడై కలుష । పర్వతవజ్రమునై చెలంగు నా
పన్నగ భుక్తురంగుని కృ । పామయు స్కందుని గాంచె వేడ్కతో.

వ॥ అట్లు గాంచి పరమానంద కందళిత హృదయారవిందుఁడై.

ఉ॥ కనుగొంటిన్ బరిదృశ్యమాన సకల । క్ష్మాచక్ర రక్షా కళా
వసతిన్ దుర్జయ దానవ ప్రకర శుం । భద్బాహు శౌర్యాగ్ని జీ
వనదున్ నిర్జర లోక వల్లభ సుతా । వాంఛా ప్రదున్ లోక పా
లనదక్షున్ గిరిజా ప్రియాత్మజుని లీలావిగ్రహహున్ స్కందునిన్.

సీ॥ కనుసన్నలన్ బిల్చుఁ । గనికరంబున దర్శ
నార్థులై యరుదెంచు । నట్టి మునులఁ
దలయూఁచి రప్పించు । దానవ బాధావి
గహిత బృందారక । వ్రాతములను
దరహాసమునఁ గాంచు । సురకామినీ కృత

క్రమ నృత్యంబుల । గారవించి
చెవి యొగ్గి యాలించు । శ్రితజన ప్రార్థనల్
కరుణారసార్ద్రి హృ । త్కమలుఁ డగుచు
నందికేశ్వరాసీత పి । నాకపాణి
సముచితాశీస్సులకు । నమస్కారశతము
సలుపు లోకైక వీరుఁడా । షణ్ముఖుండు
ధన్యుఁడ నయితి నాతని । దర్శనమున.

క॥ అనుకంపాసహితుఁ డగుచుఁ
గనుగొను చున్నాఁ డెవండు । గతజన్మమునన్
ఘనతప మొనరించెనొ యొ
య్యనఘుని కృప కహర్నుఁడగుట ♦ కద్భుతమయ్యెన్.

వ॥ అని యనేకవిధంబులఁ దలంచుచు మెల్లమెల్లనఁ దారకాంతకుని డాయఁగ జని.

చ॥ సకల చరాచరంబయిన ♦ జంతుసమూహము సృష్టిఁజేయు బ్ర
హ్మకె ప్రణవార్థమున్ దెలిపి । మాన్యుఁడవైతి జగాముగండ తా
వక చరణాంబుజాతముల ♦ భక్తి భజించెడివారి కెల్ల నీ
వ కద శరణ్యమో యమర । వైరి కులాంతక దీనరక్షకా!

క॥ సౌందర్యవిజిత మన్మథ
బృందారకశరణ దైత్య । పృతనాంతక సం
క్రందన తనయావల్లభ
వందన మిదె క్రౌంచగర్వ । వారణ దేవా!

తే॥ అనుచు సాష్టాంగ మెఱగిన ♦ నమ్మహర్షి
తల్లజుని గాంచి కరుణార । సోల్లసిత మ
నస్కుఁ డగుచును పార్వతీ । నందనుండు
మృదుమధురవాక్ఫణితి బల్కె । నివ్విధమున.

తే॥ కుశలమే గద నీ కెట । కుఁగ జనంగఁ
దలఁచి యిటు చనుదెంచితో ♦ ధన్యచరిత
చాలదినములు కడచె నీ । జాడ దెలసి

యొందు భ్రమ్మరుచున్నాఁడ । వింత తడవు.

క॥ నిరతంబు లోకచో నిలువక
చరియించుచు నుందు వెల్ల । జగములయందో
పరమర్షి శ్రోత్రవిషయము
లరయువు గా యేజగంబు ♦ నందించుకయుఁ.

క॥ కారణము లేక యెన్నడు
చేరవు మానిలయమున క । శేషజనంబుల్
నీరాక కోరుదురు బ్రం
దారకముఖ్యుఁడవు నారద । దముని ప్రవరా.

తే॥ మాకుహితుఁడవు నీవు నీ ♦ రాక సుంత
తడవగున యేని తోఁచక । తావకీన
మార్గమునె కనుచుందు మ ♦ మానుషప్ర
భావుఁడవు నీవు దేవర్షి ♦ వర్య యెపుడు.

చ॥ అనవుడు మాని భక్తివిన । తాంగుఁడునై తగ భద్రభాష్పముల్
కనుగవ నాక్రమింపఁ గర । కంజయుగంబు మొగిడ్చి దేవ నీ
కనికరమే కదా సకల । కామ్యముల౯ సమకూర్చు నట్టిచో
మునులకుఁ ద్వత్కృపాహర్షులకు ♦ మోదమె కాక కొఱంత కల్గునే

మ॥ అనఘా యెప్పటియట్ల యీశ్వర పద । ధ్యానామృతాస్వాదనం
బున నుత్సాహము ముమ్మరింపఁగ మది౯ ♦ భూలోకమందు౯ జరిం
చి నిజస్థానముఁ జేరఁబోవుచు సునా । శీరప్రతాపాఢ్యుఁ డా
ధనురాస్యుండను వ్యాధకాంతునొకని౯ ♦ దర్శించితి౯ వేడ్కమై.

ఉ॥ ఆతఁడు శైవలోకమణి ♦ యై యనయంబు నయంబుఁబూని లో
కాతిశయాళువై భవము । నందుచు నాత్మకులాహ౯ధర్మముఁ
జేతముఁజేర్చి సద్గుణవి । శిష్టుఁడునై భవదీయ పాదకం
జాతముల౯ భజించు నర । సంబగు వృత్తిఁ జరించు నెంతయు౯.

తే॥ అతనికూఁతురు లావణ్య ♦ వతి సమస్త
సుగుణఖని సూరిలోక సం । స్తుత చరిత్ర
వల్లినాఁ దగునది యన । వద్యహృద్య

శాస్త్రసర్వస్వమన నొప్పు । చంద్రవదన.

ఉ॥ ఆరమణీలలామమను । జాంగనయై జనియించెఁ గాని బృం
దారకకాంతలందును గ । నంబడ దట్టి సమస్త సద్గుణా
ధార, విరించి పూన్కిమెయి । దానిని సృష్టిఁ బొనర్పఁబోలు సా
ధారణసృష్టిగాదు వసు । ధాధర గర్వవిభేదనక్షమా.

ఉ॥ ఆసుగుణాలవాల తమ । కన్నివిధంబుల ధర్మపత్నియై
భాసిలుఁగాత మంచు విధి । వ్రాయుటయే నిజ మట్లుగానిచో
నీసకలప్రపంచమున । నెందును వల్లికి నర్హుఁ డన్యుఁడే
డీ సరసీరుహాసనుని । కృత్యము సార్థకమయ్యె నీయెడన్.

క॥ ఆవనజాననకుందగు
దీ వాచంద్రముఖి నీకు । నిల్లాలయి సం
భావింపఁ దగును లోకశు
భావహమగు మీ వివాహ । మూర్తార్తిహరా.

వ॥ అని వచియించు నారదువచనంబుల సావధానంబుగ నాలకించి సేనాని కించిద్ధ్యాననిమీలితలోచనుండై శిరఃకంపంబుఁ గావించి తక్కుఁగలవారి యథాస్థానంబుల కరుగ ముదల యొసఁగి బ్రహ్మమానసపుత్త్రుఁడగు నమ్మునిపుంగవుఁ గాంచి దరహాసంబున నిట్లనియె.

శా॥ ఓవాచంయమివర్య నీపలుకు మా । కుత్సాహముం గూర్చె నేఁ
డే వల్లీసతి డాయఁబోయి భవదీ । యేష్టంబు సిద్ధింప రా
జీవాక్షిన్ సతిఁగా గ్రహింతును జగ । చ్ఛ్రేయంబు సంధింతు సం
భావింతున్ శబరాన్వయంబును మది । త్వన్నాథుఁడు ప్పొంగఁగన్.

క॥ అని పలికి కార్తికేయుం
డనుకంపాసహితుఁ డగుచు । వ్యాధాంగనకై
కొనియెడు నుత్సాహము నె
మ్మనమున ముమ్మరము గాఁగ । మంజులరీతిన్.

మ॥ ప్రతిపక్షోద్ధుర బాహువిక్రమ తమో । భాస్వద్ధనుర్బాణ సం
తతితోఁ గోటిరతీశ సన్నిభల స । ద్గాత్రంబుతో సంతతా

క్షితరక్షాపటు బాహుదండములతో ♦ శ్రీమించు నెమ్మోముతో
క్షితినాథోత్తముఁడై బయల్వడియె నా ♦ సేనాని కాంతార్థియై.

తే॥ అటుల రాజవేష ♦ మవధరించి నిషాద
కన్యఁ గొనెదు వేడ్క ♦ కడలు కొనఁగఁ
బార్వతీసుతుండు । పయనం బొనర్చె నో
క్కండ భీకర మగు । కాననమున.

వ॥ అట్లు పయనంబొనర్చి కతిపయ ప్రయాణంబులఁ బరిపూర్ణపుర సమీపారణ్యంబుఁ జేరి యందొక్క క్రీడావనంబుఁ దర్శించి తన మనంబున.

తే॥ వివిధ కమ్రలతా పరి । వేష్టితంబు
లంబమాన కుసుమగుచ్ఛ । లాలితంబు
సదమలం బల్లదియె నికుం ♦ జంబు దాన
నించుక వసించి చనియెద ♦ నింతికొఱకు.

తే॥ లలిత సహకారపల్లవం । బులను మెక్కి
కర్ణపేయంబుగాఁ గఁబి । కం బొకండు
కూయుచున్నది తనజోటిఁ । గూడి యదియె
యీసుశకునంబు నాకు మే । లే యొసంగు.

తే॥ మీననేత్ర పంక । జానన యావర్త
నాభి ఫేనహాస । నవ్యహంస
యాన కొలఁకుపొలఁతి । యదె భృంగఝుంకార
మూలమునను నాకు । ముదముఁ గూర్చు.

చ॥ ఒకవిరహార్తహంసి యదె।యొయ్యన నాథునను గ్రహాంబుఁ గో
రి కమలపత్రపాత్రమున।వ్రీడ యొకింత తొలంగఁ ద్రోసి పూ
నిక బిసఖండసంతతుల । నిల్పి ప్రియుం డిఁకనైన రాఁడదే
మొకొ యనికూయుచున్నయది।మోహము గెల్వఁగ శక్యమే యిలన్.

చ॥ అలరెడు జాజిమొగ్గలను । నబ్రఁపు లేనగ వొప్పఁ జిల్కకూ
నల నునుపల్కులన్ మృదుని।నాద మెలర్ప వనాంగనాలలా
మ లలితపల్లవాంఘ్రుల న।మంచిత మియ్యెడ విశ్రమింపుమం

చెలిమిని నన్నుఁ బిల్చు నిది । యే కద యుత్తమధర్మమౌ నిలన్.

తే॥ అనుచుఁ దలఁచుచు నుత్సాహ । మున షడాస్యుఁ
డొక్కపొదరింటినడుమఁ గూ । ర్చుంచి వేడ్క
మెల్లమెల్లనఁ బవమానుఁ । డుల్లమలర
నుపచరింపఁగఁ జూచుచు । నుండెనపుడు.

చ॥ అనిమిషమానివాక్యముల । యందలి గౌరవమే ప్రధాన సా
ధనముగఁ గామదేవుఁడె ని । దానముగాఁ బెలుచన్ దినక్రమం
బున నభివృద్ధిఁగాంచు నవ । మోహము చిత్తమునాక్రమింపఁగా
ననయము తారకాంతకుని । యందున లక్ష్యమునిల్పి యెంతయున్.

తే॥ అన్యకార్యాభిరతి విడ । నాడి మనసు
కార్తికేయునియందె ల । గ్నం బొనర్చి
యతని కృపయెప్డు కలుగునో । యనుచు వేచి
యున్న లవలీలతాంగి తా । నుబుసుపోక.

క॥ అనుకూలవతియగుచుఁ దన
మనమున వరించు నొక్క । మానినితోడన్
జనుదెంచెను క్రీడావన
మున విహరింపంగఁ గోరి । ముదమెసలారన్.

తే॥ అటులఁ జనుదెంచి వల్లీల । తాంగి సంత
సంబు దైవార నచటఁ గాం । చనలతికలఁ
దరుణసహకారములను బం । కరుహములను
గనుగొనుచు విహరించుచుం । డెను చెలంగి.

చ॥ అమలమనస్కయైన చెలి । యాసతిఁ గన్గొని నర్మగర్భవా
క్యముల వచించు నిట్లు వని । తా కను మివ్వనలక్ష్మి ముగ్ధయై
భ్రమదలినీలవేణి యయి । బంధురగుచ్ఛనతాంగయై సరో
జమృదుపదాఢ్యయై యల వసంతసమాగమకాంక్ష నొప్పెడున్.

క॥ కనుమదియె చంద్రముఖి కాం
చనవల్లిక తనకు నుచిత । సహకారాలం
బనము లభింపమిఁ బొడమెడి

వనటకతన నేమొ చపల। భావము జూపున్.

తే॥ బందిగురివెందతీవెచ। ప్పరమునందుఁ
దనమనోహరుఁ గూడియెం♦తయు ముదమునఁ
దీవెయూయల నూగెడి। పావురంబుఁ
గంటివే జలజానన ♦ కన్నులలర.

క॥ మదనోద్దీపక మివ్వని
కెద భయపడ కేలవచ్చి ♦ తీవని కలికా
రదనయగు కుందలత యదె
సుదతీ నిను నవ్వునట్లు ♦ చూడంగదగున్.

చ॥ అనవుడువల్లి దానిఁగని ♦ యానవు మాటలు పెక్కునేర్తువే
వినుచు సహింపవచ్చునె వి। వేకవతీమణి వైన కన్నెకీ
వను పరిహాసవాక్యము ల♦యారె యెఱుంగవా ప్రొత్తదానవే
తనువులె వేరుగాని మన। తత్త్వము వేరగునా తలంపఁగన్.

వ॥ అనిన నెచ్చెలి దరహాసంబు భాసురంబుగా నిట్లనియె.

చ॥ కనలకు మమ్మ నన్ను నవ। కంజవిలోచన రాజబాభరం
బునకు ముదంబుఁగూర్చు తలఁ♦పుంగొనియల్లదెభృంగియోర్తుపూ
చిన యొకమల్లెతీవెకడఁ। జేరి మరందముఁగ్రోలి ఝుంకృతి
ధ్వని యొనరించుచున్నయది। ప్రౌఢగదా కనుగొమ్మ మెల్లనన్

చ॥ అనవిని వల్లి యిట్లనియె। నల్లదె కాంచితె కీరరాజమున్
దనప్రియురాలి చేష్టలను ♦ దద్దయుఁ గన్గొనువేడ్క మోహమున్
బెనువలయందుఁ జిక్కుకొని। పేశలపర్ణపుటాంతరాళమున్
మనకిఁ గఁ జూచుచున్నయది। మారునిశక్తి యనల్పమౌఁగదా.

తే॥ అనుచుఁ బలువిధముల। నన్యోన్యముగ మాట
లాడుకొనుచు వికసి। తాంబుజములఁ
గుందగోరకముల। గోరంటపువ్వులఁ
ద్రుంచుచుండి రంతఁ ♦ గ్రౌంచభేది.

తే॥ మనసు నిలుపలేక। మానినీలావణ్య
మునకు వశ్యుఁడగుచు। ముప్పిరిగొను

కౌతుకమున శబర । కాంత నెంతయుఁ గను
లారఁ గనియుఁ దనివి ♦ తీరకునికి.

మ॥ అళినీలాలక కన్నుఁదోయి యనురాగాపూర్ణమై శాంతమై
వలపుం గూర్చు మనోజబాణమయి తీవ్రంబై మనోవేదనం
గలిగించుం విపరీతధర్మముల కేకస్థానముం గూర్చినాఁ
డలఘుం డంగభవుండు తన్మహిమ మేలా చెప్ప శక్యంబగుం.

చ॥ వెలఁదులమిన్న నెన్నడుము ♦ విష్ణుపదంబు కుచద్వయంబు ని
ర్మలమగు నీశ్వరాలయము ♦ బ్రహ్మపదంబు ముఖంబు కొప్పురా
జిలు సుమనఃపదంబు సర । సీరుహలోచన సర్వదేవతా
వళిని భజించు పుణ్యము న♦పార మొసంగదె తన్నుఁ గొల్చినన్.

ఉ॥ అంగనవాడిచూపుల న । హాయమునన్ మదనుండు లోకమె
ల్లం గెలువంగ నేర్చి తన । లావె యటంచుఁ దలంచి యాత్మను
ప్పొంగు ననంగుఁ డాతఁడొక ♦ పూరుషుఁడే మధువాని పోలు నా
భృంగచయంబు యోధతతి । యే కుసుమంబులు వాడికోలలే.

చ॥ పొలఁతుక మోముఁదమ్మిపయి । మూఁగి మరందము నానుపూన్కిమై
నళులు ధ్వనించి గంధఫలి । యన్ భ్రమ నాశికఁ గాంచి భీతిచే
నల రేడు వేణిఁ జేరి యట ♦ నన్నియు సంపఁగిమొగ్గ లాట నెం
జిలిఁగొని పారుచున్నవవె ♦ చేడియసోయగ మెంచశక్యమే.

ఉ॥ శారదచంద్రచంద్రికల । సౌరు హసించెడి లేతనవ్వు పొ
ల్పారెడు మోముఁదమ్మికొక । యబ్బురఁపుం జిగిఁగూర్ప నెచ్చెలిన్
జేరి సుధాసఖంబులగు । నెయ్యఁపుఁ బల్కులఁ బల్కుచున్న దా
రా రుచిరాంగితోఁ జెలిమి । యబ్బిన ధన్యుఁడఁ గాక యుండునే.

తే॥ తనయొనర్చిన లోపముల్ । దలఁచి తలఁచి
వాని దిద్దుకొనన్ గోరి పద్మయోని
యుత్తమద్రవ్యములఁ గూర్చి । తత్తరపడ
కంగనామణి సృష్టిసే । యంగఁ బోలు.

చ॥ తరుణిగురించి దేవముని ♦ తల్లజుఁ డాడినపల్కులెల్ల ద
బ్బరలనుకొంటిఁగానిమెల । ప్రాయపుఁ గన్నియుఁగూర్చి చెప్పగా

గరమసమర్థుఁడయ్యె ముని । కాంతుఁ డటంచును దోఁచె నిప్పుడీ
సరసిరుహాక్షిఁ గైకొనుట ♦ సర్వవిధంబుల నాకుఁ శ్రేయమా.

చ॥ జలరుహచారునేత్ర తన । చక్కఁదనంబు ను పాయనంబు గా
సలిపి యుదారభావము ప్ర ♦ శస్తముగా ముదముం బొనర్చె. నీ
చిలుకలకొల్కికిన్ బదులు । సేయుట ధర్మము గాన మత్తనూ
విలసనముం గనుంగొని య ♦ భీష్టము సెందెడుఁగాత కాంతయున్.

వ॥ అని తలంచి మహాసేనుం డవ్వరారోహకుఁ దన్నుఁ గనఁబరచు వాఁడై యొకచేఁ గోదండమును మరొకచే నిశితంబగు బాణంబును డనయోధాగ్రేసరత్వంబుఁ బ్రకటింప నన్నికుంజంబు వెలువడి వారిన్ దరిసి యిట్లనియె.

చ॥ కువలయనేత్రలార కను । గొంటి రెభద్రగజం బొకండు శా
త్రవగహనాగ్నియై కరము । రాజిలు మామకబాణసంతతిన్
దవిలి సహింపలేక విపి । నంబునఁ బారుచు నీపథంబునన్.
జవమున వచ్చె నాగజము ♦ జాడ నెఱుంగుదు రేని తెల్పరే.

క॥ అని వేదండవ్యాజం
బునఁ గుహనాభూమిపాల । పుత్రుండగుచున్
జనుదెంచిన శరవణభవుఁ
గని వనితలు సంభ్రమంబు । కడలుకొనంగన్.

క॥ సుడిగాలితాఁకునన్ ద
ల్లడపడియెడిలేత తీవె । ల విధంబున న
ప్పుడు కరము కంపమొందిరి
పుడమిపతులరాక భయము । పుట్టించుఁ గదా.

వ॥ సహజగాంభీర్యాది సద్గుణాలంకృతయగు వల్లీదేవి యొక పోక మ్రాకుచాటునఁ జేరె నంతనామెచెలి యా పురుషోత్తమునిఁ గాంచి యిట్లనియె.

ఉ॥ స్వైరవిహారలోలలగు । చంద్రముఖీమణు లున్నచోటికిన్
తీరున రాఁబనేమి యిది । ద్వీపులకున్ జరియించుతావె శృం
గారవనంబు ఘోరవనిగాఁ గనుపట్టెనె పూవుఁదీవెలన్

గీరములన్ బికంబులను ♦ గేకులఁ గాంచి యెఱుంగనైతివే.

క॥ అంతఃపురవాసినులగు
కాంతల నిటు బల్కరింపఁ । గాగజమిషచేఁ
బంతమున వచ్చితివి భూ
కాంతుఁడు మాతేఁడు వినిన । గనలునుగాదే.

వ॥ అని నర్మగర్భంబుగ వచించి వివేకవతియగు నక్కాంత మఱి
నిట్లనియె.

తే॥ ఉర్వినాథ తావ । కోద్దేశ మేమైన
నగును గాక మాకు । నతిథివైతి
విచట విశ్రమించి । యివెరసాలఫలంబు
లారగించి పోఁగ । దయ్య యిపుడు.

తే॥ అనుచు వినయంబు దోఁచు కాడ । నబ్జవదన
యామ్రఫలఖండములు మంచి । యరటిపండ్లు
గోస్తనీరసము నొసంగఁ । గొని నృపాల
వర్యుఁ డట్లని పల్కె న । వ్వనితతోడ

చ॥ జలజదళాక్షి మీసుగుణ । సంపద యేరికిఁ గల్గు తేనియల్
జిలికెడి నీమృదూక్తులకుఁ । జెందితి సంతస మింక నేల యీ
ఫలములు పంచదారలును । ప్రాజ్ఞున కాదరవాక్య మొండు కా
వలయును శాశ్వతంబులె యు । పాయనముల్ పదివేలు చూడఁగన్

తే॥ పిన్నవారలయ్యుఁ ♦ బెద్దవారలు వోలె
సుగుణగణము గల్గి ♦ పొగడఁ దగిన
వారు మిమ్ము వంటి ♦ వారల దర్శించి
కనులు సార్థకములు ♦ గావె జగతి.

మ॥ నను రాజన్యకిరీటకోటి విలస ♦ న్నానావిధానూనర
త్నని కాయద్యుతిరంజితాంఘ్రి యగు భూ । నాథున్ గజం బొక్కఁ
వ్వనికిన్ గైకొనివచ్చె దానికతనన్ । బద్మాక్షి మీదర్శనం
బును సల్పన్ గలభాగ్య మబ్బె నయనం ♦ బుల్ ధన్యతన్ బొందగ

సీ॥ అనివచియించెదు । నవసరంబున వ్యాధ

కన్యాలలామ భూ ♦ కాంతుని గని
యఖిలపూజ్యుండగు ♦ నాతని కానమ
యానుకూలంబుగ సహర్షరీతి
హృదయమర్పణఁ జేసి ♦ యిక్షుశరాసన
సాయక బాధిత ♦ స్వాంతయగుచు
నిందుకరస్పర్శ ♦ నెంతయు వికసించు
కుముదంబువోలె సంకోచము విడి
యీమహాభాగుఁ డేదేశ ♦ మేలువాఁడొ
యన్నివిధములఁ దగినట్టు ♦ లున్నవాఁడు
కరిని వెదకుచు వచ్చెనో ♦ కాక నన్నుఁ
దోయిలిగఁ గొనవచ్చెనో ♦ తోఁచదయ్యె॥

చ॥ అతనుఁడురూపహీనుఁడు శ♦శాంకుఁడు సాంకుఁడు చైత్రుఁడన్ననో
ఋతువిభవంబుఁ బట్టి యలరించును ప్రాణిచయంబు నీతనుం
డతులతనూవిలాసయుతుఁ♦డై యకలంకుఁడునై యజస్రదీ
పితవిభవాభిరాముఁ డయి ♦ ప్రీతిని గూర్చును ప్రాణికోటికిన్.

క॥ అనుకంపానిధి వోలెన్
గనుపట్టు నితండు మామక మనోధనముం
గొనినాఁడు చూచుచుండం
గనె యెంతటి చతురమతియొ ♦ గద వీఁడరయన్

తే॥ శాంతమైనమోము చల్లనిచూపులు
నమృతబిందులొలుకునట్టి పలుకు
లనుభవింపఁదగినయట్టి రూపము వీని
యాభిజాత్యమెఱుగునట్లు సేయు॥

తే॥ చూడదగినవాడు సోయగంబుగలాడు
కనికరంబుపట్టు ఘనుఁడితండు
మన్మనోరథంబు మదనాగ్నిసాక్షిగ
దీర్పకున్న వేరు తెఱవుగలదే॥

ఉ॥ కాంచనచారుగాత్రు డరిఖండనపండితుడీ నృపాలునిన్

గాంచినయంత నామనసు కాముని కోలల కెల్ల లక్ష్యమై
యించుక చంచలించెడు మహీపతికిన్ గృపగల్గకున్న నే
వంచితనౌదు గాక సరివారలలోన యశంబు గాంతునే॥

వ॥ అని యవ్వారారోహ కుహనానృపాలాయత్తస్వాంతయై యిందీవరజైత్రంబు లగు నేత్రమాలికల నాతని మనోహరాంగంబున నింద్రనీలమణిగణాలంకారంబుఁ గావించుచు నించుక చింతించి హాలాజనితసంభ్రమంబున నులికిపడి నిట్టూర్పుపుచ్చుచు

చ. మఱు దతిలోకవిక్రముఁడు మానిసిచిత్తము చంచలంబు బం
ధురమగువస్తుదర్శనము తోడనె లోభముఁగూర్చు శాస్త్రపుం
దెరువతిగహ్వరంబు గను తింపగ నహా వయోభిరామలౌ
తరుణుల కిట్టిచో ననుచి తం బుచితం బెఱుఁగంగవచ్చునే॥

శా॥ అన్యుండంచుఁ దలంప కింత కులమర్యాదన్ విసర్జించి సా
మాన్యస్త్రీవలె నొక్కరాకొమరునిన్ భావంబునన్ నిల్పితిన్
గన్యాధర్మముఁ గోలుపోయితిని రాగద్వేషభూయిష్ఠమౌ
నన్యాయంబును మాళిఁ దాల్చితిని పుష్పాస్త్రుండుబాధింపఁగన్

క. కులగోత్రంబులఁ దెలియక
వలచుట యోగ్యంబె యానృపాలునిఁ గనినన్
జలియించె నాదుచిత్తము
కలదే యెటనైన నిట్టి కార్యం బరయన్

తే॥ ఎదిరిచిత్తంబు నెఱుఁగక యెట్టికార్య
మేని యిదమిద్ధమని నిశ్చయింపఁ దగునె
యతనిఁ గామించితిని గాని యతఁడు నన్నుఁ
దలఁపకుండిన నేమి కావలయు నింక॥

చ॥ అనిమిషకానివర్యుఁ డపు డాడినవాక్యము విశ్వసించి నా
కనఘుఁడు కార్తికేయుఁడు దయానిధి వల్లభుఁడంచు సంతసం
బినుమడిగాఁగఁ దత్పదము లే భజియించుచునుంటి నిప్పుడీ
జనపతియందు లగ్నమయి స్వాంతము క్రమ్మర దేమిహేతువో

తే॥ అమలభక్తిఁ దారకారి కల్పితమైన

మన్మనంబు రాజ • మాత్రునందుఁ
దగులుకొనునె యింత • తలఁపగ శరజన్మ
కృత్యమగునొ యేమొ తెలియు టెట్లు॥

వ॥ భక్తత్రాత యగు శరజన్మునందు లీనమగు నాహృదయంబు లాతిచోఁ జేర నవకాశంబేటిది? కావున నీతఁడు నామనంబుఁ బరీక్షింపఁ గపటవేషంబుఁ దాల్చి వచ్చిన యుమాకుమారుండె యగునని లవలీకన్యక డెందంబు స్థిరంబుఁ జేసికొనియె. అప్పుడు స్కందుండు వయస్యఁ గాంచి యిట్లనియె.

క॥ పరకామినుల యడంతం
బరయఁగఁ దగదండ్రు రట్టు • లయ్యును మీయా
దరము నను బ్రోత్సహించెడుఁ
దరుణీ నను గుఱించి యన్య • థా తలఁపకుమీ॥

చ॥ అమలవయోభిరాము యగు • నట్టిది మీ చెలి యామెనామవ
ర్ణము లెఱుఁగంగ వచ్చునె య • నంత తపంబొనరించి యెవ్వఁడీ
యమను సుపుత్రిగాఁ బడసె • నహుఁడనేని వినంగ సుంత తె
ల్పుము వినఁగోరికయ్యెఁ బువు • బోఁడి యొకింతయు దాచకియ్యెడన్

చ. అనుటయు నామె యిట్లను ధరాధిప యల్లదె పట్టణంబు క
న్గొనుము నిషాదపుంగవుఁ డ • కుంఠితతేజుఁడు దాని నేలు నా
తని కనఁగుం గుమారి వని • తామణి మా చెలి సద్గుణాంబురా
శి నిఖలశాస్త్రవేదిని య • శేషకళానిధి వల్లినాఁబడున్॥

క॥ జనకుఁడు ధనురాస్యుండీ
వనజానన కహుఁడైన • వానినిఁ బతిగా
నొనరింపఁ దలఁచుచున్నాఁ
డనఘుఁ డతనికోర్కె యెట్టు • లగునో యింకన్

వ॥ అనిపలికిన నాలించి యానృపాలుండు మరల నిట్లనియె.

క॥ కరిబాడ తెలియకున్నన్
దరుణీ మీదర్శనముక • తన ముదమయ్యెన్
గరిరాజగమన మీ చెలి

స్మరణీయగుణాఢ్య యగుట ? స్వాంతము పొంగెన్ ॥
క॥ మీశబరేంద్రునిసద్యశ
మాశాలతలందుఁ బ్రాకి యలరారుట గా
త్రీశసమవదన విందు సు
రేశ ప్రతిమానుఁ డతఁ డహీనుండరయన్ ॥
వ॥ అని పలుకుచు శబరాంగనామధురోక్తులఁ గామతాపంబుశమింప
జేయ నెంచి నిజభ్రాతయగు గజముఖుని బ్రార్థించిన.
సీ॥ కరట మదాస్వాద నరత మధువ్రత
ఝుంకార బధిరితా శాముఖంబు
విచలచ్ఛ్రుతిద్వయా విర్భవదాశుగ
పాతిత బహుపాద వ్రజంబు
నటదతిక్రూరశుం డాదండఖండిత
కమనీయబహుళశాఖాచయంబు
ప్రబలదంతప్రాస భజ్యమానాఖిల
స్ఫాటిక వేదికా సంచయంబు
ప్రళయకాలపయోదగ ర్జాసమాన
బృంహితధ్వనినిర్భిన్న పృథులశైల
సానుసముదయ మగుచు నంజనధరాధ
రంబుగతి నేగుదెంచె గజం బొకండు ॥
వ॥ అమ్మత్తవారణంబుఁ గాంచి వయస్య భయంబున నెందేనరిగె.
వల్లియు సంభ్రమంబున
క॥ నెన్నడుము వడఁక వదనము
స్విన్నముగా హారపంక్తి చిక్కువడంగా
బెన్నెరులు కటిని వ్రేలఁగఁ
గన్నీరొలుకంగ భూమి కాంతుని జేరెన్ ॥
వ. అట్లుజేరి డగ్గుత్తికతో దయనీయస్వరంబున
క॥ నరనాథ యార్తరక్షా
పరత నృపాలురకు ధర్మపద్ధతియగు నీ

కరిని దొలఁగించి యబలలఁ
గరుణించి కులంబునీతి • గావుము ప్రీతిన్॥

క॥ ధరణీశ మత్తవారణ
మరుదెంచుచు నున్న దంజెనొ ప్రదివతిన్ భీ
కరమై దళితచ్ఛాయా
తరునికరం బగుచు నదియె • దానిన్ గనుమా॥

క॥ అని దీనయగుచుఁ బ్రార్థిం
చినఁ గుహనాభూమిపాల • శేఖరుఁడు మనం
బున నెక్కొనుకనికరమున
వెనకయ్యఁ గుఱించి యిట్లు • వినుతిఁ లొనర్చెన్.

మ॥ అనఘా నీవు పరాత్పరుండవు త్వదీ•యారాధనం బన్న లో
కనికాయంబునకున్ ముఖంబగు జగత్కర్తృత్వముంబూని యెం
దును మున్ బూజ్యుఁడవై చరించెదవు భ•క్తుండద్దియో నేరముం
బొనరించెన్ గినుకన్ వహింపకు దయాం•భోరాశి విఘ్నేశ్వరా॥

తే॥ అనుచు వేడి యొక్క • యంబకంబును నమ
స్కారపూర్వకముగ । గరి గుఱించి
విడుచుటయును గజము • వేగమ వెన్నిచ్చి
పరచె నడవి నల్లి • భయము తలఁగ.

వ. అంత వయస్య భయకంపితగాత్రయై పుడమిపతిచెంత నిలిచి
యున్న వల్లిన్ జూసి సవినయంబుగ భూపతి కిట్లనియె.

చ॥ అపహృతవైరివీర మృగ • యాభిరతిన్ జనుదెంచి భీకర
ద్విపచరణాహతిన్ బడి య•దృష్టముఁ గొల్పడనున్న మాయెడన్
విపులకృపన్ వహించి మముఁ•బ్రేముడిఁ గాంచితి తావకీనమా
నుపకృతిన్ యెన్ని జన్మముల • నొందిన విస్మృతి గల్గునేయికన్

తే॥ విశ్వసించిన వారల • విడువకుంట
భయముజెందిన వారిఁ గా • పాడుచుంట
యసరతైపారు వారి వె • న్నంట కుంట
త్వాదృశుల ధర్మమౌఁ గదా • ధరణినాథ.

క॥ తనధర్మమ్మువు విడువాడక
యనుచితమార్గమున వనవ ♦ కన్నుల సర్వ
ర్తనమునఁ జరింపఁ జేయుట
యనఘుండై యున్నయోగ్య ♦ మవనీపతికిన్.

తే॥ ఎల్లధర్మములకు ♦ నిల ముఖ్యమైనది
ప్రాణమందు రట్టి ♦ ప్రాణదాన
మునకు సాటి కలదె ♦ జననాథ మా ప్రాణ
ములను బిల్చినాఁడ ♦ వలఘుకరుణ.

చ॥ అని వచియించువేళ మృగ ♦ యార్థము వేరొకలాతిపల్లెకో
చని యరుదెంచునాతఁడు ని♦షాదకులేంద్రుఁడు బొందుదందుదోఁ
దనసుతఁ గాంచి పోయెడి ము♦దంబున వచ్చి నమూల్యరత్నముల్
కనక విభూషణంబులు ఫ♦లంబులు గైకొని యవ్వనస్థలిన్.

తే॥ అవ్విధంబున నరుదెంచు ♦ వ్యాధపతినిఁ
గాంచి సంశయగ్రస్తుఁడై ♦ క్రౌంచవైరి
పుడమినాయకరూపంబు ♦ విడచి విశ్వ
సింపఁదగు రూపమును ధరి ♦ యింప నెంచి॥

సీ. ముడితలువడ్డమో ♦ మునయందు ఎలిబూది
మూఁడు రేఖలుగాఁగఁ ♦ బూసినాఁడు
ఒకకొంత మిగిలిము ♦ డికిరాని మదివెంట్రు
కల నీలిత్రాటిచేఁ ♦ గట్టినాఁడు
వాడినతామర ♦ కాడనా వ్రేలెడి
యొకచేత దండంబు ♦ నూనినాఁడు
మిట్టబొమ్మున యోగ ♦ పట్టికోఁ బెనఁగిన
సొబగు జందెముఁ జలిఁ ♦ జుట్టినాఁడు
కటిని కాషాయవస్త్రంబుఁ ♦ గట్టినాఁడు
జింకచర్మంబు మూపునఁ ♦ జేర్చినాఁడు
గడగడ వడంకు చొక్క వృ ♦ క్షమ్మునీడ
నిలిచి యున్నాఁడు వృద్ధుఁడై ♦ నేలఱేఁడు.

తే॥ అటుల నిలచిన వృద్ధథ • రామరేంద్రుఁ
గాంచి భక్తియుతుండయి • కరము మోడ్చి
వ్యాధనాథుఁడు పలికె నీ • హారకిరణ
కరసదృశమంజులోక్తుల • గౌరవమున-

చ॥ అవనిసురాన్వయోదధిశ • శాంక భవాదృశులైన భూసుర
ప్రవరుల దర్శనంబఖిల • పాపవినాశకమంచు నెప్పుడుఁ
దవిలినభక్తి మీచరణ•దాస్య మొనర్పఁగఁ గోరుచుండు శాం
భవమగుమంత్రరాజము భ•వద్ఘనమాట యొఱింగి యెంతయున్॥

తే. అనఘమైన తావ • కాగమనము శుభ
సూచకము సమస్త • సుకృతఫలము
ప్రాప్తమయ్యె నాక • యాచితముగ నేఁడు
జట తరించెఁ గులము • ఘనతఁగాంచె

తే॥ సంతత పరోపకార వి • శాలచిత్తు
లాఢ్యగుణసంయుతులు మీర • లహరహంబు
మాదృశుల భక్తులను దరిం • పంగఁ జేయఁ
దలఁచి కాదె చరింతురు • ధరణియందు.

వ॥ అని నమస్కరించి కూతుఁ దోడ్కొని నిజనగరంబున కేగె నని
పలికినదరువాత నేమయ్యెనని యడిగిన సూతుండు మునుల
కిట్లనియె.

ఆశ్వాసాంతము. క॥ అవిరళదేవీపూజా
భవదఖిలైశ్వర్య విమల • భావసహిత స
త్కవికల్పయ నల్పవిభవ
రవిసన్నిభ తేజ సుగుణ • రత్నాభరణా॥

సీ॥ ఏమహామహుఁడు శ్రీ • వేమనారాధ్యవం శాబ్ధికిఁ బూర్ణశశాం
కుఁ డయ్యె నేతల్లి సావిత్రి • కెనయై బుధుల్ మెచ్చ మహిని
పాతివ్రత్య మహిమఁబూనె నట్టి నందయకు గా • రమకు
ద్వితీయ పుత్రుండఁ గౌండిన్య గోత్రుం దక్షిణామూర్తికిని

శివానందునకును సోదరుండై గూరిమి యుగ్రగండ సుబ్బ
నార్యునకుఁ బౌత్రుఁడను మదీయమయి యలఘు-
నట్టివల్లీపరిణయ కావ్యం ♦ బునందు
నమలమగు తురీయాశ్వాస మయ్యె దీని
సతము రక్షించుఁ గావుతఁ ♦ జంద్రమౌళి॥

శ్రీ శివాయనమః

వల్లీపరిణయము

పంచమాశ్వాసము

—[౦]—

క॥ విలసద్గంగాజల ని
ర్మల వచన ధురీణతా వి ♦ రాజిత సుగుణో
జ్జ్వల దసమానాంగా ద్విజ
కులమండన యాబలూరి ♦ గోత్రనిధానా.

తే అవధరింపుము శూర ప ♦ ద్మాది సకల
దానవానీక కానన ♦ దావపావ
కాయమాన మహాసేన ♦ ఘనకృపాను
కలిత వల్లీపరిణయముఁ ♦ కథను వేడ్క.

తే॥ అటులఁ దండ్రితోడ ♦ నవసథంబున కేగి
వ్యాధకాంత భూసు ♦ రాగ్రసరుని
గుఱించి పలువిధముల ♦ గొనకొని తలపోసె
నబ్బురంబు సంశ ♦ యంబు మిగుల.

ఉ. ఆ నవసూనధన్వి వసు ♦ ధాధిపుఁడో నరపాల రూపమున్
బూనిన స్కందుఁడో నిజము ♦ బుద్ధికిఁ దోచదు మానకీనమా
మానసమా చలించు నిది ♦ మార్గమటంచు నెఱుంగఁ జెప్పవా
రేనియుఁ గానరా రిపుడిఁ ♦ కేమి యొనర్పఁగ నేర్తునక్కటా.

చ. అలఘుచరిత్రుఁ డాతఁడు ధ♦రాధిపుఁడే యని యెంతునా కృపా
కలిత మనస్కుఁడై శబర ♦ కాంతుఁడు నన్గనవచ్చినప్పుడు
జ్వలమగు రాజరూపమును ♦ బాసి ద్విజాకృతిఁ దాల్ప నేర్పు
యిల నెటనేఁ బొసంగునె యా♦హీనము లిట్టివనుల్ గణింపఁగన్

తే॥ రాచరూపంబు మాని ధ • రాసురాకృ
తిని వహించుటయును వడా • స్యుని భజించు
వాడు చిత్తం బతని యెడ • నాటుటయును
గారణములుగ నాతండు • స్కందుఁడె యగు.

తే॥ అనుచు నెట్టకేల (కాలేమ కుహనా నృ
పుండు పార్వతీసు • తుండె యనుచు
నిశ్చయించి యతని • నే స్మరించుచు లాతి
పనులు గొనక విరహ • బాధిత యయి॥

సీ॥ కళకళలాడు చ • క్కని ముద్దు మొగమున
దిలకంబు గుదురుగా • దిద్దదయ్యె
మిసమిసలాడు నె • మ్మేనఁ బన్నీటితోఁ
గలిపి సుగంధంబు • నలద దయ్యెఁ
దళతళలాడు క్రొ • త్తరకంపు చీనాంశు
కంబును జేర్మిమై • కట్టదయ్యె
నిగనిగలాడు పె • న్నెఱిగుంపుఁ గొనగొళ్ళ
గిరి చిక్కుడలింపఁ • గోరదయ్యె
సలలితపరీవాళ • సదృశమైబింబంబు
నైన సరకుగొనని • యధరమునకు
లక్క బూయదయ్యె • నకాంత శరవణ
భవుని మీఁద వలపు • ప్రబలు కతన॥

చ॥ పిలువ దనుంగుచేడియలఁ • బిల్చిన నుత్తర మీయ దింతయున్
జిలుకల జేరి పద్యములు • సెప్పదు నిష్కుట వల్లికామత
ల్లులకు జలంబొసంగదు వి • లోలవిలోచన కామబాణపం
క్తులకుఁ జలించి చిత్తమునఁ • గోరిక బెంచి త్యజించి చైవులన్.

మ॥ అళిసీలాలక శంబరాహిత ధను • ర్జ్యాముక్త తీవ్రాంబక
జ్వలన జ్వాలలఁ గ్రాగి చేడియల నీక్షింపక గాంచునాహారమున్
దలపక బోదు సువర్ణభూషణములన్ • దాల్పంగ వాంఛింపదా
కులమై యన్యులఁ గూర్చి నెమ్మదిసి కొం • దుక జెందు నెంతేనియున్

క॥ ఆ సురసేనాపతి న
న్నాసమెయిన్ గాంచ వచ్చె • ననియొంతయు సం
తోసముఁ జెందితి నిటు బరి
హాసము పాత్రముగఁ జేయు • నని యెఱుఁగ కొఱ్॥

చ॥ కరిఁగని భీతిఁజెంది ననుఁ • గావుమటంచును వాసి సంతసే
పరమదయార్ద్రచిత్తుఁడయి • భద్రగజంబును సంహరించె నా
తరుణుఁ డునందె యాతని సు • ధామయదేహముఁ గాగలించి నా
కరము కరంబునం దిడక • కాముని బారికిఁ జిక్కి స్రుక్కితిన్॥

తే॥ శ్రవణపేయంబు లగువాని • సదమలోక్తు
లాలకించుచు భ్రాంతి దే • హంబె మఱచి
చూచుచుంటిని గాని సు • శ్లోకుఁ డతని
మనసు దెలియఁగ నేరనై • తిని కడంక॥

మ॥ కరుణాశాలి షడాననుండు సురలో • కస్తుత్యుఁడై యొప్పునా
కరజన్యాకృతిఁ బాసి నాకొఱకు రా • జన్యాకృతిన్ దాల్చి చె
చ్చెర నేతెంచి మదీయచిత్తము హరిం • చెన్ బ్రాణముల్ నిల్పెనా
కరిఁ బోకార్చి మనోజబాణముల పా • ల్గావించె నన్నెంతయున్॥

మ॥ చనునే యిట్టిమహానుభావుఁడవు నా • స్వాంతంబు నేలాగొనై
కొని నన్నిచ్చట డించిపోయితివి నీ • కున్ ధర్మమున్ జెప్ప నే
ర్తునె మాధ్యస్థితమండలంబునకు సం • తోషంబు సండిదిల్లఁ జే
యు నినున్ బాసి సహింప శక్యమగునే • యో దేవసేనాపతీ॥

ఉ॥ ఇంతటివిస్తృతంబగు మ • హీతలమున్ భరియింప నేర్చు ని
న్నెంతయుఁ గూర్మిఁ గోరు జల • జేక్షణ బ్రోచుట భారమయ్యె నే
కంతుఁడు వాడికోల లెదఁ గాడఁగ నేయుచు నున్నవాఁడు నా
స్వాంతము చంచలించెడుఁగ • దయ్యకృపానిధి యెట్లు సేయుదో॥

చ॥ అతుల పరాక్రమక్రమ జి • తాఖిల నిర్జరవైరివీర నీ
చతురత యేరికైనను పొ • సంగునె నన్వలపింపఁజేసి యం
చితగతి నిశ్చలంబయిన • చిత్తముఁ గైకొని యూమకీన వాం
ఛితమును ద్రోసిపుచ్చితివి • శ్రేయముఁ గూర్పఁ దలంపవాయికన్

క॥ అనవమానభక్తి నిను మా
నసమునఁ జిత్రించి పూజ • నమొనర్చెదు నీ
కిసలయపాణియెడన్ గృప
పొసఁగింపక యుంట తగునె • పురుషవరేణ్యా॥

చ॥ త్రికరణశుద్ధిగా నిను వ • రించి త్వదేకశరణ్యనైన కాం
తను మఱి వేఱ దిక్కు గల • దా నిఖిలజ్ఞుఁడవీ వెఱుంగవే
సకల సురాసుర ప్రకర • సన్నుతపాదసరోజయుగ్మ తా
పక కరుణావిహీనులకుఁ • బంచిన సౌఖ్యము గల్గునే యిలన్॥

వ॥ అనియనేకవిధంబుల నమ్మత్తకాశిని కార్తికేయాయత్తచిత్తయై వలరాచకాకల కోరువలేక దినమొక యేడుగఁ గడపుచుండె. నంతనొకనాఁడు,

సీ॥ పొదుగులఁ బాలఁ జే • పుకొని లేఁగలఁ గూర్చి
యంబా యనుచుఁ బారు • నాకదుపులు
మూఁపుల పైగడ్డి • మోపులఁ దాల్చి వే
గమ కొట్టములఁ జేరు • కర్షకులును
పణ్యవీథులనుండి • బహువస్తువుల సేక
రించి యిండ్లకుఁ బోవు • గృహపతులును
ప్రొద్దుగ్రుంకెదు నింకఁ • బురిఁ జేరుదుమె యంచుఁ
బలుకుచు నడచెదు • పాంథజనులు
నగ్నిహోత్రాదినిత్యకృ • త్యములఁ దీర్ప
వేగిరంపడు నైష్ఠిక • వితత గలిగి
తామరసభవుసృష్టిచి • త్రంబులెల్లఁ
దెలుపకయె తెల్పుచును సంధ్య • యలరె మిగుల॥

చ॥ పొలమున నెల్లెడన్ దిరిగి • పుల్లులెవో యొకకొన్ని గడ్డిగిం
జలో మఱి పండ్లచెక్కులో వె • సన్ గొని గూండ్ల వసించుపిల్లలే
వలలకుఁ జిక్కెనో చిలువ • పాలయి ప్రమందెనో యంచు భీతిమై
నలజడి నొందుచున్ గగన • మంతట శ్రేణులు గట్టి పాఱఁగన్.

తే. పరిమళత్కుసుమ సుగంధ ♦ భారజనిత
మందగమనం బగుచుఁ బవ ♦ మానుఁ డద్రి
మలయ గిరిశృంగమున నుండి ♦ మహికి వెడలె
దంపతీపూజ సేయు ను ♦ త్సాహముమెయి.

తే॥ కువలయేశ్వరుఁ డదె ద్విజ ♦ కోటి గొలువ
నరుగుదెంచుచు నున్నవాఁ ♦ డనుచుఁ దలఁచి
గగనరమ నీలి పుట్టంబుఁ ♦ గట్టె నాఁగ
నంధకారంబు దిక్కుల ♦ నలముకొనియె.

తే॥ చక్రభంగంబుఁ గూర్చి దో ♦ డాకరత్వ
మును వహించినవాని రా ♦ జనుచు గార
వించు టేల యనుచు మది ♦ నెంచె నాఁగఁ
బద్మినీసతి నెమ్మోము ♦ వాంచె నపుడు

మ. తనరున్ రాజు ప్రియుండుగా తమనియు ♦ త్సాహంబునన్ యామినీ
వనితారత్నము శుభ్రకుందకుసుమ ♦ వ్రాతంబు మందారు జం
తునికా యౌవనమైన విష్ణుపదమం ♦ దున్ జల్లెనా నాకసం
బున నక్షత్రము లొప్పెఁ జూపఱకు స ♦ మ్మోదంబు విందైతిగన్

చ॥ క్రతుశతకంబొనర్చి త్రిజ ♦ గత్పతియైన బలారియాత్మకున్
హితమొనరించు సాధ్వి యని ♦ యెంతయు భక్తి దలిర్ప దేవతా
సతులు శచీపురంధ్రి కిడు ♦ స్ఫాటికదర్పణమో యనంగ ప్రాక్
క్షితిధరశృంగభాగమున ♦ జెన్నలరారె శశాంకుఁ డయ్యెడన్.

తే. వ్యాధకాంతుని సత్కీర్తి ♦ వల్లి జగముఁ
బర్వెనాఁగను కౌముదీ ♦ వార మపుడు
ప్రబలి నైల్యగుణంబు ప్ర ♦ ధ్వంస యనున
భావమును జెందునట్టులఁ ♦ బ్రబలె దిశల

తే. ప్రణయకుపితలైన ♦ ప్రౌఢాంగనల వశ్య
ముగ నొనర్చి సౌఖ్య ♦ మును గడించు
కాంతుఁ జేసి మదిని ♦ కాముకజన మహార్హ
వేషములను దాల్చి ♦ వెడలి రపుడు

వ॥ అత్తఱిఁ బుళిందమత్తకాశిని విరహోద్దీపకంబులగు నయ్యై వస్తువుల కులికిపడి మలయకుమారు నుద్దేశించి.

చ॥ చిలువలఱేఁడు మ్రింగి నిను • జీర్ణముగామిఁ ద్యజించినంత ను
జ్వలవిషపూరితుండ వయి • చయ్యన నిట్లరుదెంచి యింతలోఁ
దలఁపక యుద్ధతుండవయి • తామరసాక్షుల నేచఁ బూనితే
మలయకుమార నీ నడక • మందముగానిఁక నూరకుండుమా.

తే॥ ఎట్టివారికైనన • నెంతయు వడకింతు
వీవు నీదుగుణము • నిట్టిదనుచు
జెప్పరాదువరుణుఁ • జేరి దాహముఁ గూర్తు
వన్యగుణమె నీకు • నబ్బెగదర.

తే॥ తుందుడుకవంచెఱింగి ని • న్నిందుధరుఁడు
తనతనువుగాఁగఁ గొనియె నై • నను కడంగి
యెట్టులోఁ బైటఁ బడి జల • జేక్షణలకుఁ
దాపముం గూర్తు నాలి భూ • తంబ వగుచు.

తే॥ తండ్రిగుణమె నీకేఁ • దగులమయ్యె నతండు
తనువులేనివాఁడు • తలఁప నీవు
కానరాక పోకి • కడగండ్లఁ బెట్టెదు
విరహిజనుల నెపుడు • విడువకింత.

వ. అని మలయానిలుని దూఱి శశాంకు గుఱించి యిట్లనియె.

చ. సరసుఁడ వంచు నిన్ను దన • సన్నిధిఁ జేర్చిన ద్రోహబుద్ధివై
గురునిసతిన్ హరించితివి • గొబ్బునఁ జక్రములన్ హరించి తీ
క్ష్ణరుతలఁ దన్ని తంత్రికిని • భంగముఁ గూర్చితి వీవునీనిశా
చరగుణముల్ దలంచిన నసహ్యము దోచు శశాంక యెంతయున్

చ॥ కువలయనాయకుండ వని • కోరి నినున్ శిరసావహించె నా
భవుఁ డనిపెల్లురేగకుము • పంకజవైరి కళంకి వోట నాఁ
డవమతిఁ గూర్పఁడే యజనమందుఁ • బదాహతి విస్మరించితే
యవని స సత్ప్రవర్తనుల • కాదట భంగము గల్గకుండునే.

సీ॥ జనకుం డనుక్షణం ♦ బును భంగపాటొంది
యొక పక్షమున బొంగు ♦ చుండువాఁడు
తల్లి దిగంబరు ♦ తగులంబుఁ జేసి యె
ప్పుడుఁ బలుత్రోవలఁ ♦ బోవుచుండు
సైదోడు మగనివ ♦ క్ష స్థలమున నెక్కి
యాటాడు నట్టి గ ♦ య్యాళిగంప
మేనల్లుఁ డనయమ్ముఁ ♦ బూని యబలలపై
దం డెత్తుచుండెడు ♦ దుండగీఁడు
సహజదోషాకరుఁడవు నీ ♦ చరితమెల్ల
దోషభూయిష్ఠ మగుట నో ♦ తోయజారి
కనలి పరమేశ్వరుండు నీ ♦ కళల నెల్లఁ
బంచియిచ్చుచునుండు దే ♦ వతల కెపుడు.
తే. లక్ష్మితోఁ బుట్టినంత నే ♦ లా పొసంగు
నీకు సద్గుణగణము ర ♦ త్నాకరోద
రమునఁ బుట్టఁదె వహ్ని ధ ♦ ర్మముఁ ద్యజించి
యన్నిఁటిని గాల్చుచున్నవాఁ ♦ డలిగి మిగుల.
సీ. గురునకె ద్రోహంబుఁ ♦ గూర్చితి వనుటకు
సర్వజ్ఞుఁ డగు బృహ ♦ స్పతియె సాక్షి
పరకామినుల బల్మి ♦ బట్టుదు వనుటకు
దక్షవినుతయగు ♦ తారసాక్షి
యమరులనైన ల ♦ క్ష్యయసేయవనుటకు
స్ఖిలేశ్వరుండగు ♦ హరుఁడె సాక్షి
కన్నవారికిని భం ♦ గముఁ గూర్తువనుటకుఁ
బ్రవిమలుం డగు సరి ♦ త్పతియె సాక్షి
నీయయోగ్యతఁ దెల్ప న ♦ నేకము లగు
సాక్ష్యములు గల్గుఁ గాని యే ♦ సరణిఁ గనిన
నీదు రాజత్వమును నిల్పు ♦ లేదు జగతి
విరహిణీజనమార ♦ వివేకదూర.

తే॥ గాలి కగ్ని సహాయుఁడౌ • కరణి నీకు
మన్మథుఁడు తోడుకట్టఁ జేసి • మాదృశులను
వెతలఁ గుడుపుచున్నావు • విజ్ఞవీగి
నీకు ధర్మంబు తెలియునే • నీరజారి.

వ. అని మదను నుద్దేశించి మఱియు నిట్లనియెఁ

క. లిఃఁ గన్నవారు లోకం
బునకున్ రక్షకులు వారి • పోలిక యుంతేఁ
లనరాదు నీయెడల నే
మనవచ్చును విధికృతంబు • నంగజ చెపుమా.

చ. మదన పరాక్రమింపకుము • మానినులన్ విరహాసమిాష్ణలన్
గొదకొని తీక్ష్ణబాణము • కున్ గురిసేయఁ దలంపయ్యె నీ
వడయతఁ గాంచినంతనె పు • రాంతకుడంతటివాఁడె చంచలిం
చెఁ దలిరుఁబోండ్లఁ గూర్చి యిఁకఁ • జెప్పఁగ నేటికిమాటిమాటికిన్

మ॥ ద్విజరాజంచును మేనమామయను చా • త్మీయుడటం బిట్లు
కజవైరిన్ దరిఁజేరనిచ్చెదు వి • వేకం బింతయున్ లేక యుం
గజనీమాతృగృహంబుఁ గాల్పఁడి ఘర • త్కాండంబుఁ బోకార్పఁడే
కుజనుం డాతఁడు మేలు గూర్చునని నీ • కున్ బ్రత్యయం బేటికో.

సీ॥ కలుద్రావి మత్తివి • కఠినంబుగాఁ బల్కు
గండుతుమ్మెదలె నీ • కాలిబలము
పరులమాటలె నేర్చి • బంధనం బెడలని
పక్షిశాబకమె నీ • వారువంబు
ఒకకొంతకాలంబె • యుండి జీర్ణించెడి
నామనిదారయె నీ • కైన సఖుఁడు
పక్షపాతంబునఁ • బ్రబలి యుద్రేకించు
దోషాకరుండె నీ • తోడునీడ
సారరహితంబులైన పు • ష్పములె నీకు
సాయకము లిట్టి దుర్బల • సమితిఁ గూడి

ఆగములఁ గలంప నేర్చితి ♦ సాహసమున
నీసమర్థతఁ బొగడంగ ♦ నేర్వఁ గలమె.

క॥ సరసిరుహాంబకుఁడ వనుచు
సరసిరుహాంబకల నేచ ♦ సాగెదు నీకా
సరసిరుహారి హితుండే
సరసిరుహాంబకలు శత్రు ♦ జాలమె చెపుమా.

చ॥ పురహరుఁ డగ్గి నీతనువు ♦ బూడిగఁ జేసి యేదొ నెపంబునన్
మరల నొసంగెఁ బ్రాణములు ♦ మాదురదృష్టము కారణంబుగా
స్మర యిఁకనైన దుండగఁపు ♦ జైవుల మాని వియోగినీజనా
దరము వహింపుమయ్య తలి♦దండ్రులసద్గుణముల్ దలంచుచున్.

చ॥ ఇది జడగాదు వేణి విష ♦ మే యిది కస్తురి కంఠదేశమం
దిది కుసుమంబు చంద్రికళ♦యే యని యెంచకు మాళి భూతిగా
దిది విరహాంబుహేతువుగ ♦ నేర్పడినట్టిది మేన పాండిమం
బెదఁ బురనైరియంచు నను ♦ నేయకు మో సరసీరుహాంబకా.

మ॥ చిలుకరవాలునెక్కి-వెడ♦ సింగిణిఁ బూములుకుల్ ఘటించి వీ
నులవల కల్లలాగి మము ♦ నొవ్వఁగ నేసెదు పాడి యౌనె నీ
వలఁతితనంబుఁ జూప సరి ♦ వారలు శూరులు లేరె పంకజా
స్యలఁ బ్రహరించుకన్న ఫల ♦ మన్యము గల్గదె నీదువిద్యకున్.

వ॥ అని విరహాంబుపన్ బలుకు వల్లిన్ గాంచి నెచ్చెలి యిట్లనియె,

క॥ మగువా నీకిది తగవా
మృగయూరతి వచ్చినట్టి ♦ మేదినిపతిపైఁ
దగులము జెందెదు వింతలు
నగరే నీయునికిఁ గన్న ♦ నానాగతులన్.

ఉ॥ నాతదమానివర్యుఁ డల ♦ నాఁడు వచింప వినంగ లేదె ప్రాం
చారిమె నీకు భర్త యగుఁనంచు నదెల్లను విస్మరించి భూ
దారుఁ డెవండొ యొక్కరుఁడు ♦ తజ్ఞుడు గవ్వడినంత వానిపై
గూరిమిఁ జెంది చిత్తజుని ♦ కోలలకున్ గురియైతి వేలొకో.

ఉ॥ అనవుడు కవ్వి యిట్లనియె • నంబుజలోచన నామనోధనం
బును గొనివట్టె యాతఁడొక • భూపతిమాత్రుఁడు గాఁడు దుష్టశా
సనచతురుండు శౌర్యనిధి • సాధుజనావనశాలి యద్రిజా
తనయుఁడు కార్తికేయుఁ డగు • తథ్యము సంశయమేల నీకికన్.

తే॥ ఉపవనంబున నేఁగు • నెపముఁ జేసి
కానవచ్చినయతఁడు భూ • కాంతుఁ డనుచుఁ
దలఁపగా నేల తారక • దైత్యహంత
యనుచు మది విశ్వసింపు మో • యబ్జవదన.

చ॥ అతఁడు శశాంకమౌళితన • యాగ్రణి స్కందుఁడె గాక ధారుణీ
పతి యగునేని వ్యాధవర • పాలుఁడు నన్ననవచ్చినప్పు డం
చితమగు భూసురాకృతిని • చెందుట యెవ్విధి సంభవించు న
ప్రతిహతవాక్యశాలి ముని • వర్యుఁడు దబ్బరలాడు నెట్లగున్.

క॥ వనిత మనోవాక్కాయము
లను కరణములందు ముఖ్య • మగు మనమున స్కం
దుని గోరి మరల వేరొక
జనపతిఁ గోరుదునె నేను • చపలనె చెపుమా.

చ॥ అమరనదీతరంగనిచ • యంబుల నాడెడి రాజహంసను
ల్పములగు గొంపిగుంటల నె • లంగఁ దలంచునె సర్వదేవతా
రమణకిరీట కోటిమణి • రాజితపాదుని కార్తికేయు స్వాం
తమున వరించి వేరొకని • నాథునిగా వరియింతునే యికన్.

క॥ స్కందున కాశ్రితలోకా
నందునకున్ భక్తి నిడిన • నాతనుధనముల్
పొందునె వేరొక్కరు నీ
సందియ మేమిటికి నీకు • జలరుహనయనా.

క॥ ఆరుచిరాంగుఁడు నాపైఁ
గూరిమిఁ బాటింపఁడేని • కుసుమశరుఁడు నన్
గ్రూరాస్త్రంబుల నేచెడి
శారిక లల్లరి యొకింత • సలుపక యున్నే.

వ॥ అని విరహావేదనం బడి పలుకునవ్వరారోహఁ గాంచి వయస్య
యిట్లనియె.

ఉ॥ చింతిల నేటికమ్మ సర • సీరుహలోచన పువ్వుబాణుఁ డా
వంతయు భీతిఁ జెందక సి । తాంబకముల్ బరగించి నీ మనః
కాంతుని నిన్ను బోతె నొడి • కంబున నేయును దాన శూరప
ద్మాంతకుఁ డేగుదెంచి నిను • నక్కునఁ జేర్చునదృష్టమయ్యెడున్

క॥ నీ మోహనాకృతిఁ గని
హైమవతీ సుతుఁడు శంబ • రారాతిధను
ర్జ్యాముక్త శరహతుం డై
కామింపక యున్నె నిన్నుఁ • గంజదళాక్షీ.

క॥ హరునంతవానిపౌరుష
మరచేయఁగ నేర్చినట్టి • యంగభవున కా
శరజన్ముఁ డసాధ్యుఁ డగునె
తరుణీ నీకింత వంత తగునే చెపుమా.

ఉ॥ ఆకుహనానృపాలతన • యాగ్రణి నీయెడఁ గల్గు కూర్మిచే
నాకులచిత్తు డై యహర । హంబుఁ దపించుచు ముఖ్యకార్యముల్
బోకడ వెట్టి యవ్విపిన • భూమి నినుఁ గవఁ గోరి త్రిమ్మరుఁ
గాక యచేతనంబువలెఁ • గంపముఁ జెందక నిల్వనేర్చునే.

వ॥ అని పలువిధంబులఁ బలుకుచు వల్లికి శైత్యోపచారంబులఁ గావిం
చుచుండె నక్కడ గిరిజాకుమారుం డుద్యానవనముఁ జేరి నిషాద
కన్యఁ గానక తనమనంబున.

మ॥ అలికుల నీలవేణి తలి • రాకులజొంపము చెంత నిల్చి కో
మలకరపంకజాతరుచి • మంజులవృంతము సంక్రమించి రం
గుల నెనయింపఁగాఁ గనక । కోరకముల్ కొనగోళ్ళఁ ద్రుంచె ము
ద్దులు మురిపెంబుఁ గూర్పఁ జెలితో సరసోక్తుల నాడు చియ్యెడన్.

చ॥ కిసలయ కోమలంబగున • కేల్గవ మెల్లన నెత్తి మాలతీ
ప్రసవము లంటఁ బోవునెడఁ • బయ్యెద యించుక జారి వ్రేలఁగా

బిసరుహనేత్ర మేనిజగి • పెంపెసలారుచుఁ బూవు గుత్తులన్
బసిఁడిమెఱుంగులన్ దనరు । మాడ్కి నొనర్చెను గాదె యువ్వనిన్

తే॥ లంబమానకోమ • ల రసాలశాఖావి
తానమైన యీ వి • తర్దిఁ జేరి
కలికి చెలినిఁగూడి • క్రమవిపంచికా
స్వరముతోడఁ గలిపి • పాడె నపుడు.

క॥ ఈ కపురఁపుటనఁటికడన్
రాకాశశివదన స్థిర • రాజంబున కా
ర్యాకమనుని గీతికల • ని
రాకుల చిత్తయయి చెప్పె • నప్పుడు వేడ్కన్.

వ॥ అని యనేకవిధంబుల లతాతన్వి యొనరించిన చైవులఁ దలంచి గట్టుమనుమఁడు సిరిపట్టిపెట్టు కారియల గుట్టుచెడి మెల్లననడచుచు

క॥ చను నే సహకారాలిం
గనము గలిగినంత మాత్ర • గర్వించెద వో
కనకంబా యొకపలుకే
కనకంబా తరుణి నిందు • గాంచితె చెపుమా.

తే॥ చిగురుఁబోడి నీదు • చెంతఁ జేరుదుగదా
యామ్రమా వచింపు • మమ్మ సుంత
పగడమా యెఱింగి । పలుకవు దోసమా
విద్రుమోష్ఠిఁ గంటె • వేయిచటను.

తే॥ తమ్మివానకముం దావ్రి • దిమ్మువడెదు
నట్టు లరచెదు గాని యా వంత యేని
మాట వినిపించుకొనవేల • మధుకరంబ
కమల దళనేత్రి నెటనైనఁ • గాంచవు గద.

వ॥ ఇట్లా కుమారరాజనందనుండుద్యానవనంబునం దెల్ల నన్వేషించి నిజవల్లభన్ గానక వ్యాధపురంబుఁ జొచ్చి యందొకదివ్యభవనంబుఁగని

మ॥ అదె కాఁబోలు విరోధిభూధవభుజా • హంకారదావానలాం
బుదమౌ వ్యాధనృపాలుగేహము మహా • మూల్యేందుకాంతాశ్మ సం
పదనొప్పారుచు నున్న దయ్యదె బహి • ర్ద్వారంబు యోధాగ్రణుల్
విదురం గూరుచు నున్నవా రచట నెం • తే భీతిఁ గల్గించుచున్.

క॥ ఈ వాకిటన్ జనఁగరా
దా వాకిలి నిష్కుటమున • కంతిక మచ్చో
నే వెరవున నైనను రా
జీవాక్షిని గాంచు తెరువు • సేయఁగ వచ్చున్.

క॥ అని తలఁచుచు నా భవనం
బునకు వెనుకనైపు జేరి • పూఁబోడి నికన్
గనఁ దగు నను ధైర్యంబున
మనమునఁ గల వంత కొంత • మట్టుపడంగన్.

ఉ॥ ఏ సడిగల్గినన్ జలరు • హేక్షణకమ్మని పల్కె యంచును
ల్లాసముఁ జెందు నెట్టి సర • సంబగువస్తువు గాన వచ్చినన్
భాసుర కోమలాంగియగు • వల్లియె యంచును భ్రాంతిఁ జెందుఁ గ్రొం
చాసురగర్వహంత కుసు • మాస్త్రుని నేర్పతిలోకమౌఁ గదా!

వ॥ అని తలంచుచుండ యాదృచ్ఛికంబుగ వయస్య యరుదెంచె నంత

ఉ॥ పెన్నిధిఁ గాంచినట్టి నిరు • పేదవిధంబునఁ గాత్రికేయుఁడా
కన్నెలమిన్న నెచ్చెలిని • గన్గొని యెంతయు సంతసంబునన్
గన్నుల భద్రిబాష్పములు • గ్రమ్మఁగ దేహము కంపమొందగా
నన్నళినాక్షితోడ దర • హాసము భాసురమై తలిర్పఁగన్.

చ॥ జలరుహలోచనామణి నిషాదకుమారికి సేమమే ననున్
దలఁచునె యెన్నడైన వని • తా తన వాల్గను త్రాళ్ళఁ గట్టి యీ
వలచినవాని నిట్లు మరు • బారికి సుళ్కఁగఁ జేయుటొప్పునే
తలఁపదె ధర్మమూలము త్రి • తప్రికరావన మంచు నెమ్మదిన్.

క॥ తన సోయగంబునకు నా
జనియెల్లను శుల్కముగ నె • సంగితి నాకున్

మనసీయదయ్యె సుంతయు
వనితా యిఁకనెవ్వరిల సాయ ♦ పడవలయుం జుమీ.

మ॥ అమరస్తుండగువానిపైఁ గినియనే ♦ లా మీలతాతన్వి మే
ల్మానములల్గినజాణగాదె చెపుమా ♦ లోలాక్షి నింకెట్లు గాం
తునో యోరితేఁ గఁ దత్సమాగమము నా ♦ త్తున్ సుంత సాయంబొన
ర్చి నను ధన్యునిగాఁ జేయఁగదవే ♦ శ్రేయంబగున్ నీకికన్

వ॥ అని నిజకార్యానుకూలగతిఁ బలుకు నా శౌర్యనిధి పలుకుల కలరి యాకలికి బిత్తరి పలుకుల నిట్లనియె.

క॥ జననాథ నీ వియోగం
బనుసాగరమున మునింగి ♦ యబ్జదళాక్షీ
జనమణి యగు మా కన్నియ
తనువు కృశింపంగ నిన్నె ♦ తలఁచుచు నుండున్.

చ॥ సలలిత తేజ యావనగ ♦ జమ్ముఖ బీచమడంచి ప్రాణముల్
నిలిపినదాత్రవైతిగద ♦ నీయెడ మా చెలికేల కిన్క లోఁ
గలుగును ముద్దరాలగుటఁ ♦ గన్నియ నిన్నవరించియున్ ద్రపా
కలన స్వతంత్రగాదు తన కాంక్షితమున్ వెలిబుచ్చ సింతయున్॥

క॥ సకలకళాకుశలిని మా
పికవాణి భవద్యథార్థ ♦ వృత్తమెఱిఁగి తా
వక నామంబె స్మరించుచు
నకలంకమతిన్ ద్వితీయ ♦ యగు నీ కింకన్.

చ॥ నృపకులసార్వభౌమ రమ ♦ ణీమణి కపుడుఁడవీవు మీ యెడన్
గుపితుఁడు పుష్పసాయకుఁడు ♦ కొంచెపుసేతలఁ బోవువాఁడు గాఁ
డపరిమితానురాగభరి ♦ తాత్ములరై తమరేకమైనఁ గా
కిపుడ లతాంగిఁ దెత్తుఁ గొని ♦ యోగుము యిష్టము దీర్చుకొమ్మికన్

వ॥ అని పలికి గృహాంతర్భాగంబునకరిగి లవలిన్ గొనివచ్చి దేవసేనా పతిచెంత నిలబెట్టియిట్లనియె.

చ॥ తెలియని ముద్దరాలిది య ♦ దృష్టవశంబున నీకుఁ దక్కె నీ
కలుషవిహీన నేపగిదిఁ ♦ గాతువొ నీయెడ గారవంబునన్

వలచినకన్నెగాని యొకఁ • డింటిదిగాదు కులంబు నీతియున్
నిలువఁగఁ గొంచెఁబొమ్ము ధర•ణీవర వాక్యార్థులు చూడకుండఁగన్

క॥ అని యొప్పగించిన పడఁ
నసుఁడు ముదంబున నిషాద • శశివాక్షి కరం
బును బట్టి పురము వెలువడి
చనియె మహారణ్యమున ని • వాసముఁ డుమునన్

తే॥ అటులఁ జని యొక్క కానన • మందు నిలిచి
మానినీలోకసమ్మాన్య • మైన వల్లిఁ
గాంచి యుల్లనిపల్కె నా • క్రౌంచభేది
దరహాసము ముఖంబుఁన దాండవింప.

మ॥ అరవిందానన యెన్నఁడే నిటుల సిం • హావ్యాఘ్రభల్లూక భీ
కరమౌ ఘోరవనంబుఁ గాంచితివె రం • గత్తుంగసౌధాగ్రబం
ధురజాంబూనదడోలికావితతియం • దున్ మెల్లనన్ జేర్చి సుం
దరులౌ నెచ్చెలు లూచఁగా నిఁగుల నా•నందించుచో దక్కఁగన్.

తే॥ అడుగు బెట్టనేర • కామముల నైన
నెటుల నడువనేర్చి • తింతదవ్వు
నెలఁత కాళ్లు పొక్కె • నెత్తురుముద్దలై
జాలిగొలుపు నెంత • శ్రమము వడితో.

తే॥ అలసలలితముగ్ధంబులై • యువయువంబు
లధ్వసంపాతఖేదంబు • నట్టి తెలుపు
మామకోరుదేశంబున • నుగువ సుంత
విశ్రమించి తొలంగి పు • మా శ్రమంబు

వ॥ అని పలికి యయ్యబలాలలామంబును తనయుత్సంగతలంబున
శయినింపఁజేసి తరుకాండంబున కొరగి యుంచుక కనుగూర్కె నంత

తే॥ సుకృతదుష్కృతములఁ • జూచె నెవ్వరి
యినుఁడు చక్రవితతి • నేల వచ్చు
మేలుకొండలంచుఁ • గాలపురుషుఁ డెత్తు
టెక్కమనఁగ వేగు • జుక్క పొడిచె.

క॥ సకలంబగువ్యవహారము
నకు మూవచనంబె కారణంబని ముదముం
బ్రకటించువాగ నెల్లెడఁ
జగావరికోటి యంచుఁ గొల్లు కూయఁ దొడంగెన్.

వ॥ అత్తఱి వల్లీజనని తనయఁ గనలేక హాహాకారంబులు గావించిన ధనురాస్యుండెఱింగి క్రోధతామ్రాక్షుండై.

మ॥ అరరే యెవ్వఁడొ సాహసంబుమెయి వల్యాయుష్యుఁడౌ వాఁడు భీ
కరమద్బాహుపరాక్రమం బెఱిఁగియున్ కన్యామణిన్ దుష్టుఁడై
హరియించెన్ భయమింతలేక గుహ నిద్రాసక్తుఁడై యున్నకే
సరిదంతంబు పెకల్చ నెత్తిగలఁడే సర్వంసహామండలిన్.

చ॥ తమతమ యస్త్రశస్త్రములఁ దాల్చి హుటాహుటి నెల్లదిక్కులన్
వెమకుఁడు వాహినీపతులనేకపదాతులఁ గూడి యంచు వే
గము ప్రకటించిరందు మన కన్నియఁ గైకొనినట్టి తస్కరా
ధముఁ బరిమార్చుకుండిన వ్యథాయగు మాపుక విక్రమంబిలన్.

క॥ అని బిగ్గరగ వచించిన
ననుచరులెల్లరును గుపితులై విభునాజ్ఞన్
గొని పురమెల్లెడఁ జాటిన
విని సేనాపతులు వెదక వెడలిరి కడకన్.

వ॥ అట్లు వెడలి దండనాయకులు నలుదిక్కుల వెదకుచుండిరప్పుడు ధనురాస్యుఁడు నిజోచితపరివారంబు వెంటఁ గొని యరిగి యందందు వెదకి యొక్క మహారణ్యమధ్యంబున.

చ॥ పతియుత్సంగమునన్ శిరంబు నిడి దీప్యచ్ఛ్రేషదర్వీకర
ప్రతిమానంబగు వేణితో నలరు నారామామణిన్ దత్కుచ
ద్వితయాంచత్కర పల్లవుండయిన పృథ్వీనాయకున్ గాంచి క్రో
ధతమోఘుండయి వ్యాధమౌళి భటసంతానంబుతో నిట్లనున్

మ॥ తనయాతస్కరుఁ డాతఁడే కనుఁడు కత్యంబుంచుఁ జింతింపకి
ట్లనుగుంబు త్రిక దొంగిలించికొని ఘోరారణ్యమధ్యంబునన్

దివసేవాదును గాంచలేరనుచు ను ♦ న్వాండాఖలుఁ బట్టితెం
డనుకంపన్ విడవాడి కొట్టుఁడు మదీ ♦ యాజ్ఞానుసారంబుగన్

క॥ అని యాజ్ఞాపించిన వ్యా
ధనికరమప్పుడు నిజాయు ♦ ధంబుల సరిజే
సి నభఃపటము బిరిదులఁ జ
య్యన గర్జారవముపొల్చ ♦ నరచిర కడఁకన్.

అట్లు శబరసైన్యంబు భయంకరంబుగ నరచిన వల్లీదేవి భయంబుగదుర సేనానిన్ బ్రార్థించుటయు భక్తరక్షకుండగునాతఁడు నిజవాహనంబగు కుక్కుటంబును స్మరించిన నది యరుదెంచి బ్రహ్మాండంబు కలగుండువడ గూసిన పుళిందసైన్యంబు కర్ణపుటంబులు పగుల నేలకొరగె నంత.

క॥ ఎచ్చటికిఁబోవువాఁడో వి
యచ్చరమునివరుఁడు తార ♦ కారికడకు వే
వచ్చి వినతాంగుఁడై విల
సచ్చతురతఁ బలికె నిట్లు ♦ శరజన్మునితో

అనఘ సమస్తధర్మముల ♦ కాశ్రయభూతుఁడవీవు నీయెఱుం
గనిదొక టెందుఁగల్గునె య ♦ ఖండబలాఢ్యులు వ్యాధయోధు లీ
వనితఁగుఱించి నీకు హిత ♦ వగ్గమెకాదె వధార్హుల్ కాదు కే
కసలకు మింక నామనవిఁ ♦ జైకొని వీరల నుద్ధరింపుమా.

తే॥ అనుచు వేడిన సుమనోమ ♦ హర్షణవచన
గౌరవముకల్మి సత్కృపా ♦ కలితుఁ డగుచుఁ
శరవణభవుండు ధనురాస్య ♦ సహితమైన
సైన్యమునకు నొసంగెఁ జైతన్యమపుడు.

అట్లు పుళింద సంతానంబును జీవింపఁజేసి లీలామానుషవిగ్రహుండగు తారకారి నిజరూపంబుఁ జూపిన శబరాధిపులందరు మహానందము నొంది రంత ధనురాస్యుండు వినయంబున నంజలి గావించి.

సీ॥ నీకతనఁ బుట్టు • నిఖిలలోకంబులు
జలధిఁ దరంగసం • చయము మాడ్కి
నీ కారణంబున • నెగడుఁ బ్రపంచంబు
సితపక్షచంద్రికా • శ్రీ వహించి
నీలోన లీనమౌ • నీలోకజాలంబు
లగ్ని స్ఫులింగము • లట్ల నెపుడు
నిన్నె సేవింతు • రా పన్నరక్షకుఁ డంచు
బ్రహ్మాదినిర్జరుల్ • భటులపోల్కి
నిన్నె వర్ణించుచుండు న • నేకగతుల
శ్రుతులు స్మృతులు బురాణ సం • తతులు సతము
నీ మహాత్వంబుఁ బొగడంగ • నేర్వఁగలమె
యాశ్రితావన దక్షు లో • కైకరక్ష.

శా॥ దేవా నీ మహిమం బగణ్యము భవ • ద్దివ్యప్రభావంబు సం
భావింపన్ దగుఁగాని యిట్టిదని చె ప్పన్ శక్యమే యేరికిన్
భావాతీత సమస్త సద్గుణఖనీ • ప్రజ్ఞానిధీ కార్తికే
యా వందారుజనావనా త్రిజగదీ • శా భక్తచింతామణీ.

క॥ అనఘా రహస్యపద్ధతిఁ
గొనిపోవన్ దగున రాచ • కూఁతును కులమం
దున వెలితికాదె మా కీ
వనితను విధ్యుక్తముగ వి • వాహము గమ్మా.

సీ. పదునాల్గులోకముల్ • పాలింపఁగలవాఁడు
సర్వజ్ఞమూర్తి నీ • జనకుఁ డరయ
సకలలోకంబుల • సాకెడు సర్వమం
గళ నీకుఁ జనవిచ్చు • కన్నతల్లి
వాసవాదులకును • బ్రథమపూజ్యుండయి
యలరారుచుండు నీ • యగ్రజుండు
అఖిలరత్నంబుల • కాశ్రయుండైన భూ
ధరపతి నీకు మా • తామహుండు

సకల దిక్పతుల్ నీకను • చరులు నీవు
దేవసేనావిభుఁడ విట్టి • పావనుఁడవు
మాసుతఁ బరిగ్రహించుట • మాకులంబు
ధన్యముగఁగాదె తారక • దైత్యహరణ.

వ॥ అని యనేకవిధంబుల వినుతించినఁ గుక్కుటధ్వజుండు కృపాయత్తచిత్తుండై ధనురాస్యునిఁగాంచి తొల్లి సౌందర్యామృతవల్లులను రాజపుత్రిక లిరువురు నన్నుఁ బరిణయం బాడఁగోరి తపం బొనరించిన మెచ్చి వేరొకజన్మంబునఁ బరిగ్రహింతునని వరం బొసంగితి. అం దమృతవల్లి యనునది యింద్రునకుఁ బుత్రియై నన్ను వరించె. కణ్వశాపంబున నారాయణుండు శివాఖ్యమునియై తపం బొనర్చుచుండ నిందిరాదేవి కురంగిరూపంబున నాతనిన్ జేరె. వారిరువురకును సౌందర్యవల్లియగు నీమె జన్మించె. విష్ణ్వంశసంభూతుండ వగు నీవీతరుణిం బెంచితివి. అక్కారణంబున నేనీవరారోహం జేపట్టితి. నీయిష్టం బట్ల వల్లిని విధ్యుక్తంబుగఁ బరిణయం బయ్యెద నని వచియించి పుళిందనాథుని గూడి నారదుండు తోడరాఁ బరిపూర్ణపురంబుఁ జేరె నప్పుడు నారదముని సేనానిఁగాంచి యిట్లనియె.

తే॥ జగముతల్లిదండ్రు • లగజాగిరీశ్వరు
లిందు రామిఁ బెండ్లి • యెట్లొర్చు
వాఁడ నని విచార • పడు ధనురాస్యుండు
కనికరింపఁగదవె • క్రౌంచదమన.

క. అనిప్రార్థించిన గౌరీ
తనయుండు దరహాస దీప్తి • తముఖుండగుచున్
జననీజనకులఁ దక్కిన
యనిమిషవర్యుల దలంచె • నాసమయమునన్.

మ॥ కరుణాసాంద్రవిలోచనంబుల జగ • త్కళ్యాణముం గూర్చుచు
గరిచర్మాంబరదీప్తితోడ భుజ • గగ్రైవేయహారాళితో

సిరులన్ జల్లెడి మోముదారలతో • శ్రీకంఠుఁడున్ గౌరియున్
శరజన్ముం గన నేగుదెంచిరి మహో • త్సాహంబు సంధిల్లఁగన్.

తే॥ తమ్ముఁగుఱ్ఱపెండ్లి • తడవుసేయక చూచి
వత్తుననుచు పలుక • నార్య పెక్కు
ప్రమథులనుసరింప • ద్వైమాతురుం డేగు
దెంచెఁ గొన్నిమణులఁ • గొంచునపుడు.

మ. దివిషద్రాజకిరీటకోటిమణిగు • గ్రీప్తాంఘ్రియౌ నాథుఁడా
లవలీకన్య బరిగ్రహించునను • ల్లాసంబునన్ దేవసే
న విలాసంబున నేగుదెంచెను మరు • న్నారీమణుల్ గొల్వఁ దను
త్సవసందర్శనకాంక్షచేఁ గనకభూ • షల్ గొంచు నచ్చోటికిన్.

వ. మఱియు లక్ష్మీనారాయణులును వాణీహిరణ్యగర్భులును శచీపు
రందరులును తక్కంగలదిక్పాలురును నిజోచిత పరివారంబులతో
నరుదెంచిన ధనురాస్యుండు వారివారికిఁ దగినవిడుదులఁ గల్పించె
నప్పుడు

మ॥ కరపద్మంబుల స్వర్ణకంకణఝుణ • త్కారంబు తోరంబుగా
సరసీజానన లొక్కకొందఱు మహో • త్సాహంబుతో నమ్మనీ
శ్వరునాజ్ఞన్ దలయంటిరప్పు నటికిన్ • బ్రాంచన్మణిప్రోతసుం
దరపాత్రస్థసుగంధితైలమున ను • ద్వాహోక్తులన్ బల్కుచున్

చ॥ స్ఫురదరవిందనేత్రయగు • సుందరి యొక్కతె లీలఁ బచ్చక
ప్పురఁపురజంబుతోఁ గలిసి • పొల్పెసలారు హరిద్రచూర్ణమున్
సరసిరుహాననామణిని • సాదకుమారిక మేన నల్గఁబె
ట్టె రుచిత త్తనుద్యుతుల • నీవి కెలంకుల సంక్రమింపఁగన్.

మ॥ తళుకుల్ జెక్కులు చెమ్మగిల్లి నవము • క్తాజాలమున్ బోని చి
న్కులు చన్గొండలమీఁద వ్రాలఁ జివురా • కుంబోడి యొక్కర్తు శీ
తలపంకేజమరందమిశ్రితవియ • ద్గంగాజలాపూర్ణని
ర్మలకుంభంబుల నెత్తి స్నానమొనరిం • పన్ జేసె వ్యాధాంగనన్

తే॥ అన్యలావణ్యవిజితమ్ము గాత్రి యొర్తు
జిలుగుపావడము చెఱంగు • చేతఁబూని

పసిడిజిగి బిసాళించెడి ♦ వ్యాధకన్య
మేని తడియొత్తెనప్పుడు ♦ మృదులరీతి॥

వ॥ అంత నావల్లీదేవి యుత్సాహంబు పెంపున

సీ॥ తళతళలాడు క్రొ ♦ త్తరకంపుజిలుగుదు
వ్వలువనితంబమం ♦ దలవరించి
నిగనిగలాడు పె ♦ న్నిలుల జిక్కడలించి
చక్కనిజాజిపూ ♦ సరముఁ జుట్టి
గమగమవలచు చొక్కపుజవాజి హసంగు
మలయజగంధంబు ♦ మైనలంది
చకచకద్యుతి నర్ధ ♦ చంద్రుకేట నాసించు
మోమునఁ బెండిలి ♦ బొట్టు బెట్టి
తరుణకిసలయమృదులహ ♦ స్తప్రకోష్ఠ
దేశములఁ బారిహార్యముల్ ♦ దీటుకొలిపి
లలితపదముల నూపురం ♦ బులు ధరించి
పరిణయోచితాలంకార ♦ భరితయయ్యె

వ॥ అంతసుముహూర్తంబు చేరువగుటంజేసి.

తే॥ అమరమాని పురోధయై ♦ యహీనరీతి
నగ్నికార్యంబుఁ జేయింప ♦ వ్యాధనృపతి
పితృపితామహాదులకు స ♦ ద్గతులు గలుగ
స్కంగానకుఁ దనసూతు నొసంగినపుడు.

క॥ కనకాభరణంబులు ర
త్ననికరము దుకూలములును ♦ ధనురాన్యుఁ డొసం
గెను రాజమౌళితనయున
కనఘచరిత్రునకుఁ బరిణ ♦ యావసరమునన్॥

చ॥ అమరులు సూనముల్ గురిసి ♦ రచ్చరలాడిరి తుంబురాదిగా
నము దెసలన్ జెలంగెఁ బవ ♦ నంబులు చల్లఁగవీచె భూమిభా
రము తలఁగెన్ బుధావళికి ♦ రంబు కుతూహలమొందె నావివా
హాత్ము జగదుత్తరంబగుచు ♦ వ్యాధనృపాలకునింట నానెడన్

వ॥ అప్పుడు వల్లీజనని కూఁతునక్కునఁజేర్చుకొని మెల్లన నిట్లనియె॥

సీ॥ మగనిపౌరుషము సా♦ముగఁ జేసె నీయత్త
యామె నెట్లలరింతు ♦ వమ్మ నీవు
విషమొఁమింగినవాఁడు ♦ వెలఁది నీమామ యా
తఁడు మెచ్చ నేరీతి ♦ నడతువమ్మ
మారుమోముగలాఁడు ♦ మగువ నీబావ యా
తని చిత్త మెవ్విధిఁ ♦ గనెదవమ్మ
తమ్మలపగవాని ♦ తనయ నీయేరాలు
కలహనిరత నెట్లు ♦ గెలుతువమ్మ
త్రిభువనపరీతవిమలకీ ♦ ర్తినిధియైన
శబరపతికెవ్విధిఁ బ్రతిష్ట సలుపుదమ్మ
ముద్దరాలవు మాయింట ♦వోలె నచట
సంచరింపకుమమ్మ య ♦ శంబుగనుమ.

వ॥ అని బుద్ధులుగఱపె నప్పుడు ధనురాస్యుండు పార్వతీపరమేశ్వరులకును దక్కంగలవేల్పులకును బంధువులకును ననేకోపాయనంబులనొసంగె నంతవివాహార్థంబరుదెంచినయెల్లవారును నిజాలయంబులకరిగిరి శరజన్ముండు వల్లీదేవసేనాసహితుండై కొండొకకాలంబందువసించి పిమ్మట ధనురాస్యునివీడ్కొని నిజనివాసంబగు పరిపూర్ణాద్రిఁజేరెనని తెల్పిన శౌనకాదులు సంతోషంబున నాలించి తత్కాలోచితకృత్యంబుల నిర్వర్తింపసాగిరి.

తే॥ కలుషహరము వల్లి ♦ కళ్యాణచరితంబు
వినువ కెవఁడయేని ♦ వీనులలర
నాలకించు వాని ♦ కాయురారోగ్యధ
నాభివృద్ధి యగుఁ ♦ బురారికరుణ

ఆశ్వాసాంతము.

క॥ గౌతమసగోత్ర సుగుణ
వ్రాత నిరుపమానవైభ ♦ వా కీర్తినిధీ

పూతచరిత సకలోర్వీ
ఖ్యాతా ద్విజకులశశాంక • కవికులమిత్రా.

సీ॥ ఏమహామహుఁడు శ్రీ • వేమనామాత్యవం
శాంబ్ధికిఁ బూర్ణశ • శాంకుఁ డయ్యె
నేతల్లి సావిత్రి • కెనయై బుధుల్ మెచ్చ
మహిని బాతివ్రత్య • మహిమ గాంచె
నట్టి నందయకు గౌరమకు ద్వితీయపు
త్రుండఁ గౌండిన్యగో • త్రుండ దక్షి
ణామూర్తికిని శివా • నందునకును సోద
రుండఁ గూరిమి యగ్ర • జుండ సుబ్బ
నార్యునకుఁ బౌత్రుఁడను మదీ • యమయి యలరు
నట్టి వల్లీపరిణయకా • వ్యంబునందు
నమలమగు పంచమాశ్వాస • మయ్యె దీని
సతము రక్షించుఁగావుతఁ • జంద్రమౌళి.

మంగళం మహత్.

శ్రీ శ్రీ శ్రీ

26807
25-3-73